అవసరంకోసం పెర్మనెంటుగా చేసే ప్రయత్నం మానుకోవాలి, 90 రోజుల్ని తగ్గించే ప్రయత్నం మానుకోవాలి ఈ రెండు మానుకోవాలి. ప్రభుత్వం త్రవ్వి వసూలుచేస్తాం అంటున్నారు. కాని గవర్నమెంటు ఖర్చులు ఎక్కువవుతాయి. ఒక చిన్న ప్రాజెక్టుకి గవర్నమెంటు ఎస్టిమేటు 80 వేలుంది. అందుకోసం అక్కడున్న కలెక్టరును మైనరు ఇరిగేషను ప్రాజెక్టుక్రింద అడిగితే 15 వేలు అన్నారు. అదే మేజరు ఇరిగేషను అయితే ఆరులక్షల ముప్పదివేలు అవుతుందట. ఈ విధముగా inflate ఎందుకవుతుందో నాకు అర్థంకాదు, అదే ప్రాజెక్టు, దేనిలోను మార్పులేదు. ఎందువల్ల ఎక్కువవుతుందో తెలియదు. గవర్నమెంట్ త్రవ్వి వసూలు చేస్తాం అంటున్నారు. ఎవరో ఒకరను అటకాయించి దారిలేకుండా చేస్తే మొత్తం అందరి జేమంకోసం చేయవలసినదంటే ఒప్పుకుంటాను, అభ్యంతరం లేదు. కాని ధరలు ఎక్కువ చేసి యిదేసందులో నెట్టుకామంటే ప్రమాదం వస్తుంది. న్యాయంకాదు. ప్రభుత్వం అన్ని projects కి extend చేయడానికి ఒప్పుకోవద్దు. 1966 వరకు మాత్రమే అమలు జరుగుతుంది. ఈ రెండు points ఒప్పుకోవలసినదని కోరుతున్నాను. ఆవిధముగా మార్పులు చేయాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు మిత్రులు మాట్లాడడంలో ఏదో గవర్నమెంటు కొంత పవరు రైతులను కష్టపెట్టడానికి తీసుకుంటున్నారు అవే అభిప్రాయంలో వదుతున్నారు. ఇదంతా మొదట రైతులందరూకలసి మీరు acquire చేసి మాకోసము మీరు కాలువలు త్రవ్వవలసినదని చెప్పి అంగీకారం యిచ్చినప్పుడే యిది వస్తుందికాని Suomotu ప్రభుత్వం మట్టుకు తీసుకొనడానికి వీలులేదు అందువల్ల యిది ఏ ప్రాజెక్టుకైనా రైతులందరు దానిక్రింద పారుదల వచ్చేవారందరూకూడా మీరు తొందరగా acquire చేసి కాలువలు త్రవ్వి మా దగ్గర later గా collect చేసుకోండి అని requisition వస్తే యిది వస్తుంది. Otherwise the old things will continue. అందువల్ల రైతులకు యిష్టంలేకుండా ప్రభుత్వం ఏదోచేయాలనికాదు. 90 దినాల నుంచి 80 దినాలు చేస్తున్నారన్నారు. దానికి కారణం మనవిచేస్తున్నాను. ఇప్పుడు రెండు appeals ఉన్నాయి. మొదట acquire చేస్తున్నాము. ఆజేపణలు ఏమయినా ఉంటే తెలుపుకోవడం ఒకటి. రెండవది ఏమిటంటే final గా డిప్యూటి కలెక్టరు గారు arbitration refrence తీసుకొని pass చేసిన తరువాత కలెక్టరుకు అప్పీలు. ఈ రెండు అప్పీల్సులో first appeal కు 30 days చాలునని ఈ draft bill ను Central Govt. కి పంపించివప్పుడు అన్నారు, లేకపోతే చాల ఆలస్యం అవుతుంది. అందువల్ల. ఈ మాదిరిగా ఇంత acquire చేస్తున్నాం ఏమయినా ఆజేపణ ఉంటా అని నోటీసు యిచ్చిన 30 దినాలలోపల డిప్యూటీ కలెక్టరుకు ఆజేపణ తెలుపు కోవడానికి 90 మంచి ....

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నోటీసు రిసీవు చేసిన 30 దినాల లోపలనా ?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి :—నోటీసు రిసీవు చేసిన 30 రోజులలో. 90 రోజులకంటె 30 రోజులు త్వరగా అవుతుంది. ప్రాజెక్టు క్రింద కొన్ని సంవత్సరాల తరబడి జరుగుతుంది అని సెంట్రల్ గవర్నమెంటుకి ఈ draft bill పోయినప్పుడు వారు రికమెండ్ చేశారు. అందువల్ల మా డిపార్టుమెంటు ఎక్స్‌పీరియన్సులో 90 days చాల జాస్తి, అందువల్ల నోటీసు అందినతరువాత 30 రోజులలోపల objection ఉంటే తెలుసుకొనడానికి 30 రోజులు చాలునని పెట్టాము. రైతులను యిబ్బంది పరచి ఏదో చేయాలనే ఉద్దేశ్యముకాదు. రైతుల కొరకే యిది. రైతులకే కాకుండా యింక ఎవరికీ కాదు. వారు concent యిస్తేనే జరుగుతుంది. Writing లో మా తరపున కాలువలు త్రవ్వి collect చేసుకోవచ్చును అని వారు request చేసినప్పుడు ఈ provision వస్తుంది కాని లేకపోతే రాదు. అందువల్ల తెలంగాణావారు కూడా మొన్న రీజియనల్ కమిటీలో తెలంగాణా ప్రాంతంలో పోచంపాడు ప్రాజెక్టు వస్తుంది దానికి అనువర్తిస్తే బాగుంటుంది అన్నారు. రైతులకు యిష్టం లేకుండా రైతుల request letter లేదని ప్రభుత్వం ఎంతమాత్రం చేయదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాల కృష్ణయ్య :—రైతుల యిష్ట పూర్వకంగా అయితే అభ్యంతరంలేదు.

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి :—అదే ఆక్టులో ఉంది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ క్లాజు చూపించండి, కాస్త.

(శ్రీమతి ఎ కమలాదేవి (ఆలేర్) —వారు చూపించేలోపల ఒక మనవి. నోటీసు అందిన తరువాత 30 days లోపల appeal చేసుకోవచ్చునని R. D. O decision తరువాత కలెక్టరుకు appeal చేసుకునే అవకాశం ఉంది. కోర్టులో నైతే ఫలానా తేదీన decision యిస్తామని date fix చేస్తారు R. D. O. ఆఫీసులో date ఉండదు. వారి యిష్టం వచ్చినప్పుడు డిసిషన్ యిస్తూంటారు. భూమి పోయేది ఒకరిది. పారుదల జరిగేది యింకొకరిది. అతనికి న్యాయం జరగాలంటే R D.O ఎప్పుడు decision యిస్తారో అది inform చేయాలి. అప్పుడు రైతులు వచ్చి తనకు అనుకూలంగా జరిగిందో వ్యతిరేకంగా జరిగిందో చూసుకోగలుగుతారు.

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి —(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్యగారు అడగినదానికి సమాధానం చెబుతున్నాను. Clause 6 (a) లో ఈ విధముగా ఉన్నది. Notwithstanding anything in Sections 3, 4, 5 or Section 6 of this Act, where all the owners of land to be benefited by the water course, if they consent, in writing in the form prescribed, the Revenue Divisional Officer shall proceed to acquire the land for the construction of the water course as provided in the Act.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—Original [illegible]

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి —కాదు. ప్రస్తుత బిల్లులోను, (శ్రీమతి కమలా దేవిగారు చెప్పినది మొన్నకూడా చెప్పారు. డిప్యూటీ కలెక్టర్ ఒక date fix చేసి announce చేయాలని రూల్సులో పెశదాము. Announcement లేకపోతే నోటీసైనా యిస్తారని చెప్పాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—తమరు చెప్పినది రీజియనల్ కమిటీ అమెండ్ మెంటా ?

Sri A. C. Subba Reddy :—Yes, Sir

Mr. Chairman .—The question is '

"That the AndhraPradesh Irrigation (Construction and Maintenance of Water Courses)Amendment Bill, 1965 be read a second time".

The motion was adopted.

Clauses 2 *and* 3

Mr. Chairman.—The question is

"That Clauses 2 and 3 do stand part of the Bill".

The motion was adopted.

Clauses 2 and 3 were added to Bill.

Clause 4

Sri A. C. Subba Reddy .—I beg to move "In new section 6-A, as proposed to be inserted by clause 4 after the words "owners of lands to be benefited by a water course", substitute the words "owners of lands to be benefited by any water course other than a water course under the Nagarjunasagar Project".

Mr. Chairman :—Amendment moved.

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి —అక్కడ కొంత definite గా పెట్టాలని వచ్చింది నాగార్జునసాగర్ కి అనే కాకుండా other projects కి కూడా apply అవుతుందా అని Legal Department కి కొంత సందేహం వచ్చింది. అందువల్ల ఒక్క నాగార్జునసాగర్ కే కాదు. Other projects కి కూడా ... ...

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు :—వారు యిచ్చిన wording లో ఆ అర్థం రాదు.

Sri A. C Subba Reddy —This will apply to Nagarjunasagar. Original Act లో నాగార్జునసాగర్ అని ఉంది. దానిలో other projects కి కూడా apply చేయాలని amendment వచ్చినప్పుడు other projects except Nagarjunasagar అనేమాటలు చేర్చి those words we added.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు :—నా సవరణ to substitute the words "owners of lands to be benefited by any water course other than a water course under the Nagarjunasagar Project " Other than a water course under Nagarjunasagar అంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టుకాక యితర వాటికి వర్తిస్తుందని అర్థంవస్తుంది.

(శ్రీ) ఎ. సి సుబ్బారెడ్డి :—Under Section 6, నాగార్జునసాగర్ ఉంది. దానికి (a) లో తక్కిన ప్రాజెక్టులు వస్తాయి. Projects other than Nagarjunasagar also will come Section 6 says about Nagarjunasagar project; Section 6—A says "any other project",—any project other than Nagarjunasagar Project". Law Department said it must be clear.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు :—'Any other project' అని అంటే సరిపోతుందిగాని 'Other than Nagarjunasagar Project' అని అంటే కన్‌ఫ్యూజన్ వస్తుంది. "అదర్ దేన్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు" అంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాక అని అర్థం వస్తుంది.

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి:—అది మేము ముందర పెట్టాము. అది క్లియర్‌గా ఉన్నదని లా డిపార్ట్‌మెంట్ చెప్పింది.

Sri V. Visveswara Rao —Owners of land to be benefited by any water course other than the water course in Nagarjunasagar project—లీగల్ డిపార్టుమెంట్ వారిని కొంచెం ఆలోచించమనండి.

Sri A. C. Subba Reddy :—Section 6 relates to Nagarjunasagar. Section 6 (a) says projects' other than Nagarjunsagar projects' also. Section 6 says Nagarjunasagar project only, while Section 6 (a) relates to any other project Law Department said it must be clear, and said it must be other than Nagarjunasagar project. ఇప్పుడు నాగార్జునాసాగర్ ప్రొవిజన్‌లో ఒకటి ఉంది. 52-53 యాక్టు ప్రకారం మనం వారికి కాంపెన్‌సేషన్ ఇవ్వాలి ఇప్పుడు కొత్త ప్రాజెక్టులలో ఆ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రొవిజన్ పెడితే రైతులందరూ దివాళా ఎత్తవలసిందే. అందువల్ల లేటెస్ట్ మార్కెట్ రేట్‌లో వారికి ఇవ్వాలి. అందువల్ల "అదర్ దేన్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు" అని పెట్టవలసి వచ్చింది. "ఆర్ ఎనీ అదర్ ప్రాజెక్టు" అని యీ యాక్టులో మనం పెడితే—"It might be interpreted by saying that it is under that Act they must be given compensation only at that rate and not according to the present market rate."అవుతుందని,—The Law Department has advised me to do this because for acquisition proceedings under this Act, for Nagarjunasagar project, they get compensation only at the 1952 rate or 1953 rate. I do not think that they should come under that. I want the ryot should be paid at the present rate.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ప్రతిదానికి డిస్కిమినేట్ చేయకూడదు అని మొదటినుండి వేదాంతం చెబుతూ వచ్చారు. ఇప్పుడు నాగార్జునసాగర్‌కును, తక్కినవాటికిని ఎందుకు మీరు డిస్కిమినేట్ చేస్తున్నారు ?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి :—అది అయిపోయింది. అది ఇప్పుడు క్వశ్చన్ కాదు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టులమీదనే దాంట్లో కలిపేయము ఇప్పుడు కొత్త ప్రాజెక్టులక్రింద రైతులకు మార్కెట్ రేట్ ప్రకారం ఇవ్వాలిసిందే. 52 యాక్టు ప్రకారం కాదు. ఆ ఎక్విజిషన్స్ అన్నీ అయిపోయాయి.

Mr. Chairman.—The question is:

In new Sec-tion 6-A as proposed to be inserted by clause 4 after the words 'owners of lands to be benefited by a water course', substitute the words owners of lanqs to be benifited by any wate.r course other than a water course under the Nagarjunasagar Project'

The motion was adopted

Mr Chairman.—The question is:

"That Clause 4 as amended do stand part of the Bill"

The motion was adopted.

Clause 4 as amended was added to the Bill.

Clauses 5, 6, 1 and Preamble.

Mr. Chairman —Now Clause 5, 6, 1 and preamble...

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అసలు ప్రియాంబుల్ యొక్క ఉద్దేశ్యాన్ని మంత్రిగారు తెచ్చిన సవరణ తలక్రిందలు చేసింది. మొట్టమొదట యాక్టులో ఉన్న ఉద్దేశ్యం—అన్నింటికి అన్వయింపజేస్తామని చెప్పారు. ఇప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎక్సెప్షన్ తీసుకువస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎక్సెప్షన్ తీసుకురావలసిన పని ఏమి వచ్చింది?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి :—నాగార్జునసాగర్‌కు ల్యాండ్ ఎక్విజిషన్ అయిపోయింది

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎక్కడ అయిపోయింది? కాలేదు.

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి :—అయిపోయింది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—కాలవలకోసం తీసుకోబోతున్నారు. మీ ఉద్దేశ్యం పంట కాల్వలకోసం, బోదెకాల్వలకోసం. బోదె కాల్వలకు మీరు ఎక్కడ ఎక్వయిర్ చేశారు? ఇంతవరకు సర్వేచేయలేదు. వాటిని ఎక్వయిర్ చేశారంటారేమిటి? ఎక్వయిర్ చేస్తే యీ చిక్కు అంతా ఎందుకు వస్తుంది? అసలు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం కాకపోతే, ఇప్పుడు యీ బిల్లు తీసుకువచ్చింది ఎందుకు? నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం ఇది తీసుకువస్తే—తెలంగాణా రీజినల్ కమిటీలో తక్కినవాటికి ఎక్స్టెండు చేయమన్నారు. తక్కినవాటికి ఎక్స్టెండ్ చేయమంటే—అసలు యాక్టులోని బేసిక్ ప్రిన్సిపుల్ తలక్రిందలుచేసి ఇక్కడ అంతా అయిపోయింది, అక్కడ పెడతామంటే—ఇది అసలు యీ బిల్లుయొక్క ఉద్దేశానికే వ్యతిరేకము అవుతుంది. అసలు నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న తొందరకోసం మనం యీ బిల్లు తీసుకువచ్చాము. మీరు ఎంత తొందర పడుతున్నారో, రైతాంగంకూడ అంత తొందర పడుతున్నారు కాబట్టి దీనిని అమలుజరిపితే బాగా ఉంటుంది అని మేము అభిప్రాయపడ్డాము. ఇది రీజినల్ కమిటీకి పోయిన తర్వాత వారేమన్నారంటే—నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద వచ్చిన సౌకర్యం మనం రాబోయే

ప్రాజెక్టులకుకూడ తీసుకొంటే బాగుంటుందని అన్నారు. సరే, బాగానే ఉన్నదని అన్నాము. ఇదివరకు ఒప్పుకొన్నదానిని మీరు ఇప్పుడు ఏమి చేస్తున్నారు? ఏదైతే నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం తెచ్చారో దానిని తలక్రిందులుచేసి, దానికి ఎక్సెప్షన్ ఇచ్చి, తక్కినవాటికి బిల్లు తెస్తున్నారు It is against the contents of the Bill itself. Is it not contrary to the basic principles of the Bill. ఇప్పుడు కాంట్రరీగా తీసుకువస్తే ఎట్లా కుదురుతుంది?

(శ్రీ) ఎ సి. సుబ్బారెడ్డి —ఈ అమెండ్‌మెంట్ కొరకు అబ్జక్షన్ వచ్చింది. ఈ అమెండ్‌మెంట్ లేకపోతే—owners have agreed for other things The whole Act was framed for the Nagarjunasagar project will come into operation for these people also which I do not want. That is why I brought this Bill.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిగణలోకి తీసుకొన్నప్పుడే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎక్విజిషన్‌యాక్టు అమలుజరుగుతుంది ఇది బోదెకాల్వలకు సంబంధించింది. It is not only concerned with Nagarjunasagar it is concerned with body kalvas. అందువల్ల అన్నింటికి సమన్వయం అయినప్పుడు రాష్ట్రంమొత్తంలో ఎక్కడ బోదెకాల్వలు త్రవ్వినా అది అప్లయి అవుతుంది. కాని నాగార్జునసాగర్ క్రింద ఎక్వయిర్ చేయటానికి నాగార్జునసాగర్ ఎక్విజిషన్ యాక్టు వచ్చింది. ఇప్పుడు పోచంపాడుగాని, ఇచ్చంపల్లిగాని, శ్యారేజిగాని వచ్చినప్పుడు ఇవన్నీ వేటికి తీసుకొంటారు? ఇదివరకు ఉన్న లాండ్ ఎక్విజిషన్ యాక్టు ఒక్కటే అప్లయిఅవుతుంది కాని, ఇది ఏదీ అప్లయి కాదు. నాగార్జునసాగర్‌లో వర్క్స్ ఎక్సిపిడేట్ చేయడానికి ఉపయోగపడి బిల్లు ఇది. మీ మనుసులో ఉన్నది నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించింది. దానిలో ఉన్నది మిస్‌లీడ్ చేసి ఒపినియన్ ఇచ్చిందనే అభిప్రాయంతో మీరు చెప్పేటట్లయితే—అసలు యీ బిల్లులో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎగ్జంప్ట్ చేయటం ఎందుకు వచ్చింది? అసలు నాగార్జునసాగర్ ఎక్విజిషన్‌యాక్టు, యీ బిల్లు రెండూ సమన్వయం చేశారా? చేయకుండా మాట్లాడుతున్నారా?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి:— ఆ రెండూ సమన్వయంచేసే మాట్లాడుతున్నాను.

(శ్రీ) వి విశ్వేశ్వరరావు — నష్టపరిహారం ఇచ్చేటప్పుడు నాగార్జునసాగర్‌ది ఇతరులకు ఇతరవాటికి వర్తించకూడదని చెప్పారు. నష్టపరిహారంకు సంబంధించిన బిల్లు వేరు. ఈ వాటర్ కోర్స్ మెయిన్‌టెనెన్స్ బిల్లువేరు అని నేను అభిప్రాయపడుతున్నాను. కాబట్టి యీ అమెండ్‌మెంట్ దీనికి పెడితే పూర్తిగా బొరపాటు అర్థంవస్తుందేమో ఆలోచించమని కోరుతున్నాను. మీ ఉద్దేశ్యం ఇక్కడ ఉపయోగపడదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు భూములు ఎక్విజిషన్‌లోని కాస్ట్ ఇవ్వటం—దానికి వేరే యాక్టు చేయడం జరిగింది. ఆ యాక్టు వేరే సందర్భంలో చేశాము. ఆ యాక్టు అక్కడ వర్తిస్తుంది. ఇంకో

స్కీమునకో ఇది వర్తించాలంటే యీ అమెండ్‌మెంట్ సరికాదు. ఫిటిన్ కాదని నా అభిప్రాయము. మీరు చెప్పే ఉద్దేశ్యానికి అనుగుణంగా ఇది లేదు ఈ మెయిన్‌టెనెన్స్ అఫ్ వాటర్ కోర్స్ వచ్చినప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు గాక, ఇతరవాటికి అని మీరు చెబుతున్నదానికి యీ అమెండ్‌మెంట్ సరిగా లేదని మా అభిప్రాయము. అది మళ్లీ మీరు ఆలోచించమని చెబుతున్నాను

(శ్రీ) ఎ. సి సుబ్బా రెడ్డి:— ఇదంతా ఆలోచించాము. నాగార్జునసాగర్ ప్రాజెక్టుఅంటే—బోదెకాల్వలు కూడ ప్రాజెక్టుక్రిందకే వస్తాయి నాగార్జున సాగర్‌కు ఇన్ని కోట్లు అవుతుంది అన్నప్పుడు—యీ బోదెకాల్వలతో కలిపి ఇన్ని కోట్ల రూపాయలు అవుతుందని చెప్పినారు బోదెకాల్వలు వేరుకాదు, ప్రాజెక్టు వేరుకాదు. రెండూ కలిసే ప్రాజెక్టు అవుతుంది, అందువల్ల — Acquisition for Nagarjunasagar project for canals or for irrigation channels or small channels—all come under the Nagarujunasagar project Act. I wanted to be move clear.
అందువల్ల లా డిపార్టుమెంట్ యీ విషయంలో కొంత క్లారిఫై చేస్తే బాగుంటుం దని చెప్పే యీ అమెండ్‌మెంట్ ఇచ్చినారు అందువల్ల యీ ఎక్విజిషన్‌మటుకు యీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు యాక్టు దానికి కడమవాటికి కూడ ఎప్లయి కాకుండా, వీటికి సెపరేట్ యాక్టు—ఇప్పుడు ప్రస్తుతం ఉండే మార్కెట్ వాల్యూ ఇవ్వవలసివస్తుంది అనేదానిని క్లియర్ చేయడానికి యీ అమెండ్‌మెంట్ తీసుకు వచ్చాము.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు:— ఈ అమెండ్‌మెంట్‌వస్తే మొత్తం ఆ సెక్ష ఎలా ఉంటుందో చెబుతారా? ఈ అమెండ్‌మెంట్ దానిలో చేర్చిన తరువాత అసెక్షన్ ఎలా తయారవుతుందో చెప్పగలరా?

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —మనము చేస్తున్నది బోదె కాల్వలకు సంబంధించిన Act, కా లేక Water Course Maintaining Act కా! ఇప్పుడు మనము అమెండుమెంటు తెచ్చేది?

(శ్రీ) ఎ. సి. సుబ్బా రెడ్డి —ఔనండి.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —అక్విజిషన్ ఆక్టా?

(శ్రీ) ఎ సి. సుబ్బా రెడ్డి.—నాగార్జునసాగర్ Acquisition Act కాదు—

Sri Vavilala Gopalakrishnayya —That is alright.

Sri A. C. Subba Reddy—Please see section 3 (1) "Any proceedings started or action taken by or on behalf of the Government under the provisions of the land Acquisition Act, 1894 as modified by the Nagarjunasagar Project (Acquisition of Land) Act, 1956 before the commencement of the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Amendment Act, 1965, for the acquisition of land needed for the construction of any water course under the Nagarjuna sagar Project shall be deemed to be proceeding started or action taken in pursuance of the aforesaid sub-section (1) of section 6,"

ఇంకోరకమైనది.

When the 1956 Act was passed, when the Nagarjunasagar Project was conceived and was under examination, the intention then was to check the inflation of land values.

(శ్రీ) వి విశ్వేశ్వరరావు —ఉద్దేశాన్ని గురించి కాదు— క్లాజు 6 (A) కు amendment వచ్చిన తరువాత ఎలా తయారవుతోంది ? మీరు intensions చెబుతున్నారు. అవి అప్పుడే discuss చేశాము.

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి:—Section (6) నాగార్జునసాగర్ గురించి definite గా చెబుతుంది. తరువాత 6 (A) ను add చేశారు. This must be applied to other projects also అని- నాగార్జునసాగర్ కు even Land Acquisition rate కూడా apply కాకూడదని other projects except Nagarjuna Sagar అని పెట్టారు- నాగార్జునసాగర్ కు అయితే యిప్పుడు as it is any project అంటే The same procedure adopted in Nagarjuna sagar Project also would come here Clause 6 (A) should be applied to other projects other than Nagarjunasagar. I wanted to be clear about this.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు —అధ్యక్షా! 6 (A) అమెండుమెంటు వచ్చిన తరువాత ఏ రూపములో వుంటుందో ఒకసారి చదువాలని కోరుతున్నాను. Intentions గురించి అడుగడములేదు. అవి చర్చించడము ఉపయోగములేదు. అమెండు చేసిన తరువాత section ఏ రూపములో తయారు అవుతుందో ఒకసారి చదివితే అర్థము అవుతుంది. రెండు confuse అవుతాయని భయము వేస్తుంది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— Section 6 and 6 (A) రెండు కలిపి చదివితే తేలిగ్గా అర్థము అవుతుంది.

Sri A C. Subba Reddy.—In section 6 it is stated as not with standing anything in sub-section (1) of section 6, section 3, section 4 or section 5 of this Act—

(1) any proceeding started or action taken by or on behalf of the Government under the provisions of the land Acquisition Act, 1894 as modified by the Nagarjunasagar Project (Acquisition of Land) Act, 1956 b fore the commencement of the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Amendment Act; 1965, for the acquisition of land needed for the construction of any water course under the Nagarjunasagar Project shall be deemed to be proceeding started or action taken in pursuance of the aforesaid sub-section (1) of section 6 ''

"6—A :—Notwithstanding anything in section 3. section 4, section 5 or section 6 of this Act, where all the owners of lands to be benefited by a water-course give their consent in writing, in the form prescribed, to the Revenue Divisional Officer, for the acquisition o the land needed for the construction of the water-course at their cost as provided in this Act, the Revenue Divisional Officer may thereupon proceed to acquire the land under the land Acquisition Act, 894." అని ఉంది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, తమరు విన్నారు, తమకు clear అయి వుంటుంది. మొదటిదానిలో నాగార్జునసాగర్ Acquisition Act క్రింద తీసుకున్నప్పుడైతే వస్తుంది. రెండవ దానిలో ఏమిలేదు. First దానిలో original section '6' లో clear గా specify చేశాను. Nagarjunasagar Acquisition Act క్రింద తీసుకున్నటువంటి వాటికి యిది apply అవుతుందని ఇది వ్రాయకపోతే సరిపోతుంది. మళ్ల exception అంటే యిక్కడ General Rule లో provision సరిగాలేదు గనుక Specific Act ఏమోదానిలో mention చేశారు. ఇది General Act, General Act లో specific provision లేకపోతే General అవుతుంది. అలాంటప్పుడు యిక్కడ exeeption అనిచెబితే దానికి దీనికి సంబంధము ఎక్కడ వుంది? ఇప్పుడు తమరికి clear అయి వుంటుంది.

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి :— నాగార్జునసాగర్ Act క్రింద specific గా చెప్పారు. Under that Act it will come అని. Here any project is this అని వస్తే ఆ ప్రాజెక్టు క్రింద ఆ acquisition proceedings ఎక్కడ వస్తాయోనని యిది add చేయవలసి వచ్చింది గాని లేకపోతే ఏమీ లేదు. నాగార్జున ప్రాజెక్టుకు వేరే వున్నాయి. Under same provisions of the Act their lands will be acquired at certain rates.

Sri Vavilala Gopala Krishnaiah —Certainly

Sri A C. Subba Reddy.—Suppose 6 'A'

Sri Vavilala Gopalakrishnaiah —Where is the supposition

Sri A C Subba Reddy —It is not supposition I wanted to be more clear That is why I said

Sri Vavilala Gopalakrishnaiah —When it does not require any clarification, it need not be clarified

Sri A C Subba Reddy —Why ? I wanted to be definite here that that thing should not apply to other projects

Sri Vavilala Gopalakrishnaiah —That is true The clause is very definite as our hon Minister wants And where is the question of adding more and creating confusion ?

Sri A.C. Subba Reddy —I wanted to be more definite That is why I have introduced it.

Mr Chairman —The question is .

"That Clauses 5, 6, 1 and Preamble do stand part of the Bill"
The motion was adopted.

Clauses 5, 6, 1 and Preamble were added to the Bill.

Sri A C Subba Reddy —I beg to move —

" That the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) (Amendment) Bill, 1965 be read a third time."

Mr Chairman.—Motion moved.

(Pause)

Mr Chairman —The question is —

" That the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Amendment Bill, 1965 be read a third time."

The motion was adopted

THE INDIAN REGISTRATION (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1965.

Sri N Ramachandra Reddy —I beg to move —

" That the Indian Registration (Andhra Pradesh Amendment) Bill, 1965 be read a first time."

Mr Chairman —Motion moved

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, దీనిలో ఎవరికి అభ్యంతరము వుండ కూడదనుకుంటున్నాను ఇప్పుడు Section 30 Sub-Section (2) ప్రకారము, ఏ రాష్ట్రములో property ఉన్నప్పటికి presidency towns- కలకత్తా, బొంబాయి, మదరాసులో register చేయడానికి అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ లో భూములున్నప్పుడు మదరాసులో register చేస్తున్నారు. దాని వల్ల ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు కొంత నష్టము వస్తున్నది. OBJECTS & REASONS లో 60,000 అని వేశాముగాని దాదాపు రెండు లక్షల కంటె ఎక్కువగా రాష్ట్రానికి నష్టము వస్తున్నది. Reciprocal గా adjust చేసుకుంటే బాగుంటుందని మదరాసు గవర్నమెంటుకు కూడా ప్రాసి పంపించాము కాని మదరాసు రాష్ట్రము ఒప్పుకోలేదు. కేంద్రప్రభుత్వానికి ప్రాసి పంపించాము. Legislationలో enabling provision ప్రకారము మార్పు తెచ్చుకోండని కేంద్ర ప్రభుత్వము చెప్పినది మన రాష్ట్రములో భూములుంటే మదరాసులో registration అవుతుంది గనుక మనకు నష్టము వస్తున్నది. ఇక్కడ రిజిస్ట్రేషన్ అయితే ఆ ఆదాయము మన రాష్ట్ర ప్రభుత్వానికి రావడానికి అవకాశము ఉంటుందని యీ చిన్న సవరణ తీసుకురావడం జరిగింది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఒకవైపుమంచి చెపుతున్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం నష్టమవుతుంది కనుకు యిస్పించాలని అడుగుతున్నాను. దానికి యింకో నష్టం వుంది. ఏమంటే అక్కడ ఆస్తి వున్నది. వారికి తెలియకుండా అతి రహస్యంగా యివి అతి కలిసి అమ్ముకుని వీళ్లకు

8 నెలలో 6 నెలలో information లేకుండా పోయే పరిస్థితి వున్నది. అందువల్ల ప్రభుత్వం brad‍ గా వస్తేగాని బాగుండదని, లేకుంటే యిక్కడ వున్న ఆస్తి యితర statesలో వున్న ఆస్తితోటి కలిపి యితర state లో register చేయకూడదని చెప్పినట్లయితే directగా money మన రాష్ట్రంలోకి వస్తుంది. sub-registrars దానిమీద assessment చేయడానికి వీలు అవుతుంది. నష్టంలేకుండా పోతుంది. వాళ్లను బ్రతిమిలాడుకుంటేగాని యివ్వలేదు అంటున్నారు. అదీగాకుండా ఆస్తిదారు హక్కును రక్షించిన వారమవుతాం. కాస్త ఆలోచించి చేస్తున్నటువంటి మన ప్రయోజనంతోటి పాటుగా మన ప్రజల ప్రయోజనానికికూడా ignorantగా వుండడానికి వీలులేకుండాచేయడానికి చేస్తే చాలా బాగుంటుందేమో, దానిని ప్రభుత్వం ఆలోచిస్తుందాండి.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి:—ఇప్పుడిక్కడ ఆస్తి వున్నట్లయితే అక్కడ register చేయకూడదని పెట్టినామండి. combinedగా యిక్కడ ఆస్తి అక్కడ ఆస్తి కలిపి మద్రాసులో registration చేసుకుంటున్నారని చెప్పారు. ఇక్కడ ఆస్తి అక్కడ ఆస్తి register చేయడానికి వీలే వుండదు. ఇక ముందునుంచి యీ amendment వచ్చినట్లయితే యిక్కడి ఆస్తి యిక్కడే register చేయాలి కనుక ఆ anomaly వుండదు.

(శ్రీ) టి. కె ఆర్. శర్మ:—అధ్యక్షా, చట్టం తీసుకురావడంలోనూ, దాని వుద్దేశంలోనూ ఎవరికి భేదాభిప్రాయంలేదు. కాని చట్టం నిజంగా అమలులోకి రాగలుగుతుందా దీని వుపయోగం యేమి వుంటుంది. అనే విషయం మాత్రం ప్రభుత్వం యే విధంగా ఆలోచిస్తున్నదో నాకు బోధపడడంలేదు ఈ 30 section చూచినట్లయితే మనం యేదైతే delete చేయదలచుకున్నామో "....the Registrar of district including a presidency town may receive and register any document referred to in section 28 without regard to the situation in any part of India of the property to which the document relates." ఇది మనం మన ఆంధ్రలో తీసి వేయాలని చెపుతున్నది. కాని Central Act లో అలా యిది వుండనే వుంటుంది ఇప్పుడు యే కలకత్తా, బొంబాయి, మద్రాసులలో కనుక register చేసుకుంటే అక్కడ చేసుకోకూడదని చెప్పి మీరు యిక్కడినుండి ఆంక్ష పెట్టడానికి వీలులేని పరిస్థితి, Central Act amend అవుతుందనే తప్ప మీరిక్కడ యెన్ని చట్టాలు చేసినప్పటికి, మీరు register చేసినటువంటివాటిని ఆపుడల చేసే దానికి మీకు మాత్రం హక్కు వుండడంలేదు. దాని వల్ల ఒకటి తేలుతుంది. ఈ effect of registration అంతా మనం యిక్కడున్నటువంటి యీ చట్టం ద్వారా తీసుకువచ్చినట్లయితే మీరు దానిని delete యిక్కడేమైనా చేసుకుంటే అక్కడమాత్రం వారు register చేసుకోడానికి దానికి అధికారం వున్నంతవరకూ వాడు register చేసుకుంటాడు. మద్రాసులో వాడు register చేసుకుంటే మీరు చెల్లదు అంటే అక్కడ చెల్లకుండా పోదు ఆ effect of registration మనం దీని ద్వారా యేమైనా amend చేస్తున్నామా? అక్కడ జరిగినటువంటి registrationకు యీ stateలోనే కాక మొత్తం భారతదేశంలో యెక్కడయినా దానియొక్క effect వుండడానికి

అవకాశం వుంటుంది. కాబట్టి యీ చట్ట స్వరూపంలో యిక్కడ ఏ విధంగా తీసుకు వచ్చారో అనేటటువంటిది నేను ఆలోచన చేసుకోలేనటువంటి పరిస్థితిలో వున్నాను అధ్యక్షా, section 67 delete చేయాలి. ఇది consequential thing అనుకోండి 67 వ section క్రింద యితర స్థలాల్లో register చేసినట్లయితే ఆస్తి యే స్థలంలో వున్నట్లయితే ఆ స్థలానికి jurisdictionలో వున్నటువంటి ఆ register కు దాని కాపీ పంపించడం అనేటటువంటిది దానిలో సూచించ బడింది. అది consequential amendment దానిని ఆలోచించాలి. కాని యీ సూచించిన amendment మాత్రం మనం యే విధంగా అమలు జరుపడానికి వీలు అవుతోందో ఆలోచించవలసినదని ప్రభుత్వానికి తమ ద్వారా మనవి చేస్తున్నాను ఎందుకోసం మనం యిక్కడ తెచ్చినటువంటి amendment ద్వారా యే మైనా మద్రాసులో register చేసినటువంటి దానిని నిలుపుదల చేయడానికి యిక్కడ మనకుండేటటువంటి అధికారం యేమి. ఇక్కడ register అయిన తరువాత యేర్పడపోయేటటువంటి పరిస్థితిని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? Effect యెక్కడ జరిగినా registration నిలుపుదల చేయడం కోసం, ఆ registration నిలుపుదల చేసే హక్కు మనకు వుందా, లేదా? Registration తీసుకుపోయిన తరువాత దానికి యే వైతెవున్నాయో వాటన్నింటికి కల్గినటువంటి effects ను మనం అపుదల చేయడానికి తీసుకువే చర్యలేమి అనేటటువంటి ఆలోచన Law department వారు చేశారా, ప్రభుత్వం వారు చేశారా? యే విధంగా దీనికి కేంద్ర ప్రభుత్వం వొత్తిడి గాని, దానికి యీ విధమైన సలహా యే విధంగా యిచ్చారో అనేది దురుహ్యంగా వుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం వారు పునరాలోచించవలసిన అవసరంవుందని, యివన్ని వున్నాయి కాబట్టి వాటిని పరిశీలించాలని నేను తమ ద్వారా మనవిచేసుకుంటున్నాను.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—Sec 67 యేదైతేవుందో దానిని omit చేయాలని ప్రతిపాదించబడింది. అంతేగాక enabling provision యేదైతే వున్నదో Sec 28 చూసినట్లయితే "Save as in this Part otherwise provided, every document mentioned in section 17 (1), (a), (b), (c), (d) & (e), section 17 (2) in so far as such document affects immovable property and section 18 (a), (b), (c) shall be presented for registration in the office of the Sub-Registrar within whose sub-district the whole or some portion of the property to which such document relates is situate." దానిలో తప్పని సరిగా ఆ anamoly లేకుండా పోతుంది.

Mr. Chairman:—Now, the question is whether the Bill is contrary to the Central Act or not

(శ్రీ టి. కె. ఆర్. శర్మ:—ఒకటి ప్రభుత్వం ఆలోచించాలి అధ్యక్షా, presentation విషయంలో యిది వుండడమే కాకుండా మనం కూడా 30 (2) తీసేసినంత మాత్రాన యితర రాష్ట్రాలు తీసివేయడంలేదు అధ్యక్షా. 30 (2) క్రింద మద్రాసు రాష్ట్రంలో వారు present చేస్తారు Presidency Magistrate తగ్గర Madras లో present చేసినట్లయితే—how is it a bar? Will he refuse registration there at Madras? He registers it. When once registration

is effected tat Madras, what is the effect of it? Can we prevent it? Are we not going to take cognizance of the effect of registration, so far as this Act is concerned which are enunciated from 47 to 50?

Sri N Ramachandra Reddy —We have got a right, Sir, to restrict it because the matter falls in the concurrent list So, the State Government is also authorised to amend this thing

Sri T K R Sarma —I do not question our right because the subject-matter is in the concurrent list But I am just requesting the Government to consider what is the effect of the amendment of this type I am just putting a concrete proposal before you, Sir, that so far as Madras Presidency is concerned, they have got this section 32 Under the particular provision he files a document for registration there before the Presidency Registration Officer at Madras What happens to it? He has to take it and he will register it How are you going to prevent it? Whatever has been said under section 28 inspite of that section 32, by ourselves deleting that particular clause, are we preventing the Madras Government from registering it in Madras under Section 32?

Sri N Ramachandra Reddy —Even if they register, Sir, it will not be valid because there is the enabling provision to us That is why as it falls in the concurrent list, we are enacting here According to that enabling provision, we were enacting here and restricting it that it should not be registered in other States So, there is no anomaly or difficulty

Mr Chairman —The qustion is.

"That the Indian Registration (Andhra Pradesh) Amendment Bill, 1965, be read a first time"

The motion was adopted.

Sri N. Ramachandra Reddy :— I beg to move:

"That the Indian Registration (Andhra Pradesh Amendment) Bill, 1965 be read a second time."

Mr. Chairman : Motion moved.

(శ్రీ) టి. కె. ఆర్ శర్మ :— ఒక మాట మాత్రం చెపుతున్నాను. అధ్యక్షా Concurrent list వుంది, మనకు అధికారం లేదని చెప్పడం లేదు. అధ్యక్షా, కాని అక్కడ చేసినటువంటి దానిని మనం invalid అన్నంత మాత్రాన Indian Registration Act క్రింద అది invalid అవుతుందా? ఇది యెందు కోసం examine చేయించరని దయచేసి ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ :— Examine చేశారండి.

(శ్రీ) టి. కె. ఆర్. శర్మ :— ఆ examination లో వుండే లోపాన్ని నేను తమ ద్వారా యీ సభకు మనవి చేసుకుంటున్నాను. దీనిలో లోపముందని

చెప్పి మరి మరి మీ ద్వారా చెప్పుకుంటున్నాను ఎందుకంటే దాని effect యేదైతే వున్నదో దానిని, మనం యిక్కడ సమస్యను avoid చేయడానికి మనకు వుండి నటువంటి అధికార మేమిటి ? Indian Registration Act లో వుండే 47-57 section యేదైతే వున్నాయో వాటి క్రింద వుండే అధికారాలను మనం, యీ విధంగా చేయడం ద్వారా వాటిని కప్పిపుచ్చడానికి, ఆటంక పరచడానికి వ్యతిరేకించడానికి, వారి నివ్వమ్ము చేయడానికి మనకు possibility వుందా అని, మనం చేయగలుగుతామా అనేది examine చేయించవలసిన అవసరం వుంది ; అధ్యక్షా అది contradictory to the central Act అయితే చెల్లదుకదా. It is definitely contradictory to the central Act

Sri N Ramachandra Reddy —There is no necessity, Sir. To examine it further I do not think there is any necessity also

Mr Chairman:—The question is :

" That the Indian Registration (Andhra Pradesh) Amendment Bill, 1965 be read as second time "

The motion was adopted

Clause 2, 1 *and Preamble*

Mr Chairman:—The question is .

" That clauses 2, 1 and Preamble do stand part of the Bill ".

The motion was adopted.

Clauses 2, 1 and Preamble were added to the Bill

Sri N. Ramachandra Reddy.—I beg to move :

" That the Indian Registration (Andhra Pradesh) Amendment Bill, 1965 be read a third time "

Mr Chairman:—Motion moved.

(Pause)

Mr Chairman·—The question is ·

" That the Indian Registration (Andhra Pradesh) Amendment Bill, 1965 be read a third time."

The motion was adopted.

THE INDIAN STAMPS (ANDHRA PRADESH AMENDMENT) Bill, 1965.

Mr. Chairman :— The Minister for Revenue will move for the first reading of the Indian Stamps (Andhra Pradesh) Amendment Bill.

Sri N. Ramachandra Reddy:—Sir I beg to move :

"That the Indian Stamps (Andhra Pradesh Amendment) Bill, 965 be read a first time."

Mr, Chairman :—Motion moved.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి .—అధ్యక్షా ! Taxation Enquiry Committee report ప్రకారంగా ఈ Stamp Act ను amend చేయాలని ఈ ప్రభుత్వాన

తీసుకురావడం జరిగింది. దీన్ని అనుసరించి యిదివరకు వున్న కొన్ని exemptions withdraw చేయడానికి కూడా యిది ఉద్దేశించబడింది అంతేకాకుండా Law Ministers conference లో చేసిన తీర్మానం ప్రకారం యిది వరకు advocates కట్టే 625 రూపాయలను 250 కు తగ్గించాలని ఈ బిల్లు ఉద్దేశించబడ్డది అంతే కాదు Madras, Calcutta. Bombay High Court లో ఈ attorneys register చేసుకున్న తరువాత advocates గా యేర్పాటు చేసుకోడానికి అవకాశం వుంటుంది. కాని మన రాష్ట్రంలో ఆ విధానం అములులోలేదు అందుచేత ఈ సవరణ కూడా తీసుకురావడం జరిగింది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —మద్రాసు advocate గా register చేసుకుంటే మన State High Court లో argue చేయడానికి వీలువుంది. యిక్కడ వారు ఎక్కువడబ్బు కట్టినందువల్ల ఆ విధంగా register చేసుకుని యిక్కడ advocates గా వుండడానికి వీలువుంది. దానివల్లనష్టం వస్తోందని తగ్గిస్తున్నారా ?

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి — Madras లో ఏమీ తగ్గించలేదు. మనం తగ్గించాం కనుక అక్కడివాళ్ళు యిక్కడకు వస్తారు ఏమో

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —Madras లో యిదివరకే register చేసుకున్నారు క్రొత్తవారు ఎవరురారు. యిక్కడ వున్నటువంటి L L. B లు అందరూ బొంబాయివెళ్ళి అక్కడ advocates గా register అయి అక్కడనుంచి ఏ High Court లో అయినా practice చేయవచ్చును. అందువల్ల బొంబాయి నుంచి వచ్చేవాళ్ళకు అక్కడకాకుండా యిక్కడచేసుకుని మనవాళ్లు అక్కడకు వెళ్ళకుండా చేస్తామంటారు. Madras నుండి ఎవరురారు

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి —Madras లో యింతవరకు తగ్గించలేదండి ఇప్పుడు మనం తగ్గిస్తున్నాం గనుక ముందు పరిస్థితి ఏ విధంగా వుంటుందో.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — Exemptions పోవడానికి వీలుగా సలహా చేశామన్నారు, ఆగొప్ప సలహా ఏదో ఏ ఏ exemptions పోయినాయో కాస్త వినిపించండి.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి — Clause by clause చర్చ వచ్చినప్పుడు యేయే exemptions ఎందుకు చేశారో తెలుస్తుంది కొన్ని గవర్నమెంటు పాలసీకి అనుకూలంగా వున్నాయనుకోండి, కొన్నిటికి material effect ఏమిలేదు. మనరాష్ట్రంలో మాత్రమే పూర్తిగా యివి అములులోలేవు, అటువంటి cases కూడాలేవు. అటువంటి exemptions act లో వుండిమాత్రం ఏమిలాభం దాన్ని అనుసరించి exemption remove చేయడం జరిగింది. వాస్తవంగా పరిస్థితులు మారినాయి. కాబట్టి కొన్ని exemptions withdraw చేసినాము.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—Clause వారీగా చెపుతామన్నారు.

Mr. Chairman :— The question is :

"That the Indian Stamps (Andhra Pradesh Amendment) Bill, 1965 be read a first time."

The motion was adopted.

Sri N Ramachandra Reddy :— Sir, I beg to move

"That the Indian Stamps (Andhra Pradesh Amendment) B il 1965 be read a second time"

Mr Chairman — motion moved (Pause)

Mr. Chairman :— The question is ·

"That the Indian Stamps (Andhra Pradesh Amendment) Bill, 1965 be read a second time."

The motion was adopted.

Mr. Chairman — Now I will put the clauses to vote.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఏవేవి exemption చేశారో ఎందుకు చేశారో చెపుతారా ?

(శ్రీ) ఎన్ రామచంద్రారెడ్డి :—మీరుమాట్లాడండి సమాధానం చెపుతాం.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — మీరుచెపితే అడుగుతాం.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి :— ఇప్పుడు ముఖ్యంగా clause (4) లో " The following exemptions shall be substituted.. "అనిఉంది. ఆవిధంగా మనం transactions పైన stamp duty collect చేస్తున్నాంగాని ప్రత్యేకంగా వ్యక్తులపైన వేయడం లేదు. అయితే ఈ exemptions దేనికి అయితే వున్నాయో అటువంటి cases మన రాష్ట్రంలో పెచ్చుగా లేవు. The deletion aims to put an end to false affidavits అటువంటి false affidavits ను restrict చేయాలంటే ఈ stamp duty ని కొంత charge చేసినట్లయితే వీలైనంతవరకు అటువంటి fale affidavits ను అరికట్టడానికి వీలువుంటుంది దాన్ని అనుసరించి restrictionsమాత్రం పెట్టడం జరిగింది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — యిప్పుడు Students గాని employees గాని attestations కు వచ్చినట్లయితే సంతకాలు చేయడానికి శాసన సభ్యులకు అధికారం వుంది. దానికి రూపాయి stamp తో petition పెట్టుకుంటేనే చేయమని మాకు instructions యిచ్చారు. తరువాత దాన్ని గవర్నమెంటు withdraw చేసింది కాని ఈ పేరుతో affidavits అంటే affidavits false affidavits అని ఎందుకు అనుమానం వచ్చింది false affidavits అని ఎట్లా చెప్పేదండి అది అసలు false అని తేలిందా ? affidavits false అయితే నేరం అవుతుంది గాని concession ఎట్లా వస్తుంది.

(శ్రీ) ఎన్. రామచంద్రా రెడ్డి :— Affidavit యిచ్చినప్పుడు సాధారణంగా ettestation చేయడం జరుగుతుంది. stamp duty వున్నప్పుడు కొంత false affidavits ను అరికట్టడానికి వీలుఅవుతుంది. Students అని ఏదో చెప్పారు. అది court fees క్రిందకు వస్తుందండి.

Clause 2

Mr. Chairman — For Clause 2 there are three amendments given notice of--2 by Sri Poola Subbaiah and one by the Minister for Revenue Sri Poola Subbaiah is not moving his amendments. The hon. Minister for Revenue may move the Government amendment.

Sri N. Ramachandra Reddy :—Sir; I beg to move :

"In clause 2 (vi), the sub-item (a) and the brackets and letter '(b)' shall be deleted."

Mr Chairman :—Motion moved

(శ్రీ టి కె. ఆర్ శర్మ :—అధ్యక్షా! మంత్రిగారు తీసుకువచ్చిన ఈ amendment ను కే వలసిన అవుసరం ఏమి వచ్చిందో కొంచెం వివరంగా చెప్పించండి.

(శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి — Article 55 ఏది అయితే వుందో దాన్ని delete చేయాలనుకున్నాం, కాని Bill draft అయిన తరువాత పూర్తిగా ఆలోచన చేసి ఆ exemption ను return చేయాలనుకొన్నాం. కాని constitution లోని Article కు దీనికి భేధంవస్తుంది కనుక దాన్ని సవరించడానికి పూనుకున్నాం

(శ్రీ టి కె ఆర్. శర్మ — Exemption మొట్టమొదట వేటికి వుండేది ? అది ఎందుకు delete చేయదలచుకున్నాను. మళ్ళీ exemption ను యధా విధంగా ఎందుకు పెట్టదలచుకున్నారు ? యీ అభిప్రాయం ప్రభుత్వానికి గలుగడానికి కారణం ఏమిటో వివరంగా చెప్పించమని ప్రార్థిస్తున్నాను.

Sri N. Ramachandra Reddy — It is only consequential, Sir; there is nothing.

Mr Chairman —The question is :

"In clause 2(*vi*) the sub-item (*a*) and the brackets and letter '(*b*)' shall be deleted"

The motion was adopted

Mr. Chairman —The question is

"That Clause 2 as amended, do stand part of the Bill."

The motion was adopted

Clause 2, as amended, was added to the Bill

Clause 1 and preamble

Mr Chairman:—The question is

"That Clause 1 and Preamble do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 and Preamble were added to the Bill.

On I .A Q. No. 735 regarding the report of the Nagarjunasagar Bridge Collapse Enquiry Committee.

Sri N Ramachandra Reddy—Sir, I beg to move

"That the Indian Stamps (Andhra Pradesh Amendment) Bill, 1965 be read a third time."

Mr Chairman:—Motion moved.

(Pause)

Mr Chairman—The question is

"That the Indian Stamps (Andhra Pradesh Amendment) Bill, 1965 be read a third time."

The motion was adopted.

HALF AN HOUR DISCUSSION

On L A Q No 735 regarding the report of the Nagarjunasagar Bridge Collpse Enquiry Committee

Mr Chairman— Now we will take up half - an-hour discussion on Question No 735 regarding the Report of the Nagarjunasagar Bridge Collapse Enquiry Committee

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా ! ఈ నాగార్జునసాగర్ project bridge collapse ను గురించి మాకు Enquiry Committee report యిచ్చారు ఆ రిపోర్టులో 9 వ పేజీలో ఒక విషయం వుంది. The spillway over the dam .

"The spill over the dam was between L. S Ch 136 90 to L S Ch. 114 10 for a length of 720 feet with varying crest levels from plus 366 0 against the final designed spillway of 1550 between L. S. Ch. 99. 15 to L S Ch 114 95 and crest level at plus 548½ The flow from the rear of the dam was also a shooting flow with very little dissipation of energy as observed from the model experiments The model experiments also clearly established severe oblique flow and wave action and considerable difference in water level and on either side of the piers which collapsed aggravating the side thrust on the piers ." దీంట్లో వున్నది ఏమిటంటే అక్కడ డామ్ కట్టినప్పుడు వరసన ఒకే లెవెల్‌లో కడుతూ పోయారు. కాని ఒక లెవెల్‌కు వచ్చేసరికి ఆ పై లెవెల్‌కూ, దీనికీ తేడా వుంది. అందువల్ల ఒక చిన్న గాప్ మాదిరిగా వర్షపడే పరిస్థితి వుంది. దానితో water flow even గా లేక పోవడంతోeven వుంటే water spill over తో fall అవుతుంది. దాని వెలాసిటీడి వైడ్ అవుతుంది కనుక క్రిందికిరాదు. కాని యిక్కడ జరిగిందేమిటంటే, కొంతవరకూ గట్టువేసినా నడుమున 4, 5 బ్లాకులు పున్నవి. కాకపోతే 10 బ్లాకులకువున్న. ఈ వచ్చి బ్లాకులకు 6 లక్షల క్యూసెక్కులు వీరు నెట్టుకురావడం వల్ల devide కావలసిన వెలాసిటీ యిది ఎప్పుడైతే దాంట్లోంచి వచ్చేసిందో దానియొక్క force తోవచ్చి క్రిందికి పారే పరిస్థితి, ఇక్కట్టు పోవడం

వల్ల ఇబ్బంది వచ్చింది బకెట్సు వుండి వుంటే ని force 2/3 వంతులు పోతుంది 1/3 మిగులుతుంది—కాని బకెట్సు లేక పోవడం వల్ల అది సరాసరి ముందుకు ఎచ్చేసింది ఇది కాకుండా పైనుంచి వచ్చిన water సరాసరి రావడంవల్ల, అది చిన్న గాప్‌లోంచి రావడంవల్ల దాని force bridgeకి ఎప్పుడైతే తగిలిందో అప్పుడు నష్టం వచ్చింది concentrated velocity గాజ్ లెవెల్‌లోంచి వచ్చేసరికల్లా వారు చెప్పారు 75 డిగ్రీలు అని—75 డిగ్రీలకి పోయేసరికి ఈ concentrated velocity ఫలితం bridge మీదకు పోయింది ఇదంతా వూహించలేదన్నారు వేనోప్పుకోను. Concentrated velocity గాజ్ లెవెల్‌లోంచి వచ్చేవరికి highest velocity వస్తుంది కనుక అది డైవర్టు అయ్యేసరికి full speed లో వస్తుంది అనేది వారికి తెలీదా? ఇంకోటి మనవిచేస్తున్నాను—

"... The experiments indicated that the maximum average velocity occurred at pier Nos 25 to 16 and was of the order of 28.5 feet per second, the maximum velocity being 30 5 feet per second. The angles of the oblique attack of the flow at the bridge were approximately 17° at pier 17, 25° at pier No 14 and 47° at pier No 16."

అందువల్ల ఈ వెలాసిటీ యొక్క ఫలితం నెట్టుకొని వచ్చేటప్పుడు రెండు బీమ్సు మీదకు మొత్తంగా కొట్టేసింది, ఆ బీమ్సుపైనుకి వుండే పునాదులు లేచిపోయాయి. అక్కడ పునాదులు సరిగ్గా లేవు కనుక క్రిందినుంచి లేచి అవతలకు పడిపోయాయి. అక్కడ బలహీనత వుంది, యిక్కడ force వుంది ఈ force మేము expect చేయలేదన్నారు ఇంత force expect చేసి వుండకపోయినా ఒకటిమాత్రం expect చేసి వుండాలి ఎప్పుడైతే velocity of the water ఒక గాజ్‌లోంచి వస్తుందో అది ఎటూ పోవడానికి వీలులేకపోయేసరికి మనకు తెలుసు Hydraulic velocity చెప్పటంకానంత వుంటుందని—అది గాజ్‌లోకి వచ్చేసరికి force యింకా ఎక్కువ అవుతుంది ఆ వెలాసిటీని చంపడానికి అవసరమైన బకెట్సు యింకా తయారుకాలేదు కనుక ఈ మొత్తం వెలాసిటీ అంతాపోయి దానిమీద పడుతుందనేది యింజనీరింగు staff కు తెలీదా? వాళ్లకు ఆ ఆలోచన ఎందుచేత లేకపోయింది అనేది వారి దృష్టికి తీసుకువస్తున్నాను తరువాత సిమ్మెంటు డ్రైనేజీ గేలరీనుంచి పంపుతున్నాం అన్నారు దాన్ని మనుషులు మోసుకుపోవాలంటే 1½ మైళ్లు వుంది. అది సాధ్యం అయ్యే పనికాదు. దానికి ట్యూబ్సు రావాలి ఆ ట్యూబ్సు మనకు యింతవరకూ రాలేదు ట్యూబ్సుద్వారా పంపు చేస్తున్నాం అన్నారు దీన్ని బట్టి అది ముందే expect చేసింది కాని, ఈరోజు expect చేసి అమలు జరుపుతున్నది కాదు అసలు ఈ బ్రిడ్జి కట్టినప్పుడు దానికి వెనకా ముందూ వున్న పరిస్థితులు ఏమిటి?

ఇంకో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే—left side dam దగ్గరకు ఎచ్చేసరికి నదికి left side వున్నటువంటి బిల్డింగ్సు అన్నీ కొట్టుకుపోయేటంత వెలాసిటీ వచ్చింది. ఎందువల్ల వచ్చిందో ఆలోచించిందా అని అడుగుతున్నాను. Hydraulics లో experiments కూడా చేశామంటున్నారు. ఆ రిపోర్టుకూడా మాకు యిచ్చివున్నట్లయితే యింకా ఎక్కువగా అర్థం చేసుకునేదానికి

వీలుండేది మీకు టెక్నికల్ నాలెడ్జి లేదు కనుక నాలెడ్జీ కాని ఆ టెక్నికల్ రిపోర్టు మాకు యివ్వనందువల్ల కేవలం కామన్ సెన్సుతో చూడవలసి వచ్చేసరికల్లా-నది ఒక వైపున వున్నది, దాని ప్రవాహం ఒక వైపునుంచి రావాలి, డైరెక్టు ప్రవాహం రావడానికి వీలులేదు ఆ డైరెక్టు ప్రవాహం 75 డిగ్రీలు కరెంటు కోసం సైవర్టు అయిపోయింది. ఎలెక్ట్రికల్ పర్పైన్సు అవీ కట్టించారు అని దాదాపు స్ట్రీముకు మధ్యలో ప్రారంభం అవుతుంది. ఆ స్ట్రీటుకు ప్రక్కన సైలెవెల్ వరకూ పనం డాం కట్టబోతున్నాం. చివరి భాగాన ఒక ప్రక్కగా గాట్ యిచ్చి దాంట్లోంచి నీరు పోవడానికి వీలుగా సందిచ్చారు వాటర్ వెళ్లడానికి సందిచ్చినప్పుడు వెలాసిటీ ఏమవుతుంది అనేది ఆలోచించవలసి వుంది. ఆ వెలాసిటీ గురించి ఏమాలోచించారు. ఆ వెలాసిటీ ఎంత వున్నది? దాని affect దానికి తగిలిందా లేదా! డబుల్ కర్వు-వాటర్ తిరిగితే ఏమవుతుందో అందరికీ తెలుసు. ఓ చిన్న ఉదాహరణ చెబుతాను, మన పూళ్లలో వాగులుంటాయి. ఆ వాగులు ఒక చోట కోసుకు పోతాయి కోసుకుపోయి నీటిని యిటు నెట్టే సరికి ఆ force కి రెండో వైపునకూడా కోసుకు పోతుంది ఒక వైపున obstruction కనుక వచ్చినట్లయితే ఆ వెలాసిటీ యొక్క కర్వు రెండో వైపుకు కొట్టుకుంటుందిగాని అదే వైపుకు తిరిగి తగలదు అదే విధంగా యిక్కడ మధ్యగా వెళ్లే వాటరును right side కి మళ్లించేసరికి water యొక్క velocity left side కొట్టింది. 10 లక్షల క్యూసిక్కుల వాటరు ఒక్క గాజులోకి వచ్చేసరికి ఎంత టెన్షన్‌గా వస్తుందో సూచిస్తున్నాను వాటికి బకెట్టు వున్నట్లయితే యింత నష్టం వచ్చివుండేది కాదు రెండోది-యిప్పుడప్పుడే బ్రిడ్జి తిరిగి వెయ్యరుని స్పష్టంగా చెప్పారు. మరి traffic సంగతి ఏమిటి? జనం పోయేదెలా? యిప్పుడున్న బ్రిడ్జిమీంచి పొమ్మంటారా? ఆ బ్రిడ్జి తాత్కాలికంగా ఉపయోగంలో వున్నా దాని పునాదులన్నీ కదిలిపోయాయి. కనుక దానిమీద పోయేటట్లయితే ఏ ప్రమాదమైనా రావచ్చుననే భయంకూడా లేకపోలేదు. ఇప్పుడు పడిపోయిన పిల్లర్సు దగ్గరనుంచి చూసినట్లయితే అది మేకయిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. కనుక దానిమీద పోతే ప్రమాదం వుంది కనుక దాన్ని strengthen చేస్తారా? strengthen చేయవచ్చునని ఆత్మ విశ్వాసంతో యింజనీర్లు చెప్పారా? ఇప్పుడు వర్షాకాలం వచ్చేసింది నీరు బాగా వచ్చేసింది. దానితో యిటునుంచి traffic పోవడానికి వీలులేకుండా పోయింది. అక్కడ రాయి, రైటుసైడున వున్న రాతిని వాడుతున్నారు. ఆ రాయిని తీసుకురావాలంటే కూలీలు మోసుకురావాల్సి వుంటుంది. అసలు traffic నడవడానికి వీలులేని పరిస్థితుల్లో ఆ రైటుసైడునుంచి తీసుకువచ్చే అవకాశం పోయింది. దాని substitute ఏమి చేశారు. రైటుసైడున వున్నటువంటి రాయి చాలా గట్టిది, మంచిదీ అంటున్నారు. దాన్ని పండ్సుద్వారా తీసుకువస్తామన్నారు. పండ్సుద్వారా తీసుకొచ్చేటట్లయితే, ఆ వెలాసిటీ అట్లాగే maintain అయ్యే పథంలో ఆ పోర్షుకి పండ్సు తట్టుకోలేవు. పోయినసారి గోదావరి వరదల్లో ప్రవాహం దిగ్గర పెడవలే కొట్టుకు పోయాయి. చిన్న చిన్న పండ్సు అన్నీకూడా తూమిల్లోంచి కొట్టుకు

పోయాయి. అంచేత ప్రవాహంలోకి వచ్చిన తరువాత యింక resistance వుండదు. కనుక అటునుంచి తీసుకుపోవాలంటే ప్రమాదం ఇకపోతే దానికి పైనుంచి 1½ మైళ్ల పైనుంచి ఒక సర్కంవెంటు లైనులో తీసుకుపోదాం అనే ఆలోచన వుంది. అటునుంచి తీసుకుపోవాలంటే, యిటునుంచి వస్తే 10 నిమిషాలో, 15 నిమిషాలో పట్టేది. అటునుంచి తీసుకువస్తే 2½ గంటలు పడుతుంది. 15 నిమిషాలకున్నూ, 2½ గంటలకున్నూ ఎంత తేడా వుందో చూస్తే, దాని ప్రకారంగా work ఎంతో delay అయ్యే పరిస్థితి వుంది. లేకపోతే గ్రెనైట్‌స్టోన్ కుడిపైపున ఉన్నదానిలోనుంచి తెచ్చారా అని అడుగుతున్నాను. ఇసుక ఎక్కడనుంచి తెస్తున్నారు? అటు దొరకలేదు, ఈ వైపు నుంచి ఇసుక తెస్తున్నారు. ఇప్పుడు ఇసుక వర్కుకు hindrance వస్తోంది. కొంత స్టోర్ చేశామన్నారు ఇప్పుడు ఉన్నదానికి సరిపోయేది రైట్ సైడ్‌న ఉన్నదా? సిమెంట్ రైట్ సైడ్‌నుంచి, ఇసుక లెఫ్ట్ సైడ్‌నుంచి, రాళ్లు రైట్‌నుంచిరావాలి. వర్షాలుతగ్గేవరకు బ్రిడ్జి ఉపయోగపడదు. కనుక వర్క్ hindrance కాకుండ చేయడానికి ఏమిచేశారో చెప్పాలనికోరుతున్నాను.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఈ రిపోర్టు చదివినదానివల్ల కలిగిన అభిప్రాయాలు ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. కొన్ని విషయాలగురించి వారి డిపార్టుమెంటు explain చేయాలి. పేజి 9లో :— "To determine the cause for the collapse of a part of the bridge -The Committee finds that the actual cause for the collapse of the part of the b idge from span 17 to span 31 including piers 17 to 31 was due to severe wave action. The location of the axis of the dam is such that the greater portion of the flow over the spillway on the right side would hit the right margin of the river upstream of the bridge get deflected after striking the right margin towards the right side of the bridge creating oblique flow to the piers which in turn would cause considerable amount of side thrust for which the piers were not fully designed" అన్నారు

Why was it not designed for that? అనేవి కొన్ని విషయాలు ఈ రిపోర్టులో చెప్పబడినవి. ఇవన్నీ ఎందుకు calculate చేయలేకపోయారో explain చేయాలి. ఏ కారణాలవల్ల దీనిని పూర్తిగా design చేయలేదో అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. Culprit ఎవరనికాదు. What are the reasons for the failure of the Department to design these piers according to the standards అనేదానికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉన్నది "The conditions were aggravated by the nature of the spillway discharge" What is the nature of the spillway discharge? ఈ spillway, pie s design చేయడములో లోటువున్నదని స్పష్టంచేస్తున్నారు దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. అదేవిధంగా model experiments చేసినందువల్ల కొన్ని విషయాలు బయటపడ్డాయన్నారు. మనకు అంతా ఫస్ట్‌క్లాస్ ఇంజనీర్సు, అనుభవం ఉన్నవారు, ఆల్ ఇండియా ప్రఖ్యాతిగాంచినటువంటివారు ఉన్నప్పటికి, ఇది ఎందువల్ల చేయ లేదు అనేది జాగ్రత్తగా పరిశీలన చేయలేదు అనేది జాగ్రత్తగా పరిశీలన చేయాల

నేది మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. 'The design for the bridge generally follows standard I R C specifications, and code of practice for road bridges" అది రోడ్డు బ్రిడ్జెస్‌కు డిజైన్ చేసినదన్నారు, అంటే మామూలు బ్రిడ్జెస్‌కు రివర్సుమీద వేసే బ్రిడ్జెస్‌కు ఏమైనా తేడా ఉంటుందా ? లేమాన్‌గా ఇది చదివిని తరువాత నాకు కలిగిన అనుమానం మీ దృష్టికి తెస్తున్నాను. I hope the Minister will take pains to explain "the conditions of flow which occured during the collaps were not anticipated and no additional provision was therefore made for the side thrust in the design." వీటన్నింటియొక్క ఫలితం ఏమంటే ఫ్లోయింగ్ కండిషన్ యాంటిసిపేట్ చేయలేక పోవడంవల్ల సరిగాడిజైన్‌చేయలేకపోయారు అనేది కనబడుతోంది ఎవరిది తప్పు అంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టుకంట్రోలు బోర్డుది తప్పఅన్నారు నాఅభిప్రాయం కూడఅదే సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ వారు మరి యీడిజైన్సుఅన్నీచూశారా లేదా, వారు ఎందుకు పరిశీలించలేదు, ఇవన్నీ ఆలోచించవలసిన విషయాలు. "The Committee also feels that the site at which the bridge had been constructed is too near ... ఈ బ్రిడ్జ్ మరీ దగ్గరగా కట్టారు, ఒక మైలు అవతల కట్టవలసినది అన్నారు. కాని ఇంతదగ్గరగా కట్టినందుకు యిప్పుడు జస్టిఫై చేసుకొనుటకు చెప్పవచ్చును—ట్రాన్స్‌పోర్టు కలిసివచ్చిందని, దానికి 80 లక్షలు ఖర్చు పెట్టితే రెండుకోట్లు దానివల్ల వచ్చిందని చెబుతున్నారు ఇప్పుడు కష్ణానది మీద బేరేజ్ కట్టారు అయితే అంతకుముందు కృష్ణ ఆనకట్ట కొట్టుకూపోయినా నష్టంరాలేదు. చాలా ఆదాయం వచ్చిందనే పద్ధతిలో చెబుతామా ? ఇప్పుడు ఇది పోవడం సరైన డిజైన్ లేకపోవడం ఎలన But is that the way of approach to the problem ? That is a very bad way of arguing. Certainly it is a loss. But certain lapses have taken place. Why there are lapses ? ఆ లేప్సెస్ ఏమిటో ఎక్స్‌ప్లెయిన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. కె ఆర్. శర్మ :— అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద కట్టిన బ్రిడ్జి కొట్టుకొని పోవడంగురించి వచ్చిన రిపోర్టులో వ్రాసినదిచూస్తే ఒకటి కొరతగా తోస్తోంది. కట్టడములో లోపములేదు, ఆ స్థలం ఏర్పాటుచేయడంలో లోపం ఉన్నదని వ్రాశారు పైనకట్టినదానిలో ఎలాంటి లోపము లేదుగాని క్రింది ఫౌండేషన్సు దెబ్బతినే అవకాశం ఉండే పరిస్థితి ఉన్నదని సూచించారు. "the design or construction so for as the superstructure of prestressed concrete beams is concerned." ఇంత దగ్గరగా కట్టడం పొరపాటు ; దగ్గరగా కట్టడంవల్ల ఇటువంటి అపాయ జరుగుతుందని ఊహించవలసిన విషయం అని చెప్పారు. దీనిమీద ఇప్పుడు ప్రశ్నల పరం వచ్చినప్పుడు మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు బ్రిడ్జి పడిపోయిన స్థలము వద్ద కట్టకూడదని, కట్టితే నిలవదని రిపోర్టుఉన్నదని, కాన్‌ఫ్లిక్టింగ్ రిపోర్టులు వచ్చినవనిఅన్నారు. అయితే ఇది దగ్గర అని కట్టారని చెప్పారు. దగ్గర స్థలములో కట్టడం మంచిదికాదని చెక్నికల్ రిపోర్టు ఉన్నా అక్కడ కట్టడం జరిగింది. ఆ నిర్ణయం తీసుకున్నవారిమీద ఈ బాధ్యతఉంటుంది. పైభాగం కట్టడంబాగానే ఉన్నదికాని క్రిందిభాగానికి దెబ్బతగిలే అవకాశం ఉన్నదనికూడ ఉండటం, ఆ స్థలం అంతదగ్గరగా నిర్ణయిం

చేయడం, అయితే దగ్గరగా కట్టినందువల్ల జరిగే ప్రమాదాలుకూడ ఊహించవలసిన బాధ్యత అది నిర్ణయం చేసినవారిమీద ఉంటుంది ఇవన్నీ తీవ్రమైన ఆలోచనతో కూడుకొన్న విషయాలు ఇవి పరిశీలించి తగువైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ఈ రిపోర్టు చర్చించేటప్పుడు యీ ముఖ్యమైన విషయాలను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను "The scour to f undation level in the case of these p ers is a possible contributory cause for the over turning of the p e s."

(శ్రీ) ఎం. లక్ష్మణస్వామి — అధ్యక్షా, ఇప్పుడు మిత్రులు చాలావిషయాలు చెప్పారు. నేను నాగార్జునసాగర్ ప్రాజెక్టు వెళ్లి చూచినప్పుడు లేమాన్ గారాకు తెలిసిన విషయాలు చెబుతున్నాను వాటికి మంత్రిగారు తమ సమాధానంలో వివరించమని కోరుతున్నాను. అక్కడ టనల్ బ్రిడ్జ్ కడుతున్నారు ఆల్టర్ బ్లాక్సుమీదుగా క్రేన్స్ కారిచేయడానికి ఉద్దేశించబడి కడుతున్నారు ఆల్టర్ నేట్ గా కట్టడం ఎందుకంటే ఫ్లడ్-వాటర్ బయటకుపోవడానికి ఉద్దేశింపబడిందని విన్నాను కాని వరదలకు పూర్వం నేరోదానిలో అటు ఇటు బ్లాక్సు కంటిన్యూయస్ గా కట్టి, కొంతదూరం కొన్ని బ్లాక్సు కంటిన్యూయస్ గా వదిలేశారు దానివల్ల జరిగింది వెలాసిటీ ఎక్కువకావటానికి, ఫ్లడ్ వాటర్ ఒక్కసారి వచ్చి బ్రిడ్జిమీద పడటానికి అవకాశం యిచ్చిందని వాకుస్థూలముగా అర్థమయిన విషయం కాని యీ రిపోర్టులో అలాంటిదానిని గురించి ఏమీ ప్రస్తావనలేదు అక్కడ మిత్రులతో మాట్లాడినప్పుడు తెలిసినదేమంటే—ఇంతవరద వస్తుందని అనుకోలేదని, మొట్టమొదలు ఆల్టర్ సెట్ బ్లాక్సు కట్టాలని అనుకున్నారుగాని పని తొందరలో దగ్గర దగ్గర కలిపి కట్టుకు రావడంతో వెలాసిటీ ఎక్కువై దెబ్బ తినడానికి అవకాశం యిచ్చిందని చెప్పారు. ఈ ప్రమాదమునకు కారణం-దగ్గరలో బ్రిడ్జి కట్టడం అనేది-అటువంటి పొరపాటు నిర్ణయం తీసుకొనుట ఎంత వరకు కారణంఅనేది వివరించవలసినదని సవినయంగా కోరుతున్నాను.

(శ్రీ) ఎ సి. సుబ్బారెడ్డి — అధ్యక్షా, మిత్రులు చాలామంది దీనినిగురించి మాట్లాడారు, Water trust on the pillars at the same angle వల్ల యీ బ్రిడ్జి కొలాప్స్ అయిందని ఆ రిపోర్టువల్ల స్పష్టం అవుతుంది అసలు బ్రిడ్జి ఎక్కడ కట్టాలి అన్నది కొంత వివాదముతోనే మొదలైనది. వారంరోజులు తర్జనభర్జన జరిగింది. అప్పటికి మన డామ్ ఎలైన్‌మెంట్ ఏమిటి అన్నది లేకముందే, మొట్ట మొదట బ్రిడ్జి ఎక్కడ కట్టవలెను అన్నదానిపై — కొంతమంది ఇంజనీర్స్ (వారి పేర్లు ఆక్కరలేదు) ఇది చాలా దగ్గర. ఇంకా దూరంగా కట్టవలెను అని చెప్పటము, మరికొంతమంది ఇంజనీర్స్ ఇక్కడ కడితే ఫరవాలేదు: ఇక్కడ కడితే మనకు ట్రాన్స్‌పోర్టులో కొన్ని కోట్ల రూపాయలు సేవింగ్స్ వస్తుంది అని చెప్పటము, ఆఖరుప ఇక్కడనే సెటిల్ చేయటము అయినది. ఏమీ వివాదము లేకుండా. ఇక్కడ కట్టడం సేఫ్ అని చెప్పి అనుకొని ఇది కట్టినది కాదు. ఇక్కడ కడితే కొంత సేవింగ్ వస్తుంది, అంత ఫ్లడ్ 60 సంవత్సరాలకు ఒకసారికదా

వచ్చేది ఫైనల్‌గా డామ్ కంప్లీట్ అయినతర్వాత, 1000, 1500 స్పిల్ వే మీద వుంటుంది. అప్పుడు యీ ట్రస్ట్ ఉండకుండాపోవచ్చును అనే ఉద్దేశ్యముతో తర్జన భర్జనలు జరిగినతర్వాతనే ఇక్కడ కట్టడం జరిగింది, తర్జనభర్జనలేవీ జరగకుండా ఏదో ఒక ఆఫీసర్ ఒక డెసిషన్ తీసుకొని కట్టిందికాదు. 540 ఫీట్‌కు వచ్చిందికాబట్టి ఆ వెలాసిటీ జాస్తి అయిపోయిందని చెబుతున్నారు ఒక బ్లాక్ వదలిపెట్టి ఒక బ్లాక్ కట్టాలంటే అది సాధ్యంకాదు, ఆ వర్క్ జరగటం కష్టము. రెయినీ సీజన్ కంప్లీట్ అయ్యేవరకు – ఆ డామ్ ఓవర్‌ఫ్లో అయినప్పటినుండి మరల ఓవర్‌ఫ్లో నిల్చిపోయేంతవరకు డామ్ కన్‌స్ట్రక్షన్ నిలిపివేయాలి కాని ఆల్టర్‌నేటివ్ వియర్స్ కట్టుకొంటూపోతే, ఫ్లడ్ వచ్చినప్పుడు ఆల్టర్‌నేటివ్ బ్లాకులో నీరు పారుతూవుండి, బ్లాకు కట్టటానికి వీల్లేకుండావుంటుంది. వారు తొందరగా కట్టాలని చెప్పి, సెంటర్‌లో కొంత వగలిపెట్టి యీ ప్రక్కన ఆ ప్రక్కన కట్టుకొంటూపోతున్నారు. ఇక్కడే కాదు, ఏ ప్రాజెక్టు నిర్మాణములో అయినా ఇట్లాగే జరుగుతూఉంటుంది థియరీకి ప్రాక్టికల్‌సైడ్‌కు కొంత తేడా ఉంటుంది. థియరీలో ఒక బ్లాక్ వదిలిపెట్టి ఇంకో బ్లాక్ కడితే బాగుంటుందని ఆ నదిలో ఆ ఫ్లో ఆఫ్ వాటర్ సరిగా ఉంటుందని చెబుతారు తప్ప – అలా చేస్తే కొన్ని సంవత్సరాలు డిలే అవుతుంది. అందుచేత మనవాళ్లు సెంటర్‌లో కొంత వదలిపెట్టి ఆ ప్రక్కన యీ ప్రక్కన కడుతున్న మాట నిజం. థియరీ ప్రకారం ప్రాక్టికల్‌సైడ్‌లో కట్టాలంటే కష్టంకాబట్టి కట్టలేదు. ఇది యీ ట్రస్ట్‌వల్ల పడింది అని చెబుతున్నారు. రెండు పిల్లర్స్ ఫౌండేషన్‌తో కొట్టుకుపోయాయని అన్నారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు, ఫౌండేషన్‌తో కొట్టుకుపోయిన పిల్లర్స్ కాదు మొట్టమొదట పడింది ఆ ఫౌండేషన్‌తో కొట్టుకుపోయిన పిల్లర్స్ 29, 30 మొట్టమొదట 21 వ పిల్లర్ కొట్టుపోయింది మొట్టమొదట ఫౌండేషన్ గట్టిగా ఉన్న పిల్లర్ పోయింది. కాని ఫౌండేషన్ తక్కువగా ఉన్న పిల్లర్ మొదట కొట్టుకుపోయిఉంటే, తప్పకుండా ఫౌండేషన్ సరిగాలేదు కాబట్టి యీ బ్రిడ్జి కొలాప్స్ అయినదని చెప్పటానికి వీలుండేది. అప్పుడు యీ ఫౌండేషన్ ఇంకా కొంతదూరం లోపలికి పోతే బాగుంటుందని చెప్పవలసిందే కాని, ఫౌండేషన్ ఫస్టుగా ఉంది మధ్యలో విరిగిపోయిన పిల్లర్ 21. 29, 30 ఫౌండేషన్ లేకుండా కొట్టుకుపోయిన పిల్లర్స్. మొట్టమొదట కొలాప్స్ అయిన పిల్లర్ నెం 21. సాధారణంగా కొంతవరకు ఫౌండేషన్ తీసుకుపోతారు ఇక చాలు అనుకొన్నప్పుడు నిలిపివేస్తారు. కాబట్టి యీ బ్రిడ్జి కొలాప్స్ అయినది ఫౌండేషన్ లేని పిల్లర్స్‌వల్లకాదు. మన రిపోర్టులోకూడ ట్రస్ట్‌వల్ల బ్రిడ్జిపోయిందికాని, బేడ్ కన్‌స్ట్రక్షన్‌వల్లకాదని చెప్పారు. ఇక్కడ బ్రిడ్జి ఎందుకు కట్టారనేదానికి నేను మొట్టమొదినేచెప్పాను. ఎలైన్‌మెంట్ ఆఫ్ ది డామ్‌కు ముందరే యీ బ్రిడ్జి ఎక్కడ కట్టాలనే విషయంలో ఇంజనీర్స్ డిఫర్ అయి, వారం రోజులు తర్జన భర్జనల తర్వాత, ఫైనాన్షియల్ కన్‌సిడరేషన్‌లో, రెండు కోట్ల రుపీస్ సేవింగ్ అవుతుందన్న ఉద్దేశ్యంతో ఆ కంట్రోల్ బోర్డులో నిర్ణయించటం జరిగింది. ఆ కంట్రోల్ బోర్డుతో ఒక్క ఇంజనీర్సేకాదు, పొలిటీషియన్స్-హైదరాబాద్

స్టేట్ చీఫ్‌మినిస్టర్, ఆంధ్ర చీఫ్‌మినిస్టర్, పీరందరుకలిసి ఆ నిర్ణయం తీసుకొన్నారు. ఇది చాలా దగ్గర అని కొంతమంది ఇంజనీర్స్ సలహా ఇచ్చినా— తెలిసి, యీ సేవింగ్ ఉంటుంది, 60 సంవత్సరాలకు ఒకసారివచ్చే ఫ్లడ్‌కు అంత ఖర్చుపెట్టటంలా, అని ఆలోచించి తీసుకొన్న నిర్ణయంగాని, ఇది ఏ ఇంజనీర్ యొక్క లోపమూకాదు బ్రిడ్జిపోయిందికదా, ఇప్పుడు ఏమిచేద్దాము దీనివల్ల డిలే అవుతుందికదా అన్నారు. ఇసుక ఎడమప్రక్కనుండి కుడిప్రక్కకుపోవాలి. సిమెంట్ కుడిప్రక్కనుండి ఎడమ ప్రక్కకుపోవాలి. గ్రనైట్‌స్టోన్స్ ఎడమ ప్రక్కనుండి కుడిప్రక్కపోవాలి. ఇప్పుడు వాటికి ఏమీలోటులేదు మనం వచ్చే సమ్మర్ వరకు కావలసిన ఇసుక మొన్న సమ్మర్‌లోనే యీ సైడ్‌నుండి ఆ సైడ్‌కు పంపించుకొన్నాము. గ్రనైట్ ఇప్పుడు యీ తట్టు నుండి ఆ తట్టుకు తీసుకుపోవటంలేదు. దక్షిణంవైపున ఇక్కడికన్నా కొంతదూరంలో మంచి క్వారీవచ్చింది. ఆ క్వారీనుండి మనం ఇప్పుడు గ్రనైట్ తీసుకువస్తున్నాము. సిమెంట్‌కు అంత కష్టంలేదు. ఇప్పుడు డబుల్ ఇంజన్స్‌గల పెద్ద స్టీమర్స్ రెండు కట్టుకొన్నాము. మన బోట్స్‌లోనే సిమెంట్ దినానికి దాదాపు 270 టన్నులు యీ తట్టునుండి ఆ తట్టుకు ట్రాన్స్‌పోర్ట్ చేసుకొంటున్నాము ఇక మీదట రేపు ఎండాకాలంలో దీనిని గురించి ఏమిచేస్తారని అడిగారు. ఎండాకాలంలో డామ్ క్రిందకు నీరురాదు. ఈ తూములు ఫ్లడ్ చేస్తాము అందువల్ల డామ్‌క్రిందనే ఒక రోడ్ కొద్ది ఖర్చుతో మట్టిపోసి చేసుకోవచ్చు దీనికి బకెట్స్ కట్టలేదని చెబితే నమ్మశక్యంకాదు. ఈ బ్రిడ్జిపోయినపుడు మన అపోజిషన్ లీడర్‌గారు మన బకెట్స్ పోయాయని పత్రికలలో వ్రాశారు అప్పటికే బకెట్స్‌కట్టి ఉన్నారు. The bucket is in fact The design of the bucket is according to the schedule and according to the C W.P.C. design. The Bucket is there.

అందువల్ల బకెట్ కట్టింది ఏమీ పోలేదు. ఇవాళ మేము వర్క్ స్టాప్ చేశాము వర్క్ స్టాప్ చేసినతర్వాత అట్లాగే అదేమాదిరి లెవెల్‌లో నిలిపివేయరు అన్‌ఫిన్‌ష్డ్ క్రస్ట్ ఒకటి వాలు స్లోప్ దానికి ఇచ్చి, దానిని ప్రతి సీజన్‌లో 15 days or one month before the floods come in, we finish that unfinished crest ఒకటి ఆ మాదిరి వాటర్ సడన్‌గా క్రిందపడకుండా, బకెట్ దెబ్బతినకుండా, అన్‌ఫిన్‌ష్డ్‌క్రస్ట్ కూడ ఒకటి ప్రతి సంవత్సరము కడుతున్నాము. ఇప్పుడు కూడ కడుతున్నాము We have taken all precautions and all these things when we thought of these things, after we knew that the flow is not straight but angular thrust on the pillars and the pillars at any time may give way అని చెప్పినప్పటినుండి— ఇవన్నీ ప్రికాషన్స్ తీసుకొని కట్టాము. It is unfortunate to have lost that bridge Nobody is happy to loose such a bridge as that and with regard to the other bridge where it should be constructed is under consideration. After technical decision is taken, we will take up that question of the second bridge.

The House then adjourned to meet again at 4 P. M.

The House r a sembled after lunch at Four of the clock.

(Mr B Sivama Murthy in the Chair)

Dis·ussion on the Annual Report of the Andh a Pradesh Mining Corpo·ation Ltd , fo. the y..ar ended 31st, March, 1964

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — అధ్యక్షా, 1961 లో ప్రభుత్వం Mining Corporation ఏర్పాటు చేసినది ఏదో తప్పనిసరిగా కొన్ని కోట్ల రూపాయలు పెట్టుబడి ఉండి ప్రత్యేకంగా చూడవలసిన అవసరం లేకపోయినట్లయితే 10 లక్షలు, 15 లక్షలు, 25 లక్షలు, 30 లక్షలు ప్రతి దానికి ఒక్కొక్క corporation పెట్టడం ఎంతవరకు అవసరమా అని నాకు అనుమానం కలుగుతున్నది అన్నికూడ corporations తయారు అవుతున్నాయి మొత్తం మీద డజను corporations పరాష్ట్రంలో ఉన్నాయేమోనని అనిపిస్తున్నది అయితే ఇదంతా మనవల్ల వచ్చినదికూడ కాదు. నాకు తెలుసు. All India Government కు ఏవో కొన్ని కొన్ని భావాలు వస్తూ ఉంటాయి ఆ ideas అన్నీ కూడ ఒకేతడవ అందరి మీద experiment చేస్తారు. Centre లో experiment చేసి జయప్రదంగా నెరవేరితే, దానిమీద కొన్ని rules, regulations అనుభవాలు తీసుకువచ్చి యితర రాష్ట్రాలమీద పెడితే కొంతవరకు అది సమంజసంగానే ఉండవచ్చు. కాని అదికాదు అక్కడ కొన్ని కోట్ల రూపాయలు ఉండేటటువంటివాటికి, కొన్ని లక్షలలో వ్యవహారాలు జరిపేటటువంటి దానికి రెండింటికి మేము corporation పెట్టాము కనుక మీరు కూడ పెట్టండి. లేకపోతే మామాట వినలేదు. మీ అంతట మీరు ఏదోదారిన పోతున్నారు అనేటటువంటి విధంగా మొత్తంమీద ఈ corporations అనేవి మనకు కూడ తీసుకు వచ్చి పెట్టడం జరిగింది. తప్పనిసరి అయి పెద్దపెద్ద భారీ పరిశ్రమలు ఉండి manage చేయవలసినటువంటి అవసరం ఉన్నప్పుడు వాటికి ప్రత్యేకంగా corporations పెట్టవచ్చు. చూస్తూ ఉండవచ్చు కాని ఒక డిపార్టుమెంటుతో వ్యవహారం జరపడానికి అవకాశం ఉన్నటువంటి సందర్భంలో ప్రత్యేకంగా corporations పెట్టవలసినటువంటి అవసరం అంతగా అవుపడడంలేదు కాని యిది corporations యుగంలాగ అవుపడుతున్నది. Leather corporation ఉన్నది. అనేక small scale industries చిన్న చిన్న వాటన్నిటికి కూడ corporations అనే idea ప్రాకిపోయింది Mining corporation వరకు చేసుకొనేట్లయితే మొట్టమొదట ఈ Mining corporation లో గండ్రాయి విలుదుర్తి ఈ రెండు ముఖ్యమైనవి వంటివి. వెలుదుర్తిలో corporation వారు వారంతట వారే స్వయంగా చూస్తున్నారు దానికి చెప్పినకారణాలు ఏమిటంటే— వెలుదుర్తిలో యివన్నీ సక్రమంగా చేయడానికి వీలులేకపోతే mine అంతా waste అయిపోతుంది. కనుక systematic గా జాగ్రత్తగా work చేయడానికి నష్టం వచ్చినాసరే మేము చేస్తాము అని చెప్పారు. చాల సంతోషించాము. Corporation తీసుకొన్నప్పుడు నష్టంవస్తే, ఒకవేళ నష్టంఅయినా ఆ డబ్బు ఎక్కడా విదేశాలకు పోదు. మన labourers కు, మన middle class employees కు వారికిమాత్రమే ఉంటుంది అనే అభిప్రాయంతో చేస్తేచేశారు అనుకొన్నాము. మరు సంవత్సరం వచ్చేటప్పటికి అక్కడ గండ్రాయి వచ్చినది దానికి tenders పిలిచారు. అనేక రకాలైన రాద్ధాంతాలు జరిగినవి. ఆ tenders పిలవడంలోకూడ చాల అక్రమపద్ధతులలో చేయడం

జరిగింది. చేసిన తరువాత దానిని తీసుకుపోయి raising contract యింకొకరికి యిచ్చారు lessees గా mining corporation వాళ్లు ఉంటూకూడ raising contract యింకొకరికి యివ్వడం జరిగింది. వెలుదుర్తిలో mining చేయడం కష్టమేమోగాని గండ్రాయి area లో, మాకు అందరికి దగ్గర ప్రక్కన ఉన్నటువంటిదే. చేతులతో ప్రోగుచేసుకోవడమే ఏ మాత్రం ఎక్కడాకూడ నష్టం లేనటువంటిది. అది తీసుకుపోయి అక్కడ యిచ్చారు రెండు అడుగులు మూడు అడుగులు, నాలుగు అడుగులు ఈ రకంగా త్రవ్వవలసి వస్తున్నది. కాని 10 అడుగుల లోతు త్రవ్వాలి. అవన్నీ conditions పెట్టారు కాని యివన్నీ implement చేయడానికి, enforce చేయడానికి ప్రయత్నం చేశారా అంటే—అది చేయడానికికూడ ప్రయత్నం చేయలేదు అనే compliments పోయినాయి. కాని వెంకటరత్నంగారు complaint చేశారు. నేను complaint చేశాను. ఇక్కడ ఈ రకంగా జరిగిపోతున్నది దీనిని ఆపుచేయవలసినటువంటి అవసరం ఉన్నదని మేము ఎంత చెప్పినప్పటికైనాసరే మొన్న మొన్నటివరకుకూడ managing director గాని, mining corporation గాని దీని విషయంలో శ్రోక్యం కలుగజేసుకోలేదు. ఎందువలన పది అడుగుల లోతువరకు వారు త్రవ్వలేదు? అనే విషయంపై ఇంతవరకూ సంజాయిషీకూడా తీసుకోలేదు. అయితే, లోతుగా పోయినప్పటికీ వచ్చేది ఏమీలేదని యీనాడు తెలుసుకున్నాం అని చెప్పవచ్చు. అది వేరే విషయం పది అడుగులలోతుకుపోయి త్రవ్వాలనే దానిపైనే ఆధారపడి రేట్సు ఫిక్స్‌చేయడం జరిగింది. వారు అడుగు, అరఅడుగు రెండు అడుగులకంటే లోతుకు వెళ్లలేదు. పైపైనే పోగుజేయడం జరిగింది. అటువంటప్పుడు వారికి ఎందువలన ఎక్కువ రేట్ ఏ చేయడం జరిగింది? అంతేగాదు, కొందరుకలిసి లిమిటెడ్ బాడీ కంపెనీగా పెట్టుకున్నారు, వారికి యిచ్చేశారు, జరిగిపోతున్నది. మేనేజింగ్ డైరెక్టరు, కొండర్ను పెట్టుకున్న వారందరినీ పిలవకుండానే తనంతటతాను దానిని ఓపెన్ చేయడం జరిగింది. ఎందువలన అందర్నీ పిలవకుండా తనంతటతాను ఓపెన్ చేశాడు? ఏరూలు ప్రకారంగా ఓపెన్ చేశాడు? దానికి యింతవరకు ఎక్స్‌ప్లనేషన్ లేదు పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో అడిగారు, ఎస్టిమేట్స్ కమిటీలో అడిగారు. మోరల్‌గా గాని, లీగల్‌గాగాని యిది ఎట్లా జస్టిఫైబుల్ అని అడుగుతున్నాను. కొండర్ను పిలిచి, ఎవరో వలుగురిని కలిపి యింకొక కంపెనీగా ఏర్పాటుచేసి, వారితో బేరం ఆడి, మేము తగ్గించాము అని అంటే తప్పకుండా ఎవరికైనాసరే అనుమానం కలగడానికి అవకాశం వుంటుంది. ఈ రకంగా యీ కార్పొరేషన్ డెటు డె అడ్మినిస్ట్రేషన్‌పై గవర్నమెంటు ఏ రకమైన ఇన్‌స్పెక్షన్ జరపకపోవడం వలన, గవర్నమెంటుకు చాలా నష్టంవచ్చే అవకాశమున్నదని, మనకు ఈ మైనింగ్ కార్పొరేషన్ ఒక ఉదాహరణగా బోధపడుతుంది. దీనిలో డ్రాఫ్టు కాంట్రాక్టు వుంది. నేను పాతకాగితాలు వెతుకుతూ వుంటే నా వద్ద అది అగుపడింది. ఆ కండిషన్స్‌కు సంబంధించిన వివరాలన్నీ అందులో కేటగారికల్‌గా వున్నాయి. ఐ. ఎ. ఎస్. ఐ. సి. యస్. పాస్ కాకపోయినా, ఎవరికైనా ఆ విషయాలు

చక్కగా అర్థం అయ్యే విధంగా వ్రాయడం జరిగింది. క్లాజు-8 లో ఏమి వ్రాయబడి వుందో గమనించండి "The successful tenderer should be prepared to deliver ore in accordance with the sampling and procedure laid down by the State Trading Corporation of India Ltd. Payment would only be made to them after the ore in particular strata has been accepted by the Corporation The Contractors shall make available". I request the Hon'ble Minister to note this—"to the officers appointed by the A P Mining Corporation on behalf of the Corporation, iron ore 63/62% with no allowance of unitage whatsoever in accordance with the specifications laid down in the contract agreement." ఇందులో కేటగారికల్‌గా యీ యూనిటేజ్ అలవెన్స్ యిచ్చే అవకాశం లేదని వ్రాయబడింది అయితే మా దృష్టికి వచ్చిన విషయమేమంటే—50 న పై. ల చొప్పున యూనిటేజ్—యిన్సెంటివ్ బోనస్—అని పే చేస్తున్నాం అనే అన్నారు ఇందులో కేటగారికల్‌గా వ్రాసినప్పటికి, ఎందుకు పేచేస్తున్నారోమాత్రం నాకు అర్థం కావటంలేదు. అయితే 'యింకొక అగ్రిమెంటు వున్నది. దానిప్రకారం పే చేయడానికి వీలు వున్నది' అన్నారు. ఒకప్రక్కన పే చేయవలసిన అవసరం లేదని కేటగారికల్‌గా వుంటే యింకొక అగ్రిమెంటు వున్నది, దానిప్రకారం పే చేయడానికి అవకాశం వున్నది అని అంటే దానిని ఎట్లా నమ్మాలో నాకు అర్థం కావడంలేదు అంతేకాదు, మరొక విషయాన్నికూడా ప్రత్యేకంగా మంత్రి గారిని నోట్ చేసుకోవలసినదని చెబుతున్నాను వారు యీ అగ్రిమెంటులో చెప్పినది 25 న. పై లు పే చేసినది 50 న పై. లు. పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీలో అడిగితే చివరకు వారు ఎంత పే చేసినట్లుగా తెలిసినదంటే—ఒక్కొక్క యూనిట్‌కు, ఒక రూపాయి ప్రకారం పే చేసినట్లుగా తెలిసినది. జియోలాజికల్ సర్వే వారు ఎంక్వయిరీ జరిపి 62 నుండి 65 పర్సెంటు వరకు దీనిలో వున్నదని చెప్పారు అంటే. టు పాయింట్స్ అదనంగా ప్రతి రాయిలోను ఉంటుందని ఖచ్చితంగా అగుపడుతున్నది అంటే రెండు పాయింట్స్‌కు అదనంగా రెండు రూపాయిలు యీ కార్పొరేషన్ వలన కాంట్రాక్టర్సుకు గిట్టింపు అయింది. నిజానికి, రెండు పావలాలు అర్థరూపాయికి మించి ఆక్కడ యివ్వవలసిన అవసరం లేదు. అయితే, యిక్కడ రెండు రూపాయిలవరకూ కూడా యివ్వడం జరిగింది. మేము పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీలో సాగదీసి అడిగితే మంత్రిగారు యూనిటేజ్ ఎలవెన్స్ రూపాయి పే చేస్తున్నట్లుగా చెప్పారు. ఇదేమి నాకు అర్థం కావడంలేదు. ఇది చాలా సీరియస్ విషయం. ఇది పబ్లిక్‌మనీ. ఎంత అటానమస్ బాడీ అయినప్పటికి, గవర్నమెంటునుండి 80 లక్షలు తీసుకుపోయి, మనపై పన్నులు వేసి వసూలు చేస్తూ, ఆ కంట్రాక్టర్సును ఎన్‌రిచ్ చేసేవిధంగా యీ కార్పొరేషన్ తయారైతే దీనినేవిధంగా మనం బలపరచాలో వారు అర్థం కావడంలేదు. ఇది చాలా సీరియస్ విషయం. ఎస్టిమేట్సు కమిటీ రిపోర్టు మంత్రిగారు చూసివుంటారు. పూర్వం ఎస్టిమేట్సు కమిటీ చైర్మన్‌గావున్న చెన్నారెడ్డిగారికి ప్రమోషన్ వచ్చింది. అక్కడకు పోయి కూర్చున్నారు. రాఘవులుగారికికూడా అదేవిధంగా ప్రమోషన్ వచ్చింది. ఇప్పుడు చలపతిరావుగారు వున్నారు. బహుశా వారికికూడా ప్రమో

షన్‌కొరకు వెయిట్ చేస్తున్నారేమో ; తెలియదు అది చాలా బాధ్యత గలిగిన స్థానం. పక్షపాత రహితంగా వ్యవహరిస్తేనే ప్రమోషన్ వస్తుంది బహుశా ఆ విషయాన్ని చలపతిరావుగారు అర్థంచేసుకునే వుంటారు దానిలో పార్టీవై ఖరి,పక్షపాత వైఖరి ఏమాత్రంప్రదర్శించినా,ఏమాత్రం అటువంటిఅభిప్రాయమున్నా ప్రమోషన్ రాదు. నిష్పక్షపాతంగా వుండి, తనకు తోచింది గట్టిగా వ్రాయడానికి తయారైతేనే బహుశా మంత్రివర్గంలోకి ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంటుంది. రాఘవులుగారు కూడా గట్టిగా చేశారు వెంగళరావుగారు. మేము అంతా సాగదీసి అడిగితే లక్షా 80 వేల రూపాయిలు అవసరంగా పే చేయడం జరిగినట్లుగా మాకు యిచ్చిన లెక్కలవలన తెలిసినది. ఎందుకని రికవర్ చేయలేదు? రికవరీ చేయడానికి ప్రొసీడింగ్స్ స్టార్ట్ చేశారా? అంటే స్టార్ట్ చేయలేదు దీనిలో యింకొకటి కూడా కనబడుతున్నది. ఇందులో బిల్లు అగ్రిమెంటును సరిగా పాటించడంలేదనికూడా కనబడుతున్నది. 80 వేల టన్నులు మనం అక్కడకు తీసుకొచ్చేట్లయితే నెలకు 20 వేల టన్నులు ఎక్స్‌పోర్టు చేయాలని వుంటే 9 వేల టన్నులు మాత్రమే సప్లయ్ చేయడం ప్రారంభించారు. 80 వేల టన్నుల స్టాకు మొత్తం నిలవచేసి వున్నది. స్టాకును అంతాకూడా టు ది పాయింట్ ఎక్స్‌పోర్ట్ చేయడానికి గాను 80 పర్సెంట్ మనం పే చేయాలి అంటే, యితర దేశాలకు పంపించి, డబ్బు రాకపూర్వమే వారికి మనం 80 పర్సెంట్ చేయవలసిన అవసరం వుంది. 80 వేల స్టాకు నిలవ వున్నదను కున్నప్పుడు యీ మేనేజింగ్ డైరెక్టర్సు యీ విషయాలన్నీ అసలు సమగ్రంగా ఆలోచిస్తున్నారో, లేదో తెలియదు ఇన్సెంటివ్ బోనస్ అని యింకా ఎక్కువ యిస్తున్నారు. అంతేగాక, విదేశాలలో దీనికి ధర పడిపోతున్నదట. అటువంటప్పుడు టన్నుకు రు. 2 85 పైసలు యిస్తున్నారు. Are they really there to safeguard the interests of the Corporation or the Government? ఇటువంటప్పుడు గవర్నమెంటు యీ విషయాలన్నీ చెక్ చేయకుండా ఎందుకు ఊరుకుంటున్నది, గవర్నమెంటు యింటరెస్టుగాక, యిందులో బయట యింటరెస్ట్స్ ఏమైనా వున్నాయా? ఇది చాలా తీవ్రమైన విషయం. అదనంగా టన్నుకు రు. 2 85 లు పే చేయడంవలన రు 3,85,857 లు వారికి అదనంగా గిట్టింపు అవుతున్నది ఈ విధంగా నాలుగు లక్షల రుప్పయ్ వేల చిల్లరకు పైగా దోచిపెడుతున్నదంటే దీనివలన ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది టర్మ్స్‌కు అనుకూలంగా యీ కార్పొరేషన్ వర్క్ చేసిన అగ్రిమెంట్ ఏమైనా వున్నదా? వది అడుగుల లోతుకు వెళ్లాలి అంటే, వారు వెళ్ళనప్పుడు వారిపై వేసిన ఫైన్ ఏమిటి? వారిపై తీసుకున్న చర్య ఏమిటి? జియొలాజికల్ సర్వే డిపార్టుమెంటులో శర్మగారు అని ఒక మంచి ఆఫీసర్ వున్నారు. 'ఆ విధంగా అక్కడ ఎందుకు చేయలేదు?' అని వారు అంటే 'నువ్వు యిక్కడ ఎందుకు వుండడం' అని ఆయనను ఇంకొక డిపార్టుమెంటుకు పంపించేశారు. దీనినిబట్టి చూస్తుంటే, ఇది ఒక పక్కాయైన గుండారాజ్యంగా వున్నదని అంటే అందులో ఆశ్చర్యమేమీలేదు

అందులో లేబరుకు మంచినీటి వసతికూడ లేకపోతే పెట్టలేదని అక్కడ వున్న ఆఫీసరు వ్రాస్తే ఆ విధంగా పాయింట్ అవుట్ చేస్తాము, పెద్ద మనుషులను పట్టుకొని యిట్లా అంటే వారికి ఎంత కోపం వస్తుంది అని వారిని జస్టిఫై చేయడం జరిగింది. ఎన్‌ఫోర్స్ చేసిన కండిషన్ ఏమైనా వున్నదా అంటే ఏ కండిషను కూడ వారిమీద ఎన్‌ఫోర్స్ చేయలేదనే విషయం స్పష్టంగా బోధపడుతోంది అసలు ఆ కంపెనీ వ్యవహారాలు చాలా అవకతవకల్లో వున్నాయని అనుమానం కలుగుతోంది. ఈమధ్య ఇంకొక విషయం వచ్చింది. ఈ కాంట్రాక్టర్స్ ఒక పేచీ పెట్టారట. అదనంగా మూడు లక్షల రూపాయలు రావాలి, దానికి కారణాలు కాకినాడ పోర్టులో కార్మికులంతా సమ్మె చేయడమో, మరో కారణం వల్లనో రేట్సు పెరిగాయి, అందువల్ల మూడు లక్షల రూపాయలు రావాలని తగాదా పెట్టారట మనకు యింకా వున్నాయి, యూనిసేజి అనవసరంగా యిచ్చాము, టన్నుకు ౬ 95 పైసలు అనవసరంగా యిచ్చాము. ఎస్టిమేట్స్ కమిటీ రికమెండేషను వుంది, పబ్లిక్ ఎంతో ఆందోళన చెందుతోంది. అవన్నీ తగాదాలో ఒక భాగంగా తీసుకువచ్చి చెప్పడానికి మారుగా, ఇది ఇట్లా వుంటని మానికూడ కొన్ని పాయింట్స్ వున్నా యన్నారు, రెండు మూడు సంవత్సరాలనుంచి మేమంతాకూడ, కాంగ్రెసు పార్టీ తరపున అక్కడ వున్న ప్రజానీకం అంతాకూడ మంచినీరు లేదని-నీవు సరిగా త్రవ్వడంలేదని చెబుతుంటే మెదలకుండా ఊరుకొని అప్పుడు త్రవ్వలేదు కనుక ఇక్కడ రెయిజ్ చేస్తున్నాము అన్నారు ఈ విధమైన సిల్లీ కౌంటర్ క్లెయిమ్స్ పెట్టితే వచ్చేది ఏమిటి? ఈ కౌంటర్ క్లెయిమ్స్ డిస్మిస్ చేస్తారు, మూడు లక్షల రూపాయల యివ్వాలని చెవులు పిండి యిప్పించే పరిస్థితి వస్తుంది దీనిని ఆర్బిట్రేటర్‌కు రిఫర్ చేశాగట. భీమశంకరంగారికి రిపర్ అయినట్లు తెలుస్తోంది లక్షల రూపాయలు వున్నాయి. ఎస్టిమేట్సు కమిటీ రిపోర్టు భిన్నంగా వుంది దానిమీద వీరిని సంజాయిషీ ఒడిగి ఎంక్వయిరీ చేయించడానికి ప్రయత్నం జరిగిందా అంటే ఎక్కడకూడ లేదు. మనం పెద్ద కార్పొరేషను పెట్టుకున్నాము. అందులో 30 లక్షల రూపాయలు పెట్టాము, 50 లక్షల వరకూ పెంచాము, 95 వేల రూపాయలు ఖర్చుపెట్టి వే బ్రిడ్జి అక్కడ పెట్టి లారీకి ఎన్ని టన్నులు వేస్తున్నారు, ఎంత పోతున్నది అని ఎందుకు మాడతెలు అంటే అది మాకు ఏమి అవసరం, టన్నేజి ప్రకారం యివ్వ వలసింది యిస్తాము అంటే అది గవర్నమెంటులో పార్ట్ అండ్ పార్సిల్ అవునా, కాదా? ప్రభుత్వానికి-ఇంకొక డిపార్టుమెంటు పోయి లారీకి 4 టన్నులకు బదులు 7 టన్నులు, 8 టన్నులు వేసి యిష్టం వచ్చినట్లు, మనుషుల మెత్తిమీదకు తోలి అనేక మందిని చంపుతూ పోతున్నప్పటికీకూడ ఆపలేని పరిస్థితివుంటే ఏమీ చేయలేదు అంటేకూడ ఇప్పటికి చేయలేదుమరా, దానివల్ల ప్రభుత్వానికి వచ్చే రాయల్టీ దెబ్బ తింటుంది. రూల్సుకు వ్యతిరేకంగా పోతున్నప్పుడు ఒక ఐ. ఎ. ఎస్ ఉద్యోగి తన దృష్టికి తెచ్చినప్పటికీకూడ యీ రకమైన సమాధానంయిస్తే ఏ విధంగాకూడ నవ్యంగా లేదని మీ దృష్టికి తెస్తున్నాము. ఈ కార్పొరేషనువారు జాయింటు స్టాకు కంపెనీ పేరుతో ఒక సిమెంటు ఫ్యాక్టరీ పెట్టాలనుకున్నారు. జగ్గయ్య

పేటలో మేము ఉన్నచోట్ల సిమెంటు ఫ్యాక్టరీ అనుకోకుండా వచ్చింది. చాలా సంతోషం. మనమంతయొక్క ఆలోచనలు ఎట్లా ఉండాలి, పెద్ద పెద్ద పొజిషనులలోఉన్న ఉద్యోగస్థుల ఆలోచనలు ప్రభుత్వానికి డబ్బు నిలవచేసి—ఆదాచేసే పద్ధతిలో వుండాలా లేకపోతే పోయిందిలే, ప్రభుత్వానికి సంవత్సరానికి 100-50 కోట్ల రూపాయిల బడ్జెటు ఉన్నప్పుడు ఒక కోటి రూపాయలు ఎట్లా పోతే ఏమిలే అని ఆలోచిస్తారా? అక్కడ రైల్వే లైను వస్తుంది, బ్రహ్మాండమైన చోటు, ఎత్తయినచోటు, ఆనందంగా యీస్టబ్లిక్ సెన్స్‌కూడ ప్రపోజ్‌చేసే చోటు వదిలేసి 5-6 ఫర్లాంగుల అవతల ఫ్యాక్టరీకి చోటు యిచ్చారు లాండు ఆక్వయిర్ చేయడంకోసం పెట్టారు అక్కడ తగాదా? అక్కడ ఘరానా పెద్దమనుషులు కొంతమందిచేరి మామూలువాళ్ళ నోళ్లుకొట్టి చౌకగా యిప్పిస్తామని చెప్పడం లాలూచీ బేరాలు, కుంభకోణాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారికి ఉత్తరం వ్రాశాము మాకు వ్రాసినది ఏమంటే రాళ్లు ఉన్నాయి, చదునుచేయడం చాలా కష్టం అన్నారు. నేనుకూడవెళ్ళి ఆ గుట్ట ఎక్కిచూచాను. ఒక పెద్ద రాయి తీసుకుని చిన్నరాయిమీదవేస్తే పదునయ్యి ఊరుకుంటుంది చుట్టుప్రక్కల మంచిరాయి ఉంది, అంత బాగా ఉన్నచోటు తీసేసి 5-6 ఫర్లాంగుల అవతల వేస్తున్నారు మన డబ్బుకూడ 30 పర్సంటు ఉందికనుక రైల్వేలైను వేసుకుంటే కొన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. ఆ ఖర్చు లేకుండా యిక్కడ పెట్టాలంటే—నాకు మొన్ననే లెటర్ గాం వచ్చింది, లెటర్లు కూడ వస్తున్నాయి. కలెక్టరుగారు అక్విజిషను ప్రొసీడింగ్స్ జరుపుతున్నారట. అక్విజిషను ప్రొసీడింగ్సు అంటే డబ్బు ఉన్నవారు కోర్టుకుపోయి న్యాయం తెచ్చుకోవచ్చు. కాని మామూలువారు అక్విజిషను ప్రొసీడింగ్స్ అంటే ఎంత గాబరా పడతారో ఆలోచించుకోవలసిన అవసరం ఉంది ఇవన్నీకూడ చూసినప్పుడు మొత్తంమీద కార్పొరేషను వ్యవహారాలన్నీకూడ సక్రమంగా లేవనే విషయం కనిపిస్తున్నది కార్పొరేషను పర్కింగ్ కూడ ఎట్లా ఉండాలనేది నా అభిప్రాయం చెబితే మంత్రిగారు తీవ్రంగా ఆలోచిస్తారనుకుంటున్నాను. ఇంత వరకు అయిపోయిందేదో అయిపోయింది. తిరిగి రాబట్టగలిగితే ఆ కంపెనీనుంచి, ప్రయివేటు కన్సరన్స్ నుంచి తప్పకుండా రాబట్టవలసిందే. లేకపోతే గండాయి—మొద్దుశ్రీది—కష్టంగా చేయవలసినదానికి యిది తప్పకుండా చేయవచ్చు. లెయిజింగ్ కాంట్రాక్ట్సుకూడ చిన్నచిన్నవారికి పెట్టితే అనేకమంది వస్తారు. మన డిపార్టుమెంటుచేస్తే కొంతమందికి పనులైనా దొరుకుతాయి ఎక్స్‌పాండింగ్ ఎకానమీలో పెద్దగాబరా పడవలసిన అవసరంలేదు. అన్ని డిపార్టుమెంటులు చేస్తున్నట్లుగానే యిదికూడా వుంటుంది పెద్ద తలక్రిందులయ్యేది వుండదు. ఒకే ఒకరిని తీసుకుపోయి యిదంతా దోచిపెట్టే కార్యక్రమానికి స్వస్తిచెప్పి మేము చెప్పేది కొంచెం జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతూ ఇంతటితో సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె వెంకటరత్నం (ఉయ్యూరు).— అధ్యక్షా. ఆంధ్ర ప్రదేశ మైనింగు కార్పొరేషనువారి వ్యవహారానికి సంబంధించి అందులో కృష్ణాజిల్లాలో గండ్రాయి మైనింగు వారిని గురించి చెప్పాలంటే చాలా వున్నది. ఈ శాఖకు ఇద్దరుముగ్గురు మంత్రులు మారారు ఈ వ్యవహారం ప్రారంభించినతరువాత ఇద్దరు మంత్రులు మారారు ఈ హౌసులోనే ప్రప్రథమంగా నేనే దీనిని మూప్ చేశాను ఫ్లయింగ్ స్క్వాడ్ వారి పట్టుకున్నారు. ఒక్కొక్క లారీకి వేయవలసిన దానికంటే టన్ను,టన్నున్నర, రెండు టన్నులు కూడ అధికంగా వేసుకు వెళుతున్నారు. దీనిని ఫ్లయింగ్ స్క్వాడ్‌వారు పట్టుకొని తూకం వేసి కేసు పెట్టారు అనే విషయం ఆనాడు వున్న మంత్రిగారు లక్ష్మీనరసయ్యగారితో నేను చెప్పినప్పుడు అటువంటి కంప్లయింటువుంటే నాకు యివ్వండి అన్నారు, నిజంగా కంప్లయింటు యిచ్చాము, ఏమి కర్మమోగాని కంప్లయింటు యిచ్చినప్పటినుంచి ఆయన యీ వ్యవహారం తేల్చరు. ఆ ఆఫీసరును అక్కడే వుంచుతారు ఎందుకు వుంచుతారో అర్థంకావడంలేదు. తప్పువుంటే తప్పకుండా ఆ ఆఫీసరుమీద యాక్షను తీసుకోవాలి. ఈవేళ ఆయనను డిస్మిస్ చేయవలసిన అవసరాలుకూడ వున్నాయి రికార్డెడ్‌గా వున్నది. ఎస్టిమేట్స్ కమిటీవారు పంపించారు, ఇప్పుడు క్రొత్తగా మంత్రికాబోతున్న శానేటి వీరరాఘవులుగారు ఎస్టిమేట్సు కమిటీకి చేర్మనుగావుండి ఎంక్వయిరీచేసి, వ్రాసిన రికార్డుకూడ వుంది. ఈనాడు మనకు పుస్తకాలుకూడ యిచ్చారు యాక్షను తీసుకోవచ్చు. పబ్లిక్ సొత్తు దుర్వినియోగం అవుతోంది, కొంతమందికే హక్కుభుక్తాలున్న విషయంకాదు. ప్రభుత్వ ఫారెస్టులోవున్న ఐరన్ ఓర్ గురించి యింత అశ్రద్ధవుంటే యిక దీనిని గూర్చి ఏమి చెప్పాలి? మొట్టమొదట మైనింగు కార్పొరేషనువారే కాంట్రాక్టు తీసుకున్నాక సబ్‌కంట్రాక్టుకు అసలు యివ్వకూడదు. అది రూల్సుకు విరుద్ధం. అట్లాకాదంటారా ప్రభుత్వంవారికి చెప్పాలి. తీసుకున్నవారు తాము చేయవలసిందిపోయి యింకెవరికో యివ్వడంఎల్ల—సబ్ కాంట్రాక్టులు యిచ్చి, కుంభకోణాలు జరుగుతున్నాయి. ఎవరో కొంతమంది వేసుకుపోతున్నారనేదానిమీద హైకోర్టు తీర్పువుంది. హైకోర్టులో దావావేస్తే వారు కౌండర్సు పిలిచి ప్రతివారు పెట్టుకొనేట్లుగాచేసి లోయస్ట్ కౌండరు ఎవరు సప్లయిచేస్తారో వారికి యివ్వవలసిందని హైకోర్టు తీర్పులోవున్నది ఆ తీర్పుప్రకారం చేశారా అంటే లేదు. కార్పొరేషను ఉద్యోగులు, ఎవరో కొంతమంది కాంట్రాక్టరులు వారికి అనుకూలమైనవారు—కార్పొరేషను ఉద్యోగస్థులు ఆ కాంట్రాక్టరులు కలిసి పని చేస్తుంటే ప్రభుత్వం నిజంగా శ్రద్ధతీసుకోలేదు. కాంట్రాక్టరులు నాలుగుమంది కౌండర్సు పెట్టారు. ఆ నాలుగుమంది కంపెనీ అయ్యారు. కెఐ ఎస్ అనో ఏదో నాలుగు అక్షరాలలో నాలుగుపేర్లు వున్నాయి. వ్యాపారం చేసుకునేవారుచేసుకోవచ్చు. కాని ప్రతివారికి—కౌండర్సు పెట్టుకోడానికి అవకాశం యివ్వవలసిందిగా హైకోర్టు తీర్పు వుండగాకూడ ఈ నాలుగుమంది—అన్నిపేల కాంట్రాక్టు చేసినవారు, రోగడ యిన్ని సంవత్సరాలు ఐరన్ఓర్ కాంట్రాక్టుచేసిన మనుషులు పెట్టాలంటే—పెట్టారు. ఆ నాలుగుమందికలిసి ఒకేకంపెనీక్రింద పెట్టారు. అదినిజంగాకూడ అన్యాయం.

శిస్ప అనుసరించి చేయవలసిందకూడా వదలిపెట్టారు. మూడవది, కార్పరేషన్ వారు కొండర్లు పిలిచారు అందులో ఇంత పర్సంటేజికి పైనవస్తే incentive గా పెంటేజి ఇస్తామని వారు ఎక్కడా అనలేదు, అటువంటిదేదీ లేకుండా ప్రకటన చేశారు. దానిప్రకారం కొండరు పెట్టారు తరువాత జరిగిన కుంభకోణం ఫలితంగా వారికి పెంటేజి డబ్బు ఇచ్చారు. దానికి ఒక ఉదాహరణ చెబుతున్నాను. జియాలజీ డిపార్టుమెంటువారు సర్వేచేయడానికి వేశారు, అందులో 62% iron ore ఉందని వారు స్పష్టంగా చెప్పారు 63% iron ore ఉందని వారు ప్రకటన చేస్తే 62% వచ్చిన సందర్భంలో కూడా కార్పరేషన్ డైరెక్టర్లు డబ్బు ఇచ్చారు ఆయనను ఓమిచేయాలో మీరు ఆలోచించండి 63% వరకు iron ore ఉందని గవర్నమెంటు పబ్లికేషన్ అయిన తరువాత 62% వచ్చినపుడు కూడా పాయింటుకు అర్థరూపాయి చొప్పున రు. 1,63,488 లు ఇచ్చారు. ఎవరినొమ్ము అనుకున్నాడు? అయన ఏదో I. A. S. ఉద్యోగం చేస్తున్నాడు ఎగ్రిమెంటులో కళ్ళకు కనబడుతోంది. ఒకప్రక్క హైకోర్టు తీర్పు ఉన్నది. 63% ఉన్నదని సర్వే డిపార్టుమెంటువారు చేసిన ప్రకటన ఉన్నది. అటువంటప్పుడు 62% పైగా వచ్చిన దానికి ఆయన పాయింటుకు అర్థరూపాయి చొప్పున అదనంగా ఈ రూ 81 వేలు ఇచ్చారు గవర్నమెంటు డబ్బు ఎంత దుర్వినియోగం చేశారో చూడండి అని చెబుతున్నాను ఆయననే ఎందుకు ఉంచారు? ఆయనపై ఇంతవరకు ఇన్క్వయిరీచేసి కేసు పెట్టలేదు. నిజంగా విచారణ జరిపి కేసు పెడితే ఆయన ఉద్యోగంలోనుంచే పోవడమేకాదు, ఈలోకంలో కనబడడు. కార్పరేషనుయొక్క డబ్బు దుర్వినియోగం చేస్తున్నట్లు recorded గా ఉండగా ఆయననే జగ్గయ్యపేట సిమెంటు ఫ్యాక్టరీకి వేశారట. కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గొప్పగా చెప్పుకుంటున్నాడు సిమెంటు ఫ్యాక్టరీ జగ్గయ్యపేటకు వచ్చిందని. ఎక్కడవస్తే ఏమి తగలేసుకోను! డబ్బు దుర్వినియోగం చేసే మనిషి అతను అయినపుడు, కార్పరేషన్ మనష్టపెట్టే, గవర్నమెంటును నష్టపెట్టే ఆతనిపై నిజంగా enquiry చేయాలి కేసు పెట్టాలని అంటున్నాను. కేసు లేదంటారా—ఆయనకు పెద్ద బహుమానం ఇవ్వండి. జిల్లా కలెక్టరు, ఇంకాపైన ఏదైనా ఉంటే ఇవ్వండి, పబ్లిక్ అకౌంట్సు కమిటీకి విశ్వనాథంగారు చేర్మెన్గా ఉన్నప్పుడు గత సంవత్సరం ఆఖరురోజులలో పిలిచారు, ఆయన ఎగగొట్టాడు, రాదలచుకోలేదు. ఎన్నిసార్లు పిలిపించినా, డిపార్టుమెంటుద్వారా పిలిపించినా, ఆయనవచ్చి Public Accounts Committee ముందు మాట్లాడలేదు. ఆయనకు ధైర్యమే ఉంటే చేసినది right అయితే తప్పుకుండా వచ్చి చెప్పవలసింది. అటువంటి పనిచేసినా కార్పరేషన్ బాధ్యత ఆయనపైననే ఉంచారంటే దానిని తీసుకువెళ్ళి ఏగంగలో కలుపుదామని చేస్తున్నారో నాకుమాత్రం అర్థంకావడంలేదు Clear గా కేసు ఉంది Clear గా కళ్ళకు కనబడుతోంది దుర్వినియోగం చేశాడు. ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నది. ఆరిపోర్టును చాలామంది చూచేఉంటారు, చాలామంది చదివి ఉండరులే—లక్షలకు లక్షలు పంచుకున్నారని అవతల చెప్పుకుంటున్నారు. 20

లక్షలు పంచుకున్నారని చెప్పుకుంటున్నారు. 20 లక్షలు పంచుకున్నారో, ముప్పై లక్షలు పంచుకున్నారో చెప్పలేముకాని హెచ్చుగా పంపిణీలు చేసుకున్నారు వారికి వచ్చినందుకు సంతోషపడవచ్చు కాని బ్లాక్ డబ్బు దుర్వినియోగం చేసినపుడు గవర్నమెంటువారు ఆఖరుకు చెన్నారెడ్డిగారైనా ఏమైనా చేయండి, మీకు కేసు ఉన్నది, రికార్డు ఉన్నది. Flying squad పట్టుకున్న రికార్డు ఉన్నది. ఒక్కక్క లారీకి డబ్బు జరిమానా వేశారు, కోర్టులో పెట్టారు. ఇదంతా లెక్కవేస్తే పదిలక్షలవరకు కార్పొరేషన్‌కు నష్టం వచ్చిందని మనవిచేస్తూ ఈ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని చెన్నారెడ్డిగారు పట్టుబడితే డబ్బు తప్పకుండా వస్తుందని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం —అధ్యక్షా, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, వెంకటరత్నంగారు మాట్లాడిన తరువాత ఆ విషయాలు గురించి చెప్పను కాని మరొకటి మాత్రం మనవి చేస్తున్నాను. జరిగిన వ్యవహారం అంతా చూచిన తరువాత మైనింగ్ కార్పొరేషన్ అన్నదానిని dissolve చేస్తే బాగుంటుంది. అక్కడ జరిగే వ్యవహారాలు సరిగ్గా లేవని రుజువు అయినప్పటికీ వాటిని మార్చడానికి శక్తిలేనప్పుడు ఆ కార్పొరేషన్‌ను మానివేయాలి. అదిలేకపోవడం వల్ల మైనింగ్‌కు నష్టం వస్తుందని నేను అనుకోను. వారు చేసిన రిపోర్టులు చూస్తున్నాము, దానివల్ల ప్రత్యేకంగా రాజ్యానికి వచ్చిన లాభం కనిపించదు, విషయాలు మంత్రిగారికి తెలియక ఏమో, ఒకప్పుడు ఎస్టిమేట్సు కమిటీవారు తప్పుచేసారేమో అనే భ్రమపై ఒక informal conference పెట్టారు, Public Accounts committee chairman పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు, ఎస్టిమేట్సు కమిటీ ఛైర్మన్‌ను మరెవ్వరినో పిలిచారు, నేను కనిపిస్తే నన్ను కూడా రావాలి అన్నారు. నేనురాను, ఒకసారి రిపోర్టు ఇచ్చిన తరువాత మీరు చేసేమని మంచిదికాదు అన్నాను. అది చేసారు, అందులో రుజువై పోయింది. ఎస్టిమేట్సు కమిటీ రిపోర్టులో తప్పులేదు అనే సంగతి అక్కడే రుజువు అయినది చర్చ వచ్చింది కాబట్టి Public Accounts Committee proceedings అచ్చువేసి House కు ఇచ్చినట్లయితే, ఆ informal conference లో జరిగిన proceedings కూడా House ముందు పెట్టినట్లయితే బాగుంటుంది. Facts ఒకటే. మంత్రిగారికి తెలుసు, ఒక instance ఇది ఇంత నేపుగా చర్చ జరుగుతోంది. ఇదివరకు ఒక పర్యాయం గవర్నరు డిస్కషన్ సందర్భంలో వచ్చింది, ఆ విధంగా చలాయించగలిగిన వారిని గురించి బడ్జెటు సెషన్‌లో ఇక్కడ ఒక ప్రశ్న కూడా వచ్చింది. అప్పుడు ఈ సంగతి వచ్చింది, గండరాయి అందరికి పట్టుకున్నది. అప్పుడే వచ్చినది, మీరు ఏమి చేయదలచుకున్నారని, ఎస్టిమేటు కమిటీ mismanagement జరుగుతున్నట్లు చెబుతోంది, అప్పుడున్న ఉద్యోగులనే ఉంచుతున్నారా అంటే రిపోర్టు consideration లో ఉన్నది అన్నారు, నిజమే అనుకున్నాము. ఇక్కడ ఈమాట విన్నతరువాత సెక్రటరీగారి గదిలోనికి వెళ్లాము, అక్కడ గెజెటు కాపీ కనిపించింది, ఇక్కడ జవాబు చెప్పక పూర్వమే వారికి మరొక రెండు సంవత్స

చాలు అందులో continue చేస్తున్నట్లు ఆర్డరు పాస్ చేశారు. ఈ మోస్తారుగా చేస్తుంది. మనం start చేసిన కార్పొరేషన్లమీద మనకు, ఏ విధమైన కంట్రోలు లేని నిర్ణయం అయిపోతోంది, ఇక్కడ సెక్రటరిగా వుంటే మిగిష్టరుకు పూచీ అనాడు, ఇక్కడినుంచి అపీలు గుమ్మంలోనికి వెడతాడు, కార్పొరేషన్‌లో కూర్చున్నాను—ఆటోనమస్ అంటాడు, అయినే నేనునాకు responsible కాదు అంటాడు కార్పొరేషన్ విషయమై ప్రశ్నలు వచ్చినప్పుడు convenient గా వుండే జవాబులు చెబుతారు Inconvenient గా వుంటే ఆటోనమస్ కార్పొరేషన్ అంటారు వీటి తాల్లూకు Memorandum, Articles of Association నేను చదివాను, ఇదే సందర్భంలో Industrial Developement corporation నిబంధనలుకూడా వస్తుంది, దానికి సంబంధించి కూడా చదివాను, అందులో ఆటోనమస్ అనే term ఎక్కడలేదు, అంతేకాక అందులోను ఇందులోను కూడా రెండు క్లాజులున్నాయి రెండు చోట్లకూడా, వారు చేసిన తీర్మానాన్ని రద్దు చేయడానికి గవర్నమెంటు హక్కు ఉంచుకున్నారు మేజర్ పాలసీల విషయమై వారిని consult చేయాలని వ్రాసుకున్నారు, మరొక రిజర్వేషన్—ఏదైనా అనుమానం ఉంటే అపుడల చేయడానికి హక్కు ఉంచుకున్నారు అన్నీ ఉంచుకొని కూడా ఒక మాయలో పడ్డారు, మనం—అక్కడ ఈ మోస్తరుగా జరుగుతోంది, ఎందుకిట్లా జరిగింది అని అడిగితే ఆటోనమస్ అంటారు ఆటోనమస్ కాదు; మెమురాండం చదువుకోలేదు, ఒకసారి ఆ మెమొరాండాను Article of Association నుbyelawsఒక్కసారిచదవండిఅని ఆర్థికమంత్రిగారికిసూచిస్తున్నాను, చదివితే గవర్నమెంటు డిపార్టుమెంటుమీద ఎంత కంట్రోలు ఉన్నదో అంతే కంట్రోలు దానిపైకూడా ఉందని తెలుస్తుంది, ఒకటే difference, ఇక్కడ files regularగా వస్తాయి, అక్కడ నుంచి files regular గా రావు, ఎవరైనా దృష్టికితెస్తే మేజర్ పాలసీలపై తప్పకుండామీరు action తీసుకునేందుకు అధికారం మిగిలిఉంది, అయినప్పటికి మీరుచేయలేదు, దానిభావం-మనయొక్క legislative sectorలో నుంచి కొంతవరకు autonomous, bodies corporation అనే పేరుమ తప్పించడానికి ఒక device deliberate గా design చేసి ఇండియా మొత్తంలో ఇటువంటివి ఏర్పాటుచేస్తున్నారు, అటువంటి spiderlsweb లో మన గవర్నమెంటు ఉన్నది, ఇటువంటి కార్పొరేషన్లుచేస్తే తొందరగా పనిచేస్తారని చెబుతూంటారు, తొందరగా వారు ఏమిచేస్తున్నారు? ఇలాంటిపనే తొందరగా చేసేపనులు గండరాయి పనులు చేస్తున్నారు. తొందరగా చేసుకుంటారు వారిలోవారు, ఇక్కడికివస్తే ఆటోనమస్ అంటారు. మరొక కార్పొరేషన్ ఉంది. మనకు సంబంధంలేని దానికి రెండు కోట్లు గ్యారంటీ అడిగారు అది ఏమీ share capital కి అట్టే లేనటువంటి చిన్న కంపెనీ అడిగితే వెంటనే రికమెండ్ చేశారు, అంతే-తొందర తొందరగా—ఆటోనమస్ కదండీ. ఈకార్పొరేటరీలే అందులో ఉంటారు. ఒకరో యిద్దరో non-officials ఉంటారు. వెంటనే శాంక్షన్ చేశారు, అక్కడ యిక్కడ పెద్ద విమర్శ జరుగుతూఉంది, గ్యారంటీ

అనుగుతున్న కంపెనీ విషయంలో గవర్నమెంటువచ్చి మనకు సంబంధంలేని విషయాలలో అడుగుతున్నారు కాబట్టి యివ్వవలచుకోలేదని లక్ష్మీగారు వ్రాశారు. behaviour ఎలా ఉందో చెప్పడంకోసం చెప్పాను. గండరాయి కేసులో చూడండి మామూలు మనిషి అయితే tripping అంటారు, sharp practice అంటారు Sharp practice లాంటిది యిందులో జరిగింది మన వాళ్లు చెప్పారు. కాంట్రాక్టు రైజింగ్ కోసమని ఒక క్లాజు వ్రాశారు Specific గా వ్రాశారు, incentive wastage యివ్వవలచుకోలేదని వ్రాశారు. A draft agreement is in the office for inspection అని వ్రాశారు. ఎవరైనా పెద్ద మనుష్యులను శాసనసభలో ఉన్నవారిని అడుగుతున్నాను, దీనికి వ్యతిరేకమైన draft agreement నమూనా ఉంటుందని చూపిస్తారా? wastage changes యివ్వవలచుకోలేదనే క్లాజు ఉంది Draft agreement is in the office for perusal అంటే అందులో wastage యిచ్చే క్లాజు ఉంటుందని ఎవరైనా అనుకోగలరా? అక్కడ జరిగింది sharp practice మొట్టమొదట ఎస్టిమేట్సు కమిటీముందు ప్రశ్నవచ్చింది Draft agreement ను produce చేయడం మానేశారు గట్టిగా వ్రాస్తే మేల్కున్నారు. మనకు ఎందుకని last moment లో పంపించారు. అప్పుడున్న ఎస్టిమేట్సు కమిటి చైర్మన్ "It is too late now. I cannot rely upon this document" అని endorsment వ్రాశారు అవన్నీ వారి చేతుల్లో ఉంచుకొని మినిస్టరుగారికి Office note ఏమి వ్రాశారంటే "The Estimates Committee did not take in account all the documents which we gave them Therefore a wrong conclusion has come" అని వ్రాశారు ఇది ఏమయినా న్యాయంగా ఉందా, వారు వ్రాసేటటువంటి పద్ధతి, ఇక్కడి డిపార్టుమెంటువారు అలా వ్రాశారు కార్పొరేషనువారు యిచ్చిన information మీద వ్రాశారు, ఈ విధముగా దీనికి sharp practice అంటారు మామూలు భాషలో అయితే, రెండు పర్యాయములు మినిస్టరునుకూడా mislead చేయడానికిచూశారు, ఆయన నిజమే అనుకున్నారు అంతా చూసిన తరువాత యిదికాదు యిటువంటిది జరుగలేదు ఎస్టిమేట్సుకమిటీ conclusion meriతమైన ఆ conclusion తో agree కావడమో మానడమో అనేది తప్ప యిటువంటి practice చేస్తుంటే corporation లో ఏమి జరుగుతుందో ఎలా తెలుస్తుంది? కార్పొరేషను మీద కంట్రోలు పోతున్నది. డబ్బు యిస్తున్నాం కొంత గ్యారంటీ క్రింద కొంత cash capital క్రింద కూడా యిస్తున్నాం. వీటిమీద కంట్రోలు అంతా తప్పి పోతున్నది. ఆఫీసరు మీద మొహమాటం ఉంటుంది. పెద్ద ఆఫీసర్సును "మవ్వు తప్పు చేశావు" అని ఎరుగుండా ఎలా అనగలం 'అత్తగారూ నీ కన్ను లొట్ట' అని చెప్పగలమా అందుచేత difficult position లో వుడ్డాము. మైనింగు కార్పొరేషనులో జరిగినటువంటి ఉదంతం అంతా చూసుకుని, యిక్కడ చర్చలు కూడా జరిగి, సంవత్సరమున్నర అయింది ఎస్టిమేట్సు కమిటీ రిపోర్టు present చేసి, అప్పటినుంచి యిక్కడికి వస్తూనే ఉన్నది. ఇప్పటికే కొంతవరకు యిలాంటి పనులు జరుగుతున్నప్పుడు

Finance Minister గారు ఒకటి అనవచ్చు. "ఒకచోట జరిగితే కార్పొరేషను close చేయడమేనా?" అనవచ్చు, అలా జరగడానికి అవకాశం ఉండే సంస్థలను మనం ఉంచుకోడదు. ఎప్పుడైతే public funds ను deal చేసేదానిలో మన కంట్రోలు తప్పిపోయి ఆటోనమీ అనే నెపంపైన మన ఆఫీసర్సే మనకు సరిగ్గా కాగితాలు, భోగట్టా చెప్పని పరిస్థితులు అవకాశాలు వారికి మనం కల్పించే సంస్థ మనం ఏర్పాటు చేయడం పొరపాటు. దేశంలో అంతటిలో ఉంటున్నాయి ప్రతిచోట యిది వస్తున్నది పీటిని ఎలా deal చేయడం. ఇంగ్లండులో మొట్ట మొదట ఆరంభిస్తే—మనం ప్రతీదీ ఇంగ్లండునుంచి కాపీచేస్తున్నాం కాబట్టి చెబుతున్నాను—ఆరు సంవత్సరాలు ఏడెనిమిది కమిటీలు వేసుకోవలసి వచ్చింది ఎక్కడయినా మానవ స్వభావం ఒకటే సద్వినియోగం చేసుకుందాం, సద్వినియోగం చేసుకుందాం అని ఉంటుంది వారూ ఆ భాధలోనే ఉన్నారు ఢిల్లీలోనూ అదే బాధ. ఆంధ్ర ప్రదేశ్‌కి వచ్చేసరికి ఎదురుగుండా కనిపిస్తున్నది ఇష్టం వచ్చినట్లు డబ్బు ఎవరికి యిస్తున్నారో తెలియదు. ఒక స్టేజీలో ఎంతవరకు briefing వచ్చిందంటే మేము Finance Corporation అప్పులు ఎవరు పుచ్చుకొంటున్నారో చెప్పండి అంటే తమకు జ్ఞాపకం ఉండే ఉంటుంది ఒడ్డెటు నెపనులో, అప్పులు పుచ్చుకున్నవారి పేర్లు చెప్పడానికి పీలవుతుందా అని Finance Minister గారి mind లో ఒక confusion create చేశారు ఇందులో తప్పు ఏమీ కనిపించ లేదు. కాని ఒక విధమైన confusion create చేశారు —అప్పు యిస్తే పేర్లు చెప్పవచ్చునా అని. చేసేపని అంతా ఏమిటి? చీటి వ్యవహారమా? అందుచేత అనలు యిక్కడ జరుగుతున్నటువంటి వ్యవహారాలనుబట్టి యిదంతాకూడా పునరాలోచించుకోవాలి మిగిలిన విషయాలుకూడా యిష్టంవచ్చిన కంపెనీకి యిస్తున్నారు. మరొక కార్పొరేషను ఉంది Under-write చేస్తున్నారు. ఎందుకు under-write చేస్తున్నారు? Memorandum లో ఉంది కనుక. Memorandum లో ఎందుకు ఉంది మేము వ్రాశాము కాబట్టి ఎందుకు వ్రాశాము? ఇది banking వారు చేసుకోవలసిన పని లే shares brokers ఉంటే వారు చేసుకోవలసిన పని మనం under-write చేస్తున్నాము. మార్కెట్టులో డబ్బుదొరక్క వారువస్తే మనం ఎందుకు under-write చేయాలి? ఆమాత్రం ఆలోచించ కూడాదా? ఎన్ని కంపెనీలకు under-write చేశారు? చేస్తే దానికి మార్కెట్టులో share capital ఎంతమందినుంచి వసూలు చేయగలిగారు. Government under-write చేస్తున్నారనే credit ఉపయోగించుకుని ఎంతమంది వసూలు చేయగలిగారు రెండు మూడు కంపెనీలు తప్ప మిగిలినవారు చేసుకోలేదు. ఎక్కడా వారికి చోటులేని, ఎక్కడా capitalise చేయలేని వారిని under-write చేస్తే వీడాది అయిపోయిన తరువాత వారి accounts audit అయితే తిరిగి ఒకటిన్నర సంవత్సరాలైన తరువాత యిక్కడ వచ్చిన తరువాత అడిగితే ఇంగ్లీషులో అంటారు after the horse is stolen అని ఈ వ్యవహారాలన్నీ యిక్కడికి ఎస్తున్నాయి. ఈ back-ground ఆలోచించుకుని మనం ఎంత ఎవరు కార్పొరేషను ఉంచుకోవాలి, అని Finance Minister గారు చూడాలి.

ఈ ప్రత్యేకమైన వ్యవహారం తీసుకువచ్చారు కాబట్టి దీనికి మళ్లా మనస్సులో ఏమీ అనుకోకపోతే యింతమంది open గా చెబుతూఉంటే అసలు ఎవరి మీద అయితే విమర్శచేస్తున్నారో వారు అక్కడ ఉండడం కూడా మంచిదికాదు, వారికే మంచిదికాదు అందుచేత అందులోంచి తప్పించి honourable position లో తీసుకు వస్తారని నేను ఆశిస్తున్నాను.

(శ్రీ ఎల్. లక్ష్మణదాసు.—అధ్యక్షా, మైనింగు కార్పొరేషను విషయం వచ్చేసరికి నేనుకూడా ఎస్టిమేట్సు కమిటీలో ఉండడం తటస్థించింది. మిత్రులందరూ ఆ details అన్నీ చెప్పేశారు కాబట్టి చెప్పవలసిన పనిలేదు. ఒక విషయం మాత్రం మనవిచేస్తున్నాను. ఈ మైనింగు కార్పొరేషనులో ఉన్న డైరెక్టర్సు రాష్ట్రంలో గవర్నమెంటులో ఉన్న పెద్ద శక్రటరీలు పెద్దవారు కనిపిస్తున్నారు నష్టం గురించి బాధపడటంలేదు. పెద్ద పెద్ద శక్రటరీలు అంతా కూర్చున్నారు మైనింగు కార్పొరేషనులో. అందులో జరిగిన irregularities గురించి చర్చించుకున్నప్పుడు ఇవి public sector లో useless ఏమో అనిపించింది వాటిని బాగుచేయాలనుకొన్న సమయంలో అటువంటి పెద్ద ఆఫీసర్సు అక్కడ కూర్చుని సమర్థించడానికి వచ్చారంటే ఏమి ముందుకు పోగలం. అందుచేత ఉద్యోగస్థులు పెద్దపెద్ద I A S., I C S Officers ఒక సవాలుగా తీసుకోవలసిన బాధ్యత వుందని మనవి చేస్తున్నాను. వెంకటేశ్వర్లుగారు చెప్పారు. ఒక విషయంలోనే బాధ అనిపించింది. Weighing machines గురించి ఇక్కడ నుంచి లారీలమీద వెళ్ళిపోతారు, మధ్యలో దించేస్తే ఎంత నష్టం. ఇవి అక్కడ ఉన్న వ్యవహారాలు. అందుచేత మనకు పెద్ద దెబ్బ ఎక్కడ వస్తుంది అంటే ఎక్కడైతే పబ్లికు సెక్టరులో మన ఉద్యోగస్థులు business side వ్యవహారం సాగిస్తున్నారో అక్కడ failures వస్తున్నాయి. అందుచేత (శ్రీ చెన్నారెడ్డి గారిని ముఖ్యంగా ప్రార్థించేది వారు ఎంత గొప్పవారైనా వారిమీద action తీసుకోవాలని కోరుతున్నాను. (శ్రీ విశ్వనాథంగారు వారిని తొలగించాలని అంటున్నారు తొలగించడంవల్ల ప్రయోజనం లేదని నా వుద్దేశం. వారు పెద్ద వారైనా action తీసుకొంటే రేపుప్రొద్దున్న ఎవరైనా business చేస్తున్నా వ్యవహారాలు సాగిస్తున్నా గుణపారంగా వుంటుంది. కార్పొరేషన్లకు కంపెనీలకు అప్పులు యిచ్చేవి చాలా వున్నాయి. మేము అందరం కూర్చున్నప్పుడు కొన్ని కొన్ని వ్యవహారాలు చూస్తుంటే చాలా బాధ అనిపిస్తున్నది. మొన్న ఒక మిత్రుడు వచ్చి చెప్పాడు. రైతులదగ్గరనుంచి డబ్బు రావలసినప్పుడు వర్షాకాలంలో ఏమీ దొరక్కపోతే పశువులను తోలుకుపోయారట. 500 రూపాయలు లేక 200 రూపాయలు బాకీవుంటే అతడు ఎక్కడికి పోతాడు. భూమి ఉంది, మనిషి ఉన్నాడు. ఎటూపోడు. కొన్ని లక్షల రూపాయలు అప్పు యిస్తున్నాము. వారు ఎగ్గొట్టి ఉపయోగిస్తారు.

తప్పించుకొంటున్నారు, వారిని పట్టుకోలేకుండా వున్నాము మన ఇన్‌కమ్ విషయంలో కాని, లీకేజ్ విషయంలో కాని గట్టి చర్యలు తీసుకోవాలి కొన్నాళ్లు చెన్నా రెడ్డిగారు చైర్‌మన్‌గా పనిచేశారు. కమిటీలో అన్ని పార్టీలవారు ఏక గ్రీవంగా పాస్ చేసిన రిపోర్టును అమలు పెట్టటానికి పూనుకొంటే ఈ తప్పులు జరుగకుండా వుంటాయని మనవిచేస్తున్నాను. ఫుడ్ కంట్రోల్ విషయం వచ్చి నప్పుడు రాజగోపాలచారిగారు ఉద్యోగులను పిలిచి ఫుడ్ కంట్రోల్ తీసేద్దాం అంటే వారు వద్దన్నారు. మీరు వద్దన్నా నేను తీసేస్తున్నానని చెప్పి వారుతీసేసి సక్సెస్‌ఫుల్ చేశారు సక్సెస్‌ఫుల్‌చేసి ఆఫీసర్లను పిలిచి మీరు ఫెయిల్ అయ్యారు కాబట్టి మా మాట వినండి అని చెప్పారు. నేను చెన్నా రెడ్డిగారికి చెబుతున్నాను. ఉద్యోగులను పిలచి మీరు ఫెయిల్ అయ్యారు కాబట్టి మీరు తప్పుకోండి అని చెప్పండి. వారిని తొలగించి జ్యూనియర్స్‌ను వేయండి విశ్వనాధంగారు చెప్పి నట్లు ఇక్కడి డైరెక్టరు అక్కడ సెక్రటరి. ఎవరిమీద ఎవరు యాక్షన్ తీసు కోరు. పెద్ద పెద్ద సెక్రటరీస్, సీనియర్ మోస్ట్ సెక్రటరీస్‌పై యాక్షన్ తీసు కోవటం కష్టం వారిని తొలగించి జ్యూనియర్స్‌ను వేయండి లేకపోతే నాన్ అఫీషియల్స్ లేరా? ప్రభుత్వ డబ్బుతో చెలగాటం ఆడుతున్నవారి విషయంలో జాగ్రత్తగా వుండాలి. కొందరు నాన్ అఫిషియల్స్‌ను కూడా వేయండి. ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా వుండేటట్లుగా మైనింగ్ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసేటట్లుగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు —అధ్యక్షా, కార్పొరేషన్ సంత ఒక బెడద అవు తున్నది. దీని పేరు మైనింగ్ కార్పొరేషన్ అన్నారు ఏది మయిన్ చేస్తుందో అర్థం కావటంలేదు. ఏది చేసినా, ఏది చేయకపోయినా it mines our prestige; it mines our health; it mines our money; it mines our wealth; so it must be mined and it must be blown up in no time, అంతే తప్ప దీనికి మరో మార్గం లేదు. అటువంటి అవకాశం డైరెక్టర్లకు కల్పించారు. అనలు మన బంగారం మంచిది అయితే మరొకరిని అననక్కరలేదు. ఇంతకు మనలను పరిపాలించేది కాంగ్రెసు పార్టీ అయినా సంతోషమే. కమ్యూనిస్టు పార్టీ అయినా సంతోషమే. కాని ఇంతకు ఈ పరిపాలన చూస్తుంటె పరిపాలించేది ఏ పార్టీయో అర్థం కాకుండా వుంది అఖిల భారత కాంగ్రెసు తరపున పార్ల మెంటులో వున్న సబ్ కమిటి ఇటువంటి సంస్థలలో, స్టేట్ అండర్ టేకింగ్స్‌లో పెద్ద పెద్ద మొనగాళ్లను, ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లను, కొమ్ములు తిరిగిన వారిని, గవర్నమెంటు సెక్రటరీస్‌ను వేయనక్కరలేదని ఎన్నోసార్లు చెప్పింది, గవర్న మెంటు అండర్ టేకింగ్స్‌మీద సూపర్ వైజ్ చేయవలసినదని పార్లమెంటులో కాంగ్రెసు ప్రభుత్వం సబ్ కమిటి వేసింది, ఆ కమిటి చెప్పిన విషయాలు, వారు గోతులు త్రవ్వుతున్నారు, దేశానికి ఎంతో నష్టం వస్తోంది అని వారు చెబుతుంటే న్ని సంవత్సరాలు గడిచినా, ఎన్ని కాంగ్రెసు మీటింగ్స్ పెట్టుకొన్నా అమలు రుపకపోతే ఏపార్టీ పరిపాలన చేస్తున్నదని అనుకోవాలి? ఇప్పటికైనా దృష్టికి వచ్చిన తరువాత, రగడను తొలగించటానికి కార్పొరేషన్‌ను తీసివేయటం చాలా

మంచివిషయం. అలాకాక వుండాలి అనుకుంటే ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లు అనవసరం; అని ఎస్టిమేట్స్ కమిటి చెప్పి సంవత్సరం, రెండు సంవత్సరాలు అయింది. దానిలో ఇండస్ట్రీస్ సెక్రటరిని వుంచవద్దని, పెద్ద పెద్దవారిని డైరెక్టర్లుగా పెట్ట వద్దని చెప్పటం జరిగింది ఒక ప్రక్క ప్రభుత్వ ఎడ్మినిస్ట్రేషన్ పని చూడవలసి వుంది. మరో ప్రక్క కార్పొరేషన్ పని చూడవలసి వస్తున్నది. వీరు కూచిపూడి భాగవతుల మాదిరి ఒక ప్రక్క పార్వతి లాగా, మరో ప్రక్క శివుడులాగా పని చేయలేరు కాబట్టి దీనినుండి తొలగించండి అని ఎస్టిమేట్స్ కమిటి చెప్పినదానిని ఇంతవరకు ఖాతరు చేస్తున్నారా అంటే లేదు. శ్రద్ధలేదు, వీటి లక్ష్యాలు తీసుకొన్నట్లు కూడాలేదు కంట్రాక్టర్లకు అనవసరంగా లక్షా అరవై వేల రూపాయలు పేమెంట్ జరిగింది అది తప్పకుండా వసూలు చేయాలని చెప్పినా అది వసూలు చేయలేదు. కంట్రాక్టర్ వ్యవహారం అక్కడ కూలీలకు ప్రయోజనకరంగా వుండటంలేదు, కనీసం వారికి నీటి సదుపాయం కూడా కల్గించటంలేదు, వైద్య సదుపాయం కల్గించటంలేదు. ఆదివారాలుకూడా పని చేయిస్తున్నారు, చట్టాన్ని సరిగా అమలుచేయటంలేదు, చట్టాన్ని గౌరవించటంలేదు అని ఎస్టిమేట్స్ కమిటిలోవారు చెప్పారు. అది ఎక్కడా అమలు జరగటంలేదు. ఇప్పటికైనా సరిదిద్దారా? పైన ఈ హేమాహేమీలు, ఈ మహానుభావులు వుంటే మళ్లీ ఇవన్నీ జరుగుతున్నాయని చెప్పక తప్పదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ వ్యవహారాలు దీక్షతో సాగించవలసివుంది. పైన అనుభవాలు దృష్టిలో పెట్టుకొంటే అసలు కార్పొరేషన్ లేకుండా చేయటం మంచిది. ఒక వేల నష్టపడినా ఫరవాలేదు, ఇంత నష్టం రాదు. ఇంత దొంగ దోపిడి వుండదు. కనుక కార్పొరేషన్‌ను రద్దుచేయటం ప్రథమ కర్తవ్యం. వుండాలనే అభిప్రాయం వుండవచ్చు. కంట్రాక్టర్లగురించి కాకాని వెంకటరత్నంగారు ఎంతో బాధపడ్డారు. వారి రోదనం అరణ్యరోదనం తప్ప మరొకటి కాదు. కంట్రాక్టర్లు ఎవరో కాకాని వెంకటరత్నంగారికి తెలియదా? ఎంతమంది కాంగ్రెసువారు దానిలో ఉన్నారు? డబ్బు విషయంలో, లారీలు, కంట్రాక్టులు బ్రేక్ చేయటం; హైకోర్టును ధిక్కరించటం ఎవరు చేస్తున్నారు? ఆ పెద్ద మనుష్యుల చరిత్ర మీరు తెలుసుకోండి. మహామహా కాంగ్రెసువారు దానిలో వున్నారు. అందుకే కాస్త ముందూవెనుకా ఆలోచిస్తున్నారు కాని మరొకరు అయితే గట్టి చర్యతీసుకొనేవారు. ఇది ప్రజాధనం కనుక ఇప్పటికైనా గట్టిచర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను. కార్పొరేషన్ వుండే పక్షంలో ఈ స్టాఫ్‌ను తీసివేయవలసింది. వాన్ అఫిషియల్స్‌ను పెట్టుకోండి. నాన్ అఫిషియల్స్ అంటే ఎవిసిడి తెలియనివారు వద్దు. పైన్స్‌లో అనుభవం వున్నవారిని, వ్యవహారాల్లో అనుభవం వున్నవారిని, కామర్స్‌లో అనుభవం వున్నవారిని తీసుకోండి. అటువంటి ఉద్దేశమే లేకపోతే కార్పొరేషన్ వుండవలసిన అవసరంలేదు ఎగ్జిస్టెన్స్‌కు సబబు కన్పించదు. గుండ్రాతి విషయంలో మన నెత్తిన గుండ్రాతిని పెట్టటం జరుగుతున్నది. మయినింగ్ కథ ఒకప్రక్క వారికి లాభం సంపాదించే గుండ్రాతి కథ, మన ప్రజల ఎడ్డి గుండ్రాతి కథగా తయారైనది. గౌరవసభ్యులు చాలామంది చెప్పారు కనుక ఈ మర్యాది

ఈ పోర్టుపోలియో తీసుకొన్న చెన్నారెడ్డిగారు గట్టి పట్టుదలతో ఈ లూప్‌హోల్స్ నర్ది ఈ ఉద్యోగులను తీసివేయాలి. ఇటువంటి మహానుభావులకు స్వస్తి చెప్పటం చాలా అవసరం. లక్షలకొలది ప్రజల డబ్బుపోయింది కనుక మంత్రిగారు తీవ్రంగా ఆలోచించి గట్టి చర్యలు తీసుకొంటారని నమ్ముతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య—అధ్యక్షా, చాలామంది మిత్రులు మాట్లాడారు కనుక నేను ఎక్కువ విషయాలు చెప్పదలచుకోలేదు కార్పొరేషన్స్‌కు సంబంధించిన రిపోర్టులు మామూలు పెడతారు ఎస్టిమేట్స్ కమిటికి పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటికి స్క్రూటినీ క్రిందకు వస్తాయి. అవి చేసిన స్క్రూటినీని మళ్లీ శాసన సభ చర్చించాలని నా కోరిక కాదు. కాని గవర్నమెంటును ఫలానా పని చేయండని కోరినప్పుడు, గవర్నమెంటు ఆ పని చేయనప్పుడు గవర్నమెంటు బాధ్యత ఎక్కువగా వుంది కాబట్టి మళ్ళీ శాసనసభా దృష్టికి తీసుకు రావటం మా ఉద్దేశం. మయినింగ్ సెక్షన్ డిస్కస్ చేస్తున్నాము దానికి సంబంధించింది మొత్తం విచారణ చేయండని అన్నారు. తమరు చూసేవుంటారు. కమిటి రికమెండేషన్‌లో ఇలావుంది

The Committee is therefore constrained to recommend to the Government to institute immediately an enquiry into the allegations contained in the complaints and the irregularities and unusual concessions given to the contractor by the Corporation The Committee feels that this enquiry might be entrusted to an officer independent of the Corporation."

ఈ Independent of the Corporation అన్నప్పుడు దానిలో ఒక చిక్కువుంది. Independent of the Corporation అంటే corporation క్రింద కాకుండా అని Secretary corporation క్రింద లేదు, అసెంబ్లీ క్రింద లేదు, గవర్నమెంటు క్రింద వున్నాడు, ఆయనగారిని enquiry చేయమంటే రెండు విధాల జవాబు చెప్పగలడు, పూర్వము అర్ధనారీశ్వరి వేషాలు చూశాము, ఒక నిమిషము పార్వతీ అవుతుంది. ఒక నిమిషము శివుడు అవుతాడు పార్వతి శివుడు కలిసి నటువంటి నృత్యము రెండు చోట్ల ఆయనే చేస్తాడు-అక్కడ దీనిలో కూర్చుని కాగితాలు యివ్వడానికి వీలులేదంటాడు ఇక్కడ concurrence ఒప్పుకుంటూ వంటాడు. ఇలాంటి ఉదహరణలు చెబుతాను. Andhra Pradesh Industrial corporation అప్పులు ఎవరికి యిచ్చారంటే అప్పులు ఎవరికిచ్చాము చెప్పడానికి వీలు లేదన్నారు. ఎందువల్ల అంటే, దానికి గవర్నమెంటు జవాబు ఏమో మేము వారితో concur అయి పోతున్నామన్నారు. Corporation పద్దై తే చెబుతుందో దానిలో గవర్నమెంటు కంకర్ అయిపోతే గండ్రయిలో ఇనుప ముక్కలు పోతు వున్నాయి.ఇక్కడ కంకర్ ముక్కలు పోతాయి ఇంకెవరికి చెప్పుకోవాలో అర్థము కాదు, దానికి ఎవరు ultimate గా? మనము ఉదయము నుంచి చర్చ చేశాము. Absolute authority Sovereign body Assembly ది అని. అసెంబ్లీకి కాగితాలు యివ్వలేని పరిస్థితివస్తే యీ అసెంబ్లీయొక్క అధికారము ఏమిటి? వారు చేయ

గలగిన పనులు ఏమిటీ ? నాకు చాలా అనుమానాలు వస్తున్నాయి. మేము కమిటీలో కూడా చెప్పడము జరిగింది. దానిలో The Committee desired that the details of the offers received by the Corporation for collaboration with the Corporation in the promotion of the integrated glass project and the reasons that weighed with the Corporation in its choice may be furnished tothem The Managing Director of the Andhra Pradesh Industrial Development Corporation informed the Estimates Committee at that time that this information would be furnished later. (This is from D. O. letter dated 6-2-1965 from the Deputy Secretary to Government, Industries Department addressed to the Secretary, Legislature) It was felt that such information was always regarded as confidential and it would not therefore be proper for the Corporation to disclose it to the Estimates Committee, The Managing Director has been authorized to communicate the decision of the Board of Directors to the Government. The Government concur with the view of the Board of Directors of the Andhra Pradesh Industrial Development Corporation that such details of commercial offers received by the Corporation and the merits of the parties selected by the Corporation cannot be disclosed either in the interest of the Corporation or in the public interest. అని ఉంది రెండు సమస్యలు—ఇందాక విశ్వనాథముగారు చెప్పినట్లు ఎవరెవరికి అప్పులు యిచ్చారో చెప్పమంటే వీలులేదన్నారు-ఈ corporation కు వచ్చేసరికి ఎవరెవరు offer చేశారంటే అది చెప్పడానికి వీలు లేదన్నారు-లక్ష్మణదాసుగారు clear గా చెప్పారు—వీరికి యిచ్చే డబ్బుమాత్రము, ఎవరెవరిదగ్గర వసూలు చేయాలో శాసనసభకు అధికారము వుంది. అదిమాత్రము వీరిదగ్గరనుండి sanction పొందుతారు. అందువల్ల మొత్తం corporations లో జరుగుతున్న వ్యవహారమేమీ satisfactory గా లేదు. Administrative Heads కు అప్పజెప్పుతున్నాము. Secretary అంటే ఒకవిధంగా చాలా భయంకరమైన స్థితిలో వున్నామేమో అనిపిస్తుంది. కార్పొరేషన్స్ పెడుదామా, Non-officials ను పెడుదామా ? Non officials ను పెడుదామా వారిమీద checking కొరకు. Secretaries ను పెడుదామా ? Secretaries Committee Members గా వుంటారు, వారికి అట్టే శ్రద్ధ వుండదు. లేకపోతే ఎవరైన effective non-official వుండాలా ? చెన్నా రెడ్డి గారికి జ్ఞాపకము వుంది—ఎక్కోజేగారిని ఒక Industrial దానిలో గవర్నమెంటు member గా appoint చేస్తే, డబ్బు అంతా పోతుంది నన్ను ఏమి చేయమంటారు కాస్త సలహా యివ్వమని గవర్నమెంటుకు వ్రాస్తే. సలహా ఎందుకు అవ్వారు. వారు ఉత్తరము వ్రాస్తే దానిని చివరకు Estimates Committee కి తీసుకు రాబడింది. మనతరపున ప్రతినిధులను పంపిస్తే సెక్రటరీలు శ్రోక్యము తీసుకోవడము లేదు. ఎవరైన శ్రద్ధకలిగిన Member శ్రోక్యము తీసుకుంటే ఒప్పుకోరు. మొత్తము డబ్బు ఎవరికి ఖర్చు అయిపోయిందో జవాబు చెప్పరు-ఎవరికి యిచ్చారో చెప్పరు-ఎవరి offer వస్తే ఎవరికి యిచ్చారో చెప్పరు-ఏమి చేయాలని అడిగితే ఖాదీబోర్డును చూపిస్తారు-దాని డబ్బు అంతా పోయింది. ఇప్పుడు clean slate గా మనము

తయారయ్యాము-మాకు సమస్య వచ్చింది-నిన్నకూడా యీసమస్యను ఎదుర్కొన్నాము-అందువల్ల thinking అంతా వుంది-అక్కడ జరిగిన చర్చమీద loud thinking ను మనవి చేసుకొంటున్నాను యింకొకదారి లేక. Non-officials కు యిచ్చామంటే Accounts సరిగా వుండవు, ప్రభుత్వము అడుగదు. Non-official interested-man వెళ్ళి దానిగురించి అడిగితే ఆయనకు సలహా యివ్వరు. గవర్నమెంటు సెక్రటరీలను-I C.S -వెద్దవారు వున్నారు-పంపిస్తామంటే వారికి దానిలో interest వుండదు. డబ్బు పోయిందంటే కాదనేవారెవరు? మన Industrial process పైన Legislature కు వున్న control స్థితి ఏదారి పట్టిపోతోందని నేను అడుగుతున్నాను. Legislature Control, Public Sector మీద వుంది. Private Sector ను మనము ముట్టుకోవద్దని అన్నారు. ఒకమాట చెప్పారు— Legislature is a shadow of every Rupee అన్నారు. Budget లో రూపాయ ఖర్చుచేస్తే దానివెంట shadow గా వెళ్ళడానికి మనకు హక్కు వుంది. కాని డబ్బు ఎక్కడ ఖర్చుచేశారు? డబ్బు ఎవరికి యిచ్చారంటే shadow వెళ్ళి పోవలసిందే. రూపాయ shadow లోకి పోతుంది. మీకు జ్ఞాపకము వుంది. కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఒక Committee ని appoint చేసింది కృష్ణమీనన్ గారు ఆ కమిటీకి అధ్యక్షులు. వారు ఒక రిపోర్టు యిచ్చారు. ఆ రిపోర్టులో వారేమి చెప్పారంటే మనము thorough గా వెళ్లడానికి అవకాశము యివ్వండి అన్నారు. వాటిని విచారించేంతవరకు enterprises క్రిందకు తీసుకోవాలన్నారు. చివరకు వారు ఏమన్నారంటే details మీరేమి ముట్టుకోకూడదు just పై పైన వున్నటువంటి లెక్కలను మీరు చూచుకోండి అని చెప్పారు. లెక్కలు అందలేదంటే అడుగడానికి అధికారము లేదని అన్నారు. నేను మనవిచేసేది మనము మంత్రిగారు serious గా ఆలోచించవలసిందే-మన planning అంతా public sector కు పోతుంది. Public sector కోసము కోటానుకోట్ల రూపాయలు public దగ్గిఱ నుండి అప్పులు తీసుకవచ్చి యిస్తున్నాము. అప్పు తీసుకవచ్చే దానికి అసెంబ్లీ sanction కావాలంటే దానికి Budget లో ఒప్పుకున్నారు కాబట్టి sanction అయిపోయింది. ఖర్చు అయిందంటే ఖర్చు మీరే యిచ్చారు అయిపోయిందంటారు-ఆది ఎట్లా ఖర్చు అయిందో చెప్పుమంటే మీకు అధికారము లేదంటున్నారు — Estimates Committee ఒక అభిప్రాయము చెప్పింది. దానిలో enquiry కి thorough గా వెళ్లండి. Thorough గా enquiry చేశారా? 1964 లో present చేశారు - దానిలో చాలా చిక్కులు వున్నాయి. దానినుండి ఏమో appoint చేసి ఆలోచించిందా? appoint చేయడముకాకుండా యింకొకపని చేశారు -ఆదేమంటే విశ్వనాథంగారు చెప్పారు-Estimates Committee Assembly కి బాధ్యత అని దాని శాసన సభకు ఏదైతే sovereignty వుందో అంత sovereignty కూడ Estimates Committee కి concentrate అయింది. Estimates Committee లో individuals members అవుతారు కాని Assembly member elected అయిన member కాని Executive interference అయితేనేమి మీరు వచ్చి

మాట్లాడిపోండి అంటే దాని మీద మేము serious గా objection తీసుకున్నాము కూడా serious objection తీసుకున్న తరువాత President గారిని పిలిచారు. దాని కేమన్నారు అంటే president గారిని మేము పిలువలేదు individual గా president గారిని పిలిచాము అన్నారు Individual president గారిని పిలువకపోతే యింకొకరిని పిలువకూడదా ? ఇది ఎందుకు అడుగుతున్నానంటే యివతల ఒక responsible sovereign body చేసిన నిర్ణయాన్ని దాని subordinate - subordinate in the sense, Executive మీద శాసనసభకు పరిపూర్ణమైన అధికారము sovereignty వుంది వారియొక్క confidence పొందినప్పుడే ఏమన్న వడుపడానికి వీలు అవుతుంది అందువల్ల నేను sovereignty body అన్నాను. ఈ body ని ignore చేసి Executive తో compromise అయిపోవడానికి వీలైతే అసలు యీ member వెళ్ళినప్పుడు ఏమౌతోంది ? ఈ శాసన సభ తమకు యిచ్చి నటువంటి సర్వాధికారాలను surrender చేసుకొని Executive దగ్గిరకు వెళ్లి మాట్లాడుతున్నారంటే యీ శాసనసభ sovereignty ని కించపరుస్తున్నట్లవుతోంది. ఈ Assembly representatives గా ఎవరు వెళ్లారో - Assembly members గా వెళ్లితే నాకు అభ్యంతరము లేదు అసెంబ్లీ committee తరపున వున్నవారు ఎవరైన వెళ్లితే అధికారము కించపరచినట్లు అవుతుంది. మన sovereignty ని దెబ్బకొట్టినట్లు అవుతుందని చెబుతున్నాను. ఈ పద్ధతి మొట్ట మొదట గవర్నమెంటు Executive side నుంచి మానుకోవలసిన అవసరముంది. ఇవన్ని నేను యెందుకు చెపుతున్నానంటే మొత్తం పార్లమెంటరీ democracy లో వున్నటువంటి checking, hold, sovereignity కూడా యేవైపున వుంటే ఆవైపు పోతూంటే public finance నుంచి affect యేమిటో control యేమిటో అని అడుగుతున్నాను. అందువల్ల final గా మనవిచేసేదేమంటే శాసనసభకు మొత్తం చర్చచేసే అవకాశముండాలి. ఏ accounts యెక్కడవున్నప్పటికీ absolute authority Assembly కి వుండడానికిమాత్రం ఒప్పుకోవాలి. రెండవది, ఈ accounts Public Accounts Committeeవాళ్లకు యివ్వనన్నారు ఇంతవరకు Mining Corporation వారు వరుసగా రిపోర్టు యిస్తున్నారు. ఒక ప్రశ్న వచ్చింది. దానిమీద enquiry చేసినటువంటి report యేమైనావుందా ? Action యేమైనాతీసుకున్నారా ? లక్ష్మణదాసుగారితో నేను agree అవుతున్నాను. Transfer చేయడం అక్కడినుంచి మారిస్తే లాభంలేదు. అహో, వదిలితలో మిగిలినతరువాత లేకపోతే responsible అయినతరువాత indirectly, directly when they are responsible అతన్ని యింకోచోటికి transfer చేస్తే it is boon, హాయిగా బాధలేకుండా యింటిలో కూర్చోవచ్చును, అదీకాకుండా impartial గా enquiry చేసివుంటే యేమైనావారే అందరిని విశ్వసించకపోతే కుదరదు. ఒక stage తో finality వుండాలి. ఒక కమిటీగాని లేకపోతే బాగా accountancy తెలిసినవాళ్లతోగాని, enquiry చేయించి యీ [illegible] యిలావుందని చెప్పినట్లయితే చాలా వంతోషించేవాళ్లం. [illegible]

డబుల్ రోల్ ప్లే చేసేటప్పటికల్లా వాళ్లునిజంగా sincere గా work చేస్తేవాళ్లంత effective గా పనిచేసేవాళ్లు లేలేండాపోతారు నిజంగాచేయెత్తి దణ్ణంపెట్టవలసినదే కనుక insincere గా వ్యవహరించిన్నట్లయితే యికమనగతి చెప్పుకునే చోటులేదు ఇటువంటి structure లో యెక్కడో ఒకచోట లోపంవున్నది. ఆ లోపాన్ని సీరియస్‌గా మనం ఆలోచించి ప్రయత్నించి మన democratic spirit ను uphold చేయాలి, planning లో వున్నటువంటిదానిని public sector ను బలపరచేందుకు కావలసినటువంటి పరిస్థితి తీసుకురాకపోతే we will be abusedby the public sector. మనం తీసుకువచ్చిన సిద్ధాంతాలన్ని పోతాయి. స్వతంత్ర పార్టీ public sector అక్కరలేదని అంటూవుంటే, దాంతో నిజమే అనేటటువంటిది ప్రజల్లో వస్తుంది. అంతకంటే వున్నతమైన ఆశయంతో ప్లానింగుపోతోంది. ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. Sovereignty అనేది Assembly కి అన్ని హక్కులు వుండేటి, యీ జరిగినటువంటి వివరాలను యేమైనా చెప్పినారా? దీనికి సంబంధించినటువంటిదికూడా యీ side నుంచి ఆలోచించమనికోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—ఆధ్యక్షా, యీరోజు మనం మైనింగ్ కార్పొరేషన్‌యొక్క రిపోర్టుపైన చర్చచేసుకోవాలని అనుకున్నాం మొత్తం సహజంగావుండేటటువంటి వివరాల్లో యెక్కువ ఆకర్షణీయంగా గౌరవసభ్యుల దృష్టి అంతా Estimates Committee లో వచ్చినటువంటి ప్రధానమైన విషయాలపైన పోవడంజరిగింది. అది report లో ఒక భాగంగానేవుంది. ఐతే ప్రధానమైన విషయాలపై దృష్టిపోవడం సహజంకాబట్టి కేవలం యిదే ఎందుకు మాట్లాడాలని నేనేమి ప్రశ్నించడంలేదు. ఇందులో స్థూలంగా రెండు విషయాలు చెప్పినారని నాకర్థమయింది. (1) Estimates Committee report కు సంబంధించినటువంటి వివరాల్లో అవకతవకలు, లోపాలు, లోపభూయిష్టమైన పద్ధతులు, వక్రదాయకమైన చర్యలు వీటన్నింటిపైన వుండేటటువంటి వ్యవహారం. (2) కొన్ని సిద్ధాంతాలతో కూడినటువంటిది కార్పొరేషన్ వుండాలా లేదా; కార్పొరేషన్ ఎట్లా వ్యవహారంచేస్తున్నాయి అనేది. Assembly sovereignty ని కవాలుచేస్తూ, ధిక్కరిస్తూ స్వతంత్రంగా వ్యవహారం చేయడానికి పెద్దలు (?) తెన్నేటివారి మాటల్లో చెప్పాలంటే deliberate design to go out of the purview of the legislature అనేటటువంటి ఒక సిద్ధాంతానికి సంబంధించిన విషయమే. ఈ రెండూకూడ నిజంగా చాలా ప్రధానమైనవి. అందరూ, అన్ని పక్కలనుండేటటువంటివారు యీ Estimates committee వున్నటువంటి వివరాల్లో యింతఅవ్యాయం జరిగిందికదా అనేటటువంటి బాధ చెప్పినారు ఈ report కు సంబంధించిన వివరాలనుగురించి కొంతస్పష్టపరచవలసిన అవసరంగా నేను మనవి చేస్తున్నాను. Estimates Committee విషయాల్లో, Estimates committee chairman అయితే మంత్రులు అవుతారని అనుకుని, పిల్లలమర్రిగారు యేమైనా Public accounts committee నుండి మార్చుకుంటే నేను చెప్పలేను కాని, కానటువంటి వారుకూడా వున్నారు. కొందరు Public Accounts

Committee Chairmanలు మంత్రులయినారు. రాఘవులుగారుకాని, నేనుగాని మంత్రులు అవుతుంటే—అయితే ఒకటి Estimates Committee లోనివిషయాల్లో బాగా చాలా జాగ్రత్తగా పట్టుదలతో పరిశీలన జరిగాయనే చెప్పేవిషయంలో నాకేమాత్రం భేదాభిప్రాయం లేదు దానికి అలక్ష్యంజరిగింది యెందుకు చర్య తీసుకోలేదనే మాటకు నేను బాధ్యత ఒప్పుకోడానికి సిద్ధంగావున్నాను. నిజమే, తప్పు, పొరపాటు ఎవరోనన్ను confuse చేసి mislead చేశారనడం మాత్రం న్యాయంకాదు. Secretariat నుంచి నిజమే ఒక report వచ్చింది అయ్యా మేము యీ కాగితాలు పంపిస్తే, యీ కాగితాలు యింకా Estimates Committee వారు యింకాచూడలేదు అని చెప్పేటటువంటిది consider చేయలేదు, too late అని చెప్పి అన్నమాట ఆ వివరాలు నాకు తెలియవు. అయినా దానిని mislead కావడమో—

(శ్రీ తెన్నేటి విశ్వనాథం — ఇప్పుడైనా తెలియదా అంటున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి .—నేను ఆ మాటకువస్తున్నాను కాబట్టి officers mislead చేయడమో లేకపోతే నేను confuse అయినానో యింకా చేవునిదయవల్ల పెద్దల ఆశీర్వాదంవల్ల యింకా confuse అయ్యే స్థితికిరాలేదు.

(శ్రీ తెన్నేటివిశ్వనాథం —కొంచెం యుఫిమిస్టిక్‌గా confuse అయ్యారని అంటే దాని అర్థం వారు confuse అయ్యారనికాదు, ఆ force అంతామరొకటి అని చెప్పడం దాని అర్థం.

(శ్రీ డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అసలు ఆవిధంగా వచ్చినపుడు Estimates Committee చేసినటువంటి రిపోర్టుపైన నాకు ఎక్కువ విశ్వాసం వుంది. అయినా report వుందాలేదా అనేది తేల్చకుండా Estimates Committee దానిపైనవిలువ లేకపోతే ఆ వచ్చిన report మీద సంతకంపెట్టి పంపించే వాళ్లమేకాదు. కోప్పడేదిమరింత. Estimates Committee వుద్దేశంకూడా వివరాలను చూచి ఒక నిర్ణయానికి రావడానికి ప్రయత్నంచేయడం. అంతే తప్ప మరేమికాదు. విషయాలు జరిగినాయి, దీనిపైన ఒకనిర్ణయానికి వస్తున్నామని, ఆ ప్రయత్నాలను నేను ఒక ముందడుగు పోయి ఒక informal గానే, అసలు నేను Estimates Committee ని ధిక్కరించిగాని లేకపోతే irregular procedure తేవడంగాని, లేకుంటే informal గా యీ విషయాలన్నీ అక్కడువున్నాయి మనం ఒకసారి మాట్లాడుకుంటే బాగుంటుందని చెప్పి, ఖర్చుంచాలక అది 3, 4 పర్యాయాలు వాయిదా పడింది. కొందరికియిది procedure మంచిదికాదని స్పీకరుగారితోనూ, యింకా Estimates Comittee Chairman, అంటే పెద్దలతోనూ మాట్లాడి ఆ procedure ఒకటి పర్యాటుచేసి దానిని గురించి మనం ఒకనిర్ణయానికి వచ్చినపుడు, బాగాఅన్నిఆలోచనచేసి చేసినాం అనేటటువంటి మాట బలంగా ఉంటుందేతప్ప మరొకటి కాదని నేను మనవిచేస్తున్నాము అందులో irregularities గురించి కొన్ని వుదాహరణకు tender notice లో ఒక మాటచెప్పి draft agreementలో

మరొకమాటచెప్పటం యిక్కడవుండే వారెవ్వరైనా నమ్మకతారాలనేమాట సూటి మాట్లే. ఎవరూనమ్మరు. Tender notice మేమేమో మీకు additional గా యూనిటేజ్ యివ్వాలనేది స్పష్టంగాచెప్పి, application తెప్పించుకున్నపుడు draft agreement అక్కడ పెట్టారే, ఆ draft agreement లో ఎందుకు యూనిటేజ్ కొరకు prohibition వున్నది? ఆ draft agreement కూడా నిజానికి మాస్తే Estimates Committee వారు అడిగినపుడు produce చేయలేదు ఇది మహా పొరపాటైన విషయం. ఒక document Estimates Committee ముందు తెచ్చినపుడు అడిగినపుడు పెట్టకపోవడం మంచిది కాదు. అయితే ఉద్దేశపూర్వకంగా పెట్టారా తరువాత మరేమైనా సృష్టించి పెట్టారా అనే దానిపైనకూడా informal గా చర్చించుకున్నపుడుకూడా చర్చించుకున్నాం Wrong registration అయి కాగితాలు ఒక file లో పెట్టవలసినవి మరొకfile లో పెట్టడం జరిగింది దాంతో ఒకటిమాత్రం అది నమ్మకానికి ఆస్కారం నాకు కనబడడం లేదనే కారణాలున్నాయి. తరువాత పెట్టడంవల్ల వారు సాధించుకున్నది యేమీలేదు దాంతో ఉన్నది tender notice పెట్టారనేది. ఇందులో ఇంకొకటి ప్రతి tender notice వప్పుకున్నటువంటి application forms తీసుకుపోయినవారంతా మేము యీ draft agreement కాపీని పంపించినాం అనే మాటను చారన్నారు Informal discussion అప్పుడుకూడా అడిగాడా draft agreement లో యూనిటేజ్ యిస్తున్నామన్నమాట అందరికీ తెలుసు. ఏమైనా యూనిటేజ్ యిచ్చినా, యివ్వకున్నా. యూనిటేజ్ యివ్వకూడదు. అక్కడ ఒక యూనివర్శిటీ, ఆంధ్రా యూనివర్శిటీ చేసినటువంటి research యొక్క రిపోర్టునుబట్టి స్పష్టంగా above 63 %, 64 % లేకుండా ఉండేటటువంటిది ఉంది, అటువంటిది రుజువు అయినది. వచ్చినటువంటి వివరాలనుబట్టి కూడా అది యథార్థంగా కనబడుతున్నది కాబట్టి యూనిటేజ్ question లేనే లేదు. ఇందులో యూనిటేజ్ ఉండేటటువంటి అవకాశం ఆ draft agreement యొక్క కాపీలు, tender కాపీలు తీసుకుపోయినటువంటి వారందరికీ ఇచ్చినాం అనేమాట మీరు అన్నారు. అది యిస్తే ఆ information అందరికీ తెలిసినదేకదా అనేమాట కనబడుతోంది. అయితే tenders ఎవరూలేకుండా open చేయడం Weighing bridges లేకపోవడం దానికి కారణాలున్నాయని, నిజంగా 50 ..

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—చాంట్లో మాకు చెప్పింది పంపించామని కాదు office లో పెట్టారు వారు చూసుకోవచ్చు అన్నారు పంపించింది ఏమిటో యిప్పుడు మీ ఎదుట తీసికొనివచ్చి చూపించాను నా దగ్గరకూడా వుంది పంపింది అదికాదు. Draft agreement లో వున్నటువంటిది మొదట చెప్పినటువంటి unstage యిచ్చేది లేదని చెప్పి ఏమో పంపించారు. Office లో enquiry చూసుకోడానికి వున్నది అని చెప్పినదాంట్లో యిది చెబుతున్నారు. That is the thing.

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అధ్యక్షా ! నేను యిప్పుడు నిలంగా Estimates Committee యొక్క report పైన సమీక్ష చెసే ఉద్దెశంతో గాని లేక అందులో చెప్పినటువంటి విషయాలపైన defence పెట్టడంగాని కాదనేది మాత్రం స్పష్టపరుస్తున్నాను Analyse మాత్రం చేస్తున్నాను గౌరవ సభ్యులు అందరూ చెప్పిన ధోరణిలో నిజంగా పరిస్థితులు అంత మంచిగా లేవనేటటువంటి మాట నన్నుకూడా బాధపెడుతోంది. అయితే దీనికి ఎట్లా నిర్ణయానికి రావాలి. ఆయన పెద్ద I A S. Officer కాబట్టి భయపడుతున్నాం అనేటటువంటి మాటలు కొన్ని చెప్పారనుకోండి అదికాదు I A S Officer పైన చర్యలు తీసికొన్న ఘటనలు కొన్ని ఉన్నాయి దాన్ని ఎట్లా తీసికోవాలి ఏమిచేయాలి అని చెప్పే టటువంటి దాట్లో ఒక స్పష్టమైన నిర్ణయానికి రావడానికి కొన్ని వివరాలను పరిశీలన చేస్తున్నాం. అందువల్ల ఆలస్యం అయింది తప్ప మరొకటి కాదు. గుండమడుగు Easy గా వుండేవి యింకొకరికిచ్చి కష్టంగా వుండేవి వీరు చేసికొని యివన్ని యేవి అయితే చేస్తున్నారో ఆ పద్ధతులు మంచివి కానటువంటి మాట లకుకూడా ఎంత విలువ వుందో బలము వుందో అనేదికూడా నేను అనుకుంటూ దాన్ని యింకా పరిశీలన చేస్తున్నాం. ఆలస్యం అయిందని మాత్రం ఒప్పుకొం టున్నాను గాని యింకా పరిశీలన చేస్తున్నాం వాటిపైన వివరాలు పెట్టు కొన్నప్పుడు యే విధంగా investigat on పెట్టాలో యే చర్య తీసికోవాలని అనే టటువంటి వాటిపైన ఒక నిర్ణయానికి ప్రభుత్వం రాలేదని మాత్రం నేను మనవి చేసుకుంటూ ఆ విషయాలపైన ఆందోళన ఏది అయితె వుందో అది ప్రభుత్వానికి కూడా ఆందోళనంగా వుందనేది నేను సవినయంగా మనవిచేసుకుంటున్నాను. యిక గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు వున్నారు. వారు Public Accounts Committee ముందు దీనికి సంబంధించిన వివరాలు మరొక ధోరణిలో చెప్పివారు అనేటటువంటి మాటకూడా వారు చెప్పినారు అది చాలా serious విషయంగా నేను భావిస్తున్నాను అందుకని దానికి యే con te.t లో ఏమి చెప్పారో దీనికి ఎంతవరకు సంబంధించి వున్నది నేను Public Accounts Committee వారి రిపోర్టులోని concerned relevant portion ను Legislature Secretariat మంచి తెప్పించుకొని దాన్నికూడా పరిశీలన చేస్తున్నానని మనవిచేస్తున్నాను. యిక పోతే Corporation లో మన మిగతా విషయాలు వున్నాయి. ఎంతో డబ్బు పెట్టి మీరు చేస్తున్నారు. ఎందరో officers మాత్రం వున్నారు. దీనివల్ల ఎట్లా ఉపయోగం అవుతోంది తరువాత Corporation కు అధికారాలు ఎట్లా వుండాలి అనే దానిపైనా, ముఖ్యంగా గౌరవనీయులైన వావిలాల గోపాల కృష్ణయ్యగారు చాలా సుదీర్ఘంగా అసెంబ్లీ యొక్క sovereignty గా పైన genral విషయంపైనా చాలా చెప్పారు. అది ఎందుకు చెప్పవలసి వచ్చిందో నాకు అర్థం కాలేదు. యిది out of the purview of the legislature అనే మాట ఎప్పుడు యిక్కడ తీసుకు రాలేదు, తీసికోబడదు, తీసికోబడకూడదు అనేటటువంటిమాట అధ్యక్షంగా చెప్ప

డానికి సిద్ధంగా వున్నాను. అయితే వారు చెప్పిన ఉదాహరణలు వేరు Finance Corporation కు సంబంధించిన ఉదాహరణలు చెప్పారు Industrial Development Corporation ఎవరెవరికి offer యిచ్చినారు అనేటటువంటి వివరాలు చెప్పడానికి Deputy Secretary of Industries ఏదో ప్రయత్నించారన్నారు. అది purview of the Legislatureలో లేకపోతే Estimates Committee ముందు subject మాత్రం కాజాలదు. perview of the legislature ను యెవరైనా recognise చేస్తారు ఎవరు అయినా recognise చేయకపోతే అది పెద్ద పొరపాటు. నిజమే ఎప్పుడు అయితే public exchequer నుంచి rupee పోతుందో ఆ rupee ని follow కావడానికి సంపూర్ణమైన అధికారం Legislature and its bodies కి వుంది. Parliament and its bodies కి వుంది కాబట్టి దాంట్లో question లేదు. వేరే independent corporation లు పెట్టుకొనడంవల్ల ప్రభుత్వానికి సంబంధంలేకుండా ఎవరో ఏదో చేస్తారని చెప్పేటటువంటిమాట దైనందిన వ్యవహారాలలో ఉదాహరణకు Director ఒక Departmental Head గా ఎన్నో నిర్ణయాలు తీసుకొంటారు Secretary కి Minister దగ్గరకు రాకుండా వుండి ఆతనికి అధికారాలు వుండేటటువంటివి అందులో ఏమైనా లోపాలు వస్తే ఆక్షేపణలు వచ్చినప్పుడు notice కు వచ్చినప్పుడు వాటినికూడా చర్చించుకొనేటటువంటి అధికారమే కాదు. విద్యుక్త ధర్మం responsibility రెండుకూడా Ministerకు Secretaryకి వుందని అనేదాంట్లో ఏమాత్రం అనుమానం వుండవలసిన అవసరంలేదు. Director స్వంతంగా కొన్ని విషయాలు పరిష్కరించేసి అక్కడే నిర్ణయాలు చేస్తుంటే యివి గవర్నమెంటుకు సంబంధం లేకుండా జరుగుతోందని చెప్పడానికి వీలులేదు. Finance corporation లో కూడా ఆ విధమైన పనివుంది అయితే యింకా corporation యొక్క functioning లో మనకు అసెంబ్లీలో తగాదా వుంది. దీన్ని ఏదో తప్పించుకోవాలి అని చెప్పేటటువంటి మాట కానేకాదని నేను స్పష్టపరుస్తున్నాను, అయితే corporation functioning బాగానే వుంది. ఒక మాట, corporation కు ఏదో department కు సంబంధించిన secretary chairman గా వుంటే ఎప్పుడయినా corporation వివరాలపైన సమీక్ష చేస్తే ఆయన అధ్యక్షుడు కాబట్టి యిది అంతా సరిగ్గానే వుంది, న్యాయంగానే వుందని చెప్పడానికి సహజంగా మానవ స్వభావంతో కూడుకున్నటువంటి ధోరణిలో ఆలోచన చేస్తే ఒక యిబ్బందిగా వుంటుందేమో అనే మాటకూడా గౌరవ సభ్యులు చెప్పారు. అది నిజమేనని నాకుకూడా అనిపిస్తోంది అయితే ఎట్లా చేయాలి, ఎట్లా మార్పులు చేయవలసివుంటుంది అసలు corporations కావాలని చెప్పి మనం అనుకున్నాం corporation వల్ల కొంత తొందరగా పనులు చేసుకోవచ్చు. Independentఅంటే not independent of the control but only in day-to-day routine పద్ధతి అని అనుకొన్నాం Corporation వల్ల అంత లాభం కూడా కనపడడంలేదనే మాటకూడా వుంది. లక్ష్మణదాసుగారు కూడా చాలా పెద్ద సూచన చెప్పారు. ఇవన్నీ చూస్తుంటే మనకు public sector లో officer

లపై ఆధారపడికదా మనం చేయవలసివస్తోంది ఈ వ్యవహారం ఈ విధంగా వుంటే రేపు రాను రాను Public Sector లో మన కార్యక్రమాలను పెంచుకొ పే పద్ధతి ఆలోచన చూస్తే దీని లెక్కలన్నీ చూసుకోవలసివస్తోంది, చాలా భయంగా వుంటోందనే మాట వారు చెప్పడం అసలు fundamental కు సంబంధించినటు వంటిది ముందుగా మన Economic Structure లు ఎట్లా మనం చూసుకోవాలి. Public Sector complete గా వున్నటువంటి దేశాలలో ఎటువంటి officer లు ఎట్లా వినియోగింపబడుతున్నారు, ఏ అధికారాలు పెట్టుకుని వ్యవహారాలు చూస్తున్నారు అనేటటువంటి వివరాలు పరిశీలన చేసుకోవాలి. నిజానికి యిది అంతా we are in transitory stage, nothing is definite and final and nothing is going to be final, because we have to gain some more experience ఆ experience వల్ల మీకుయిబ్బందులు కలిగి మనకు నష్టాలు కలిగేటట్లు చూస్తూ మీరు ఏమిలేకుండా ఉపేక్షించి కూర్చుంటారు అనే ప్రశ్న ఎవరు అయినా అడిగితే అట్లా కూర్చోకూడదు న్యాయంగా వీలైనంతవరకు జాగ్రత్తగా ప్రయత్నం చేయాలని దాంట్లో సంపూర్ణంగా విశ్వాసం వుంచి అధిక బాధ్యతతో వుండేటటువంటి వారు అందరు చూసుకోవాలని చెప్పే మాట చాలా యదార్థం అయింది అయితే కొన్ని వేరే Corporations సంగతి చెప్పారు. Finance Corporation కు కూడా delibiate గా నేను - I wanted this House to think about such problems ఈ question వచ్చింది నాకు బాగా జ్ఞాపకం, తెన్నేటి విశ్వనాథంగారు చెప్పిన మాట నాకు బాగా గుర్తు నాదగ్గర material వుంది అధ్యక్షా, ఆ material యిప్పుడు పెట్టాలంటే పెడతాను 2, 3 Seminors లో confrence లో bankers, financiers యొక్క కొన్ని conventions ను evone చేయడంలో ఈ విధంగా తప్పకుండా మాటవుంది. మాకు పెద్ద అధికారం లేదు కాని లేకపోతే తయారుగా లేమనిగాని లేక అందులో వుందని గాని కొంత తప్పించుకోడానికి కాదు. నాదగ్గర material వుంది. That point has been raised I thought I must being to the notice of this August House. In fact I placed even now, మొన్న public Accounts Committee వారు Sub Committee పెట్టినప్పుడు వారు దయతో నన్నుకూడా పిలిచారు. అప్పుడు అక్కడ కూడా మేము మాట్లాడివాం. ఒక విషయం కూడాఅక్కడ వచ్చింది Finance లో ఏవిధంగా ఎటువంటి వారు లెక్కలుచూడాలి, accounts ఎవరికి ఒప్పగించాలిఅనేదాంట్లోకి నీసం loan refuse చేశారు, పలానా వారికి అన్నమాట list పెట్టుమనేటటువంటి మాట ప్రభుత్వాన్ని అడగకూడదు. Finance Corporation ను అడుగకూడదు. అడిగే అధికారం లేదనికాదు For just conventional purposes అంతేకాదు. ఎవరో ఒక party కి, industrial conceren కు Finance Corporation ఈనాడు loan ఇవ్వ లేదని అంటే ఒక sad reflection గా వుంటుంది. Market లో తనకు యింక ఎక్కడా డబ్బు దొరకకుండా పోతాడు అనేటటువంటి బాధకలుగుతుంది. కారణాలు ఏమైనా ఒకవేళ Finance Corporation లో డబ్బు పరిమితి దాటి

పోయినందుకనో లేక శక్తి లేక అవకాశాలు లేకనో లేక ఆ company బాగా చేసినప్పుడు what are the companies to which loans are refused? అనే బదులు what are the companies to which loans were given? అంటే ఎవరెవరికి యిచ్చారనేటటువంటిది మేము చర్చించినట్టు నాకు కలిగిన ప్రశ్నలవల్ల నేను మనవిచేస్తున్నాను. These are all evolving things. Finance Corporation వారి ఒక Seminar లో వచ్చింది అనేది చెప్పానుగాని అసెంబ్లీకి అధికారం లేదు అనేటటువంటి మాటను mind లో ఏ మాత్రం లేదు చాలా clear గా వున్నానుకూడా. గవర్నమెంటుకూడా చాలా clear గా వుంది అనేది మనవిచేస్తున్నాను

శ్రీ వెన్నేటి విశ్వనాథం.— బాగానేవుంది. అప్పుడు ఇలా చెప్పామని చెప్పారు ఇప్పుడు ఏమి చెపుతారు Central Finance Corporation విషయమై కూడా correspondence జరిగిందండి యీ సందర్భంలో ఈ మోస్తరుగా పేర్లు disclose చేయవచ్చని లోక్‌సభకు అక్కడ చెప్పినట్లుగా మీకు ఏమైనా correspondence వచ్చిందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — నాకు అటువంటి సమాచారం ఏమి వచ్చినట్లుగా గుర్తులేదండి. కాని ఆ position ఏమిటి అన్నప్పుడు గౌరవనీయ Speaker గారికి ప్రశ్నోత్తరాల సమయంలో యిది అధ్యక్షుల వారు కూడా ఆలోచించాలని చెప్పాం వారుకూడా ఆలోచిస్తామన్నారు. Public Accounts Committee లో కూడా నా satisfaction కోసం ఈ point raise చేసినప్పుడు పెద్దలందరి సలహానాకు దొరికినదాన్నిబట్టి impression ఏమిటి అంటే నేను యిదే stand, ఇది బాగుంటుందనే ధోరణిలో గవర్నమెంటు యొక్క అభిప్రాయంగా నేను యిక్కడ మనవిచేస్తున్నాను. కాబట్టి ఈ విధంగా evolve అవుతున్నమాటగాని అధికారుల question కానేకాదు Industrial Development Crporation గురించి వావిలాలగారు అన్నారు-ఏ information ఎవరెవరు offer చేశారో ఆ list కావాలన్నారు అది ఏ context లోనో నాకు అర్థం కాలేదనుకోండి అది not the question in the authority of the Assembly, or the Assembly Bodies But on the Corporation అన్నిటిలోకూడా అథారిటీ question చేసే ప్రమేయం వుండదు అనికూడా నేను మనవిచేస్తున్నాను. ఇక ఈ విషయంలో మైనింగు కార్పొరేషను, మిగతా విషయాలూ చాలా వున్నాయి. వారు ఎట్లా బాగుచేసినారు? అసలు కార్పొరేషను వుండడం, ప్రత్యేకంగా ఉపయోగం వుంటుందా? ఈ కంట్రోలు అనే తగాదా ఒకటి లేకపోతే కార్పొరేషను మనం ఏ స్వరూపంగా పెట్టుకోవాలి? Officersకాకుండా non-officers ను పెట్టుకుని ఎట్లామనం non officials లో కూడా ఒక cadreను మనం develop చేసుకోవాలి. నాకు తెలిసినంతవరకూ కొన్ని communist countries లో బహుశ capitalist countriesలో, లేకపోతే democratic countries లో కూడా యిదే వుండవచ్చు ఎంతోమంది non-officials కొన్నాళ్లు

politics లో వుండినవారు ఉండవచ్చు కొన్ని political పదవుల్లో వుండివున్న, మరికొన్నాళ్ళు కొన్ని economic కొన్ని industrial concerns లో responsibility గల పదవుల్లో వుండి పనిచేస్తున్నారు ఇక్కడ ఒక రకమైన churning జరుగుతోంది. ఒకరు యిఁకొక పదవిని తీసుకొని అనుభవఁతో ఆ విధంగా తనకుండే అనుభవాన్ని ఆర్థిక కార్యరంగంలో — కూడా అనుభవం సాధించుకు నేటటువంటి కార్యక్రమం జరుపుకుంటున్నారు మన దేశంలో కూడా అటువంటిది రావచ్చు. Non-officials వుండకూడదనీ కేవలం officials వుండాలనీ అనేమాట సరైంది, సబబైంది కాదనే దాంట్లో ఎఁరికీ బేధాభిప్రాయంలేదని కూడా నేను మనవిచేస్తున్నాను. ఇక Industrial Corporation మొత్తం స్వరూపం ఎల్లా మార్చాలనేది, నిజమే. అది ఆలోచించుకోవలసిన విషయమే అని నేను మనవిచేస్తూ, మళ్ళీ ఒకసారి ఈ Estimates Committee యొక్క report ను గురించిన వివరాలు తొందరలో పరిష్కారం చేసి అసెంబ్లీ ముందు-అసలు దాని రిపోర్టును కూడా సమర్పించుకోవలసిన కార్యత ప్రభుత్వానికి కూడా వుంది, అది తొందరలో సమర్పించుకుంటామని నేను మనవిచెస్తున్నాను. ఈ చర్చ జరుపుకునే అవకాశం కలిగినందుక-మళ్ళీయింకోసారి, అన్ని చర్చలూ ఒక్కసారే పెట్టుకోకుండా corporations యొక్క details, ఒక్క Estimates Committee రిపోర్టేకాకుండా-ఇది చాలా చిన్న corporation అనుకోండి- ఏమైనా కొన్ని కార్పొరేషన్సులో, కొన్ని concerns లో, Even Public limited concerns లో మనకు అధికారులు, డబ్బు వుండేచోట, గవర్నమెంటు concerns గా వుండేచోట వివరాలు చర్చించేటప్పుడు ఎక్కువ వివరంగాచర్చించుకొని, దానిపైన సుదీర్ఘమైన చర్చలు జరుపుకునేందుకు అవకాశాలు వుంటే వాటి రకూ నేను సంతోషిస్తాను-అని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Discussion on the Report of the Andhra Pradesh Public Service Commission for 1962-63

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా ! పబ్లిక్ సర్వీసు కమీషను independent bodies లో ఒకటి అందువల్ల వారిమీద చర్చ చేయకూడదు వారు యిచ్చిన రిపోర్టును, దాంట్లో వున్న చిక్కులను మాత్రమే చర్చించాలి. ఆ పరిధులను దృష్టిలో వుంచుకొని నేను చర్చిస్తాను.

ఈ సర్వీసు కమీషను పర్యావ్లోకి ఏ ఏ categories పోవాలి అనే సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్ణయించే పద్ధతి పెట్టుకుంది. దానివల్ల నష్టం ఏమిటంటే ప్రభుత్వానికి ఎప్పుడైతే తోస్తుందో అప్పుడు మాత్రమే సర్వీసు కమీషనుకు పంపించడం, లేకపోతే వదలిపెట్టడం ఒకటి రొండొది ఒక కేడరును create చేసినప్పుడు వాళ్ళను సర్వీసు కమీషనుకు అప్పగించకుండా తమ అధికారంలోనే వుంచుకుంటున్నారు. ఆ విధంగా ఆ కేడర్ క్రియేషను అయిన తరువాత 3 సంవత్సరాలో, 4 సంవత్సరాలో వుంచుకుని. ఇంత లోపే ఒక రాత్రిపూ

ఒక ఆలోచనవచ్చి ఇదంతా కూడా మేము పబ్లిక్ సర్వీసు కమీషనుకు అప్పజెప్పాము' అంటున్నారు.

(Mr Speaker in the Chair.)

దానితో అంతవరకు temporary appointment క్రింద 5 సంవత్సరాలూ, 8 సంవత్సరాలు, 11 సంవత్సరాలు పనిచేసినటువంటి వాళ్లంతాకూడా తిరిగి సర్వీసు కమీషను క్రిందికి పోతున్నారు సర్వీసు కమీషనువాళ్ళు fresh గా యిస్తామని చెప్పి వాళ్లను screen చేసేసరికి వాళ్లకు overage అయిపోతున్నది, seniority పోతున్నది వాళ్లు unemployment ను ఎదుర్కోవలసివస్తున్నది. దానివల్ల అసలు మనం యిస్తున్న కేడర్ మొత్తంలో employment లోనే చాలా serious problem మనం face చేస్తున్నాం. ప్రభుత్వం ఒకటి గుర్తుంచుకోవాలి తాము ఒక appointment చేయదలచుకున్నప్పుడు మొత్తంగా Public Service Commission ద్వారానే తీసుకుంటాం అన్నట్లయితే ఉద్యోగాల్లో చేరేవారికి ఒక హామీ వుంటుంది. అది మొట్టమొదటి point రెండోది age limit, ordinary appointments తీసుకొని వాళ్ళను ఉద్యోగాలలోకి చెర్చి, తరువాత 'వాటిని మేము పబ్లికు సర్వీసు కమీషనుకు పంపిస్తున్నాం' అని చెప్పి, పబ్లిక్ సర్వీసు కమీషనువారిని announce చేయమని పంపిస్తారు పబ్లికు సర్వీసు కమీషను కొన్ని ఉద్యోగాలకు announcement యిస్తుంది తరువాత పరీక్షలు జరుపుతారు. మొట్టమొదట applications తీసుకోవడం, తరువాత పరీక్షలు జరపడం, తరువాత result publication, finalization ఆ తరువాత appointment—ఈ అయిదు తరహాలు జరిగేసరికి దాదాపు 2, 3 సంవత్సరాలు పట్టే స్థితి వస్తున్నది పరీక్షకు కూర్చున్నవాళ్ళకు, వాళ్ళకు appointment రాకపూర్వమే, reject చేసినట్లు చెప్పక పూర్వమే మళ్ళీ ఆ category కే announcement యిస్తున్నారు వాళ్లకు తాము పాస్ అయినారో లేదో తెలీదు, వాళ్ళు మళ్ళీ apply చేయాలో అక్కరలేదో తెలీదు అనుమానంగా వుంచే మళ్లీ పరీక్షకు కూర్చుంటారు తీరా చూస్తే మొదటి సంవత్సరం పాస్ అయివుంటాడు, రెండోదాంట్లో పొరపాటున fail అయితే—మొదటిసారి పాస్ అయింది కాస్తా పోయింది, దీంట్లో ఫెయిల్ అయినాడు అది కాస్త ముందుగా చెప్పరు

సర్వీసు కమీషను pass అయిన వాళ్లకు ఉద్యోగాలు fix up చేస్తున్నది. వాళ్ళు ఆ ఉద్యోగంలో చేరడానికి అక్కడకు వెడితే అక్కడి officers వాళ్లను entertain చేయరు కాళీలు లేవని చెబుతారు. నాకొక విషయం గుర్తున్నది. బెజవాడలో commercial tax ఆఫీసులో B A ప్యాసైన అతన్ని fix up చేశారు. అతను వెళ్లిన ప్రతిసారీ vacancy లేదు అనేవారు. మూడు సంవత్సరాలు అట్లా జరిగిన తరువాత అతను నాదగ్గరకు వచ్చి విషయం అంతా చెప్పాడు. అప్పుడు నేను ఇది చాలా సీరియస్ కేసులా వుందని పబ్లిక్ సర్వీసు కమీషను ఆఫీసుకు

ఫోనుచేస్తే సర్వీసు కమీషనువారు ఆ ఆఫీసరును ప్రెస్ చేస్తే అప్పుడు తీసుకున్నాడు. దీంట్లో nepotism వుంది, human question వుంది. తన మనిషి పోతున్నాడే అనే ఉద్దేశ్యంతో వుండడం ఒకటి, దానితోపాటు involve అయిన human question ఏమిటంటే ఆరు సంవత్సరాలనుంచి అతను వున్నాడు. ఆరు సంవత్సరాలు వుండి అన్ని opportunities పోయినవాణ్ణి తీసేస్తే అతను ఏమౌతాడు అనేది రెండవ ప్రశ్న దీన్నిగురించి ఆలోచించినపుడు పబ్లికు సర్వీసు కమీషను దీన్ని చాలా సీరియస్‌గా ఆలోచించకపోయినట్లైతే చాలా చిక్కులు వస్తాయి. అందువల్ల నేను వారిని request చేస్తున్నాను—వారిని మనం విమర్శ చేయకూడదు, చేయడం లేదుకూడా. వారిని నేను వినయ పూర్వకంగా కోరేది ఏమిటంటే ఒకసారి examination అయిన తరువాత finalize అయిన list చాలా తొందరగా పంపించి వేయాలి లేకపోతే రెండోసారి examination announce చేసేలోపుగా మొదటి వాళ్లను clear చేయండి. వాళ్లకు clearance రాకపోతే వాళ్లు fail అయినట్లే అని చెప్పండి అంతేకాని ఆ suspense లో వాళ్లను వుంచడంలో చాలా ఇబ్బందులు వున్నాయి తరువాత గవర్నమెంటువారు అప్పుడప్పుడు కొన్ని rules చేసి సర్వీసు కమీషనువాళ్లకు పంపిస్తారు దానివల్ల వెనక్కు ముందుకు గుర్తరం పడకలా ఉంటుంది ఒక ఉదాహరణ చెబుతాను. Village level workers అని ప్రారంభించారు, S. E O workers అని పంచాయతీరాజ్ డిపార్టుమెంటు క్రింద వున్నది. అందులో ఉద్యోగాలు యిచ్చారు. They are in the service since 8 years or 10 years. వాళ్లను regularize చేయలేదు. కాని మధ్యలో ఒక ఆలోచనవచ్చి Public Service Commission వారు అడిగారు అని చెప్పి వాళ్ల purview కు పంపారు. మంచిదే. కాని 8 సంవత్సరములో, వది సంవత్సరములో అప్పటికి సర్వీసు ఉన్నవారిని exempt చేయమని అడక్కపోతే ఏమి అవుతుంది? Exempt చేయకుండ వదలిపెట్టుతున్నారా? లేదు. P S C. results వేసినవాటిల్లోకూడ ఒక అప్పాయింటుమెంటులో వారు చెప్పింది ఉన్నది. ఒకచోట exempted వారినే మేము కూడ appoint చేశాము అంటున్నారు. కాని అది అన్నింటికి అవ్వలయి కావడంలేదు. 81 పేజీలోది చెబుతున్నాను—No. of posts 50—Qualifications of candidates M A, B A. (Hons)., B. L., B Com., Inter, S.S.L.C., Matric.,—80 మందివచ్చారు చివరకు రిమార్కు ఏమి వ్రాశారంటే "Only exempted candidates were recruited"—అది గవర్నమెంటు అడిగితిగనుక చేశామన్నారు. ఇది జనరల్‌గాకూడ చేయాలి. సర్వీసు ఉన్నవారిని exempt చేశామన్నప్పుడు ఆ కేటగరై ప్రమోషన్ ప్రతిపదోగంలోకూడచేయాలి. 8 సంవత్సరములు సర్వీసులో ఉంటే ప్రొబేషన్ డిక్లేర్ అయిపోయింది, ఇక అతనికి P.S.C. అక్కరలేదని చెప్పండి లేదంటే మీరు పబ్లిక్ సర్వీసుకమిషన్‌కు వెళ్లండి గాని మిమ్ములను exempt చేసేందుకు రికమెండ్ చేస్తామని వారు చెప్పండి. మనం అనేకమందిని రిక్రూట్ చేస్తున్నాం, యువకులు ముందుకువస్తున్నారు ఇటువంటి పరిస్థితులలో వారు కొన్నాళ్లు అయ్యేటట్టుకి అయోమయస్థితిలోపడుతున్నారు. దాని ప్రభావం ఏమవుతుంది? ఒక ఉద్యోగం create చేశారు—Extension

officers of the Industries అని వారెవరు? B A., B Sc, ప్యాసయినవారు. వారికి రాజేంద్రనగర్‌లో రెండేళ్లు ట్రైనింగ్ ఇచ్చారు తరువాత మద్రాసులో గవర్నమెంటు కాస్ట్‌తో స్పెషల్ ట్రైనింగ్ 9 నెలలు ఇచ్చారు అపాయింట్ చేశారు, 3 సంవత్సరాలు ఉద్యోగంచేశారు అయితే ఈ మధ్య మనకు ఏమి ఆలోచనవచ్చిందంటే—Extension officersను తీసేద్దామన్నారు. తీసేసి వారిని ఎక్కడికి పంపిస్తున్నారు?—మీరు క్లార్కుల్‌గా వెళ్ళండని కొంతమందిని పంపించారు, కొంతమందిని రెవెన్యూ కలెక్షనుకు పంపామన్నారు, కొందరికి టీచర్సు ట్రైనింగ్ ఇప్పిస్తామన్నారు, ఏదీలేకపోతే కొన్నాళ్ళు ఖాళీగా ఉండమన్నారు. ఈ పరిస్థితులు గవర్నమెంటు ఆలోచించిచేయాలి సీరియస్‌గా తీసుకొనకపోతే రిక్రూట్‌మెంట్‌లో చాల ఇబ్బందిగుతోంది

దీనిలో మెమోరాండం అని ఒకటి పెట్టారు. Municipal Commissioners are essential either as Secondary Grade Commissioners or third grade Commissioners. అని చెప్పారు. దానిని వప్పుకొనలేదు. చివరకు compromise లో preferential treatment యివ్వమని చెప్పారు. ఆంధ్ర పరియాలో డిప్లామా కోర్సుకుకూడ preferential treatment యివ్వమని చెప్పారు కాని ఇప్పుడు ఉన్నవారు ఏమవుతారు? వారికి ఏమీజరుగుతుందో ఆలోచించాలి. చివరకు కంకర్ అయినామనిచెప్పారు ఇక ఈ 7th లో ఎక్కువ డిఫైల్సుఉన్నవి. "Other cases in which the Commission was not consulted related to amendments of routine nature pertaining to the posts excluded from the purview of the Commission or to matters in respect of which it was not necessary for the Commission to be consulted under Article 320(3) of the Constitution of India" Consultation అక్కరలేకుండా ఎప్పటికప్పుడు నోటిఫికేషన్ ఇస్తున్నారు ఆవిధంగా, గవర్నమెంటుకుఉన్న కొన్ని అధికారాలను పట్టి PSC ని exclude చేయడంవల్ల PSC ఏమిచేస్తుంది? అందువల్లనే వారికి ఇప్పిన అధికారాలు complete గా ఉండాలని, objective గా ఉండాలని మన కాన్‌స్టిట్యూషన్‌లో P.S.C. ని ఇండిపెండెంట్ బాడీగా పెట్టాము. ఆ ప్రకారంగానే దాని functioning ఎప్పుడూ ఉండాలి. కాని మనకు ఇష్టం లేనివి, మనకు కావాలని లేనివి, విధిలేక తప్పనిసరి అయినవీ ఈ మూడురకాలవీ మాత్రమే P.S.C.కి పంపించేవిధంగా ఉండకూడదు The Government did not, however, agree with the suggestion made by the Commission and issued final orders as originally proposed by them on the ground that it would not be equitable as only a few candidates residing at Hyderabad could acquire the qualification and get preference over non-diploma holders, to the disadvantage of the candidates from the districts." అని వారు వ్రాశారు. అది వప్పుకున్నాము అన్నారు. కాని ఇది disadvantage వచ్చే పరిస్థితుల్లో గవర్నమెంటు వప్పుకోలేమన్నారు. అందరికి సమానస్థాయి రావాలని ప్రయత్నం చేసినప్పుడు బాగానే ఉన్నది ఇది ప్రతిచోట apply చేయాలని కోరుతున్నాను. ఒకచోట apply చేసినది ఇంకొకచోట చేయకపోతే దీని వెనక ఉన్న ఉద్దేశం ఏమిటి అని అనిపిస్తుంది, ఏమైనా

దీనివెనక political background ఉందా అని అనిపిస్తుంది కనుక ప్రతిచోట అప్లైచేయాలని కోరుతున్నాను. పెండింగ్ అప్పాయింట్ మెంట్స్ తగ్గించాలని చెప్పారు. S S L C వారు ఎంతమంది ఉన్నారంటే 1100 మంది ఆ క్రిందటి సంవత్సరం, మరి సంవత్సరం 600 ఈ సందర్భంలో ప్లస్ సర్వీసు కమీషన్‌కు సెంట్రల్ గవర్నమెంటుకు కూడ appeal చేయాలి. జనవరి 2 న ఒక జీ. ఓ ఇస్యూ చేశారు. S S,L C. చదివినవారికి ఆరోజుకు 21 సంవత్సరములు దాటితే వారికి గవర్నమెంటు సర్వీసుకు రెక్రూట్ చేయక్కరలేదన్నారు. దానివల్ల S.S.L.C. వారు, 21 సంవత్సరములు దాటినవారు, క్రిందటి సెప్టెంబరులో, అగస్టులో అప్పాయింట్ అయినవారు— అటువంటివారందరినీ ఈ జీ. ఓ. రాగానే రిట్రెంచ్ చేశారు, సెక్రటేరియట్‌లో ఉన్నవారినికూడ తీసేశారు. నేను గవర్నమెంటును కోరేది—S.S.L.C వారికి ఎరువాత మళ్లీ రెండు సంవత్సరములవరకు రెస్టోర్ చేశామన్నప్పుడు దాని ప్రకారం అంతకుముందు రిట్రెంచ్ చేసిన వారందరినీ తీసుకొనడం న్యాయమని, తీసుకొనవలెనని కోరుతున్నాను. మొదట ఒక రకమైన రూల్సు వచ్చి వాటివల్ల వారిని తీసేశారు. తరువాత మళ్లీ వారిని exempt చేస్తూ రెండుసంవత్సరముల వరకు, వారు qualified అన్నారు. కాని అంతకుముందు ఉన్న రూలుప్రకారం di qua'ify చేసి వారిని వెళ్ళగొట్టారు కనుక ఇప్పుడు ప్రభుత్వం ఒక announcement యివ్వండి— మొదట రిట్రెంచ్ చేయబడిన S S L C. వారి నందరినీ తిరిగి తీసుకోవాలని చెప్పండి It is obligatory and they must have to be taken back. లేకపోతే exempt చేస్తూ ఇస్యూచేసిన ఆర్డరు యొక్క ఫలితం వారికి లభించదు. అసలు ఇప్పుడు P U C. వచ్చింది గనుక S S L.C వారిని తగ్గించాలన్నారు. రామస్వామి మొదలియార్ గారి రిపోర్టులో గవర్నమెంటు ఉద్యోగాలకు S S L C వారు చాలన్నారు. గ్రాడ్యుయేట్సు పై స్కేల్‌కు, వాటికి, పోవాలిగాని వీటికి అక్కరలేదు, S S L C. వారిని రెక్రూట్ చేసి డిపార్ట్ మెంటల్ ఎగ్జామినేషన్సు పెట్టి ప్రమోషన్సు యిస్తూండండని చెప్పారు. అది వప్పుకొన్నామని సెంట్రల్ గవర్నమెంటు ఇక్కడకు వ్రాసి, మళ్ళీ సెంట్రల్ గవర్నమెంటు ఏమి వ్రాసిందంటే—S.S L C. వారిని—21 సంవత్సరాలవారిని, తీసుకోవద్దని అన్నారు. మరి తక్కినవారిని P.U.C. వారిని, B.A. వారిని ఎందుకు తీసుకోవాలి S S L.C. వారికి ఎందుకు అన్యాయం చేయాలి? మొన్న చీఫ్ మినిస్టరుగారు చెబుతూ— S S.L C. పాసయినవారికి 21 సం॥ వరకు ఉద్యోగం దొరకకపోతే ఇంకా వారు ఎందుకు అన్నారు కాని వారు S S.L.C పాసయి బజార్లు తిరిగి తిరిగి, రికమెండ్ చేసే పెద్దలు లేనందువల్ల, Employment Exchange కి పోతే, చివరకు దానిద్వారానయినా ఉద్యోగం దొరుకుతుంది అనుకుని వారి చుట్టూ తిరుగుతుంటే— ఇక నీకు 21 సం॥ వయస్సు అయినది, వెళ్ళిపొమ్మంటే, అది ఎవరిది పాపం? కనుక అటువంటివారిని రెక్రూట్‌చేయుట ఆపాలనే ప్రయత్నం మానుకొని అది P.S.C. కి U.P S C. కి ఇంకా, Home Department కు కూడ రికమెండ్ చేయాలని మనవిచేస్తున్నాను.

కెంపరరీ పోస్టులు 11 వేలనుండి 6 వేలపరకు తగ్గినవని అన్నారు ఎలక్ట్రిసిటీ— దాంట్లో కమీషన్ ఇలా చెప్పింది —

"The Commission while according its concurrence for the continuance of these temporary appointments up to the end of June 962 requested the Government to take immediate steps to make regular appointments before the expiry of the aforesaid date" ఇది చాలా ప్రమాదమైనదని మనవిచేస్తున్నాను 62 వరకు అంతకుముందు ఎపాయింట్ అయినవారిని ఉంచమన్నారు. 62 తర్వాత వారిని తీసివేయమన్నారు. కొత్త ఎపాయింట్‌మెంట్స్ ఇవ్వమన్నారు అదేమి న్యాయము? వారి ఉద్యోగాలు ఏమవుతాయి? వారిని రెగ్యులరైజ్ చేయమనండి నేను అర్థం చేసుకొంటాను ఇంకా ఏమైనా డిఫిసల్టీస్ ఉంటే, ఎగ్జామినేషన్స్‌కు వెళ్ళి వారిని క్వాలిఫికేషన్స్ పూర్తిచేసుకోమని అంటే నాకు అర్థం అయ్యేది కాని అట్లా చేయటంలేదు. వారు కెంపరరీగనుక వారిని తీసివేసి, కొత్తవారిని ఎపాయింట్ చేయమనటం న్యాయంకాదు అది కెంపరరీగనుక తీసివేసి, వారినే రెగ్యులరైజ్‌గా ఎపాయింట్ చేయమంటారా? నాకు అభ్యంతరంలేదు ఎపాయింట్‌మెంట్ ఆర్డర్‌లో ఇప్పుడు కెంపరరీ అని వ్రాస్తున్నది తీసివేసి అది పర్మినెంట్ అని వ్రాయమంటారా— అది నేను సంతోషిస్తాను. అట్లాగాక వారిని తీసివేసి రెగ్యులర్‌గా కొత్తవారిని ఎపాయింట్ చేయమంటారా? ఇది ఎంప్లాయ్‌మెంట్‌కున్ను, హ్యూమన్ ప్రాబ్లెమ్‌కున్ను చాలా ప్రమాదమైనదని మనవిచేస్తున్నాను. దీనిలో—పేజి 10 లో యీ విధంగా ఉంది.

CASES RELATING TO THE RANT OF INJURY PENSIONS AND GRATUITY

"The Government accepted the advice of the Commission in four cases and their decision in the other two cases was not communicated to the Commission upto the close of the year under report

As noted in the previous report the Government Departments do not send all the relevant records while referring a case to the Commission for its advice, thereby causing delay in the disposal of the case

వీటన్నింటివల్ల ఏమి జరుగుతున్నది? వారిదగ్గరకు పంపిస్తే, వారు ఇచ్చిన రికమెండేషన్స్ వీరు ఏమిచేశారో చెప్పరు పోనీ, ఆ రికమెండేషన్స్ ఇద్దామని వారు ఒక వేళ దయచేసి అనుకొంటే వీరు రికార్డు పంపించరు. ఫలితం ఏమవుతుంది? ఇంజురీగ్రాంట్స్ అండ్ పెన్షన్‌కు గ్రాట్యుయిటీ ఇస్తామన్నా ప్రయోజనం లేకుండా పోతున్నది.

RECRUITMENT TO THE POSTS OF ASSISTANT CONSERVATOR OF FORESTS IN THE ANDHRA PRADESH FOREST SERVICE

Tha competitive examination for selection of one candidate for the post of Assistant Conservator of Forests in the Andhra

Pradesh Forest Service was held in December 1962. 15 applications were received of which 11 were admitted to the written examination Only 2 candidates obtained qualifying marks and were called for the oral test. One candidate was recommended for appointment ఇది చూస్తే నాకు పాత కథ జ్ఞాపకం వస్తున్నది. పంచపాండవులంటే మేము ఎరగమా, పంచపాండవులు 4 అనుకొని, 3 వేయబోయే ఒకటి వేసినట్లుగా ఇది ఉన్నది. ఇంతవరకు తీసుకొన్నటువంటివారిలో ఎస్ ఎస్. ఎల్. సి. స్టాండర్డ్‌కు సంబంధించినవారినిగురించి డిటెయిల్స్ చెప్పారు. మనకు రిక్రూట్‌మెంట్‌లో రెండు విషయాలు వస్తున్నవి యు. డి సి, ఎల్. డి. సి, ఎస్. ఎస్ ఎల్. సి. కేండిడేట్స్ సరిపోతారు. హైదరాబాద్ సిటీ తెలంగాణా ఏరియాలో ఉన్నప్పటికీ అది మొత్తం స్టేటుకు సంబంధించింది అవుతుంది. ఈ గవర్నమెంట్ ఉద్యోగాలలో—సెక్రటేరియట్, డైరెక్టరేట్ వాటిల్లో ఉన్న ఉద్యోగాలలో—అతడు తెలంగాణావాడా, ముల్కీ ఉన్నదా, లేదా అన్న క్వశ్చన్ కాకుండా. ఎస్. ఎస్. ఎల్. సి. అయితే వారిని తీసుకోవలసిన న్యాయం ఉన్నదని నేను చెబుతున్నాను తెలంగాణా ఏరియాలో ముల్కీ కండిషన్ అయ్యేంతవరకు మేము క్వశ్చన్ చేయము కాని హైదరాబాద్ సిటీలో 2 1 అన్నారు. హైదరాబాద్ సిటీలో 2. 1 ఉంచుతామంటే నాకు అభ్యంతరంలేదు. కాని, అసలు రిక్రూట్‌మెంట్‌లో ఎస్ ఎస్. ఎల్ సి. వారు ఇక్కడ సెంపరరీగా పనికిరారు, ఆంధ్ర ఏరియానుండి వచ్చినవారు బి. ఎ. వారు మాత్రమే అప్లయిచేయాలి; ఇక్కడనుండి వచ్చేవారు ఎస్ ఎస్.ఎల్ సి. వారు అప్లయిచేస్తే సరిపోతుంది అని చెప్పటం-డిస్క్రిమినేషన్ అవుతుంది, మన కేపిటల్ ఆంధ్ర కేపిటల్ అవుతుందా, తెలంగాణా కేపిటల్ అవుతుందా అనేటటువంటి అనుమానం క్రియేట్ చేస్తుంది. కాబట్టి ఆ అభిప్రాయం మనకు లేదు.....

ఒక గౌ. సభ్యుడు :—అధ్యక్షా, కోరం లేదండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.—సభ వాయిదావేయండి. గౌ. సభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్యగారు రేపు మాట్లాడతారు.

The House then adjourned till Half Past Eight of the Clock on Friday, the 20th August 1965.